సామాజిక, రాజకీయ పక్షపత్రిక

10 జూన్ 2018
పేజీలు : 36
వెల : 10/-

# జనసందేశ్

జాతీయ చైతన్య జ్వాల



# 2019 గెలుపే లక్ష్యంగా వ్యూహాలు



# G.NARAYANAMMA INSTITUTE OF TECHNOLOGY & SCIENCE FOR WOMEN

Estd: 1997

SPONSORED BY G. PULLA REDDY CHARITIES TRUST, HYDERABAD
AFFILIATED TO J N T U H & APPROVED BY A. I. C. T. E
AN ISO 9001: 2008 CERTIFIED INSTITUTION AND ACCREDITED BY NAAC

**Shaikpet, Hyderabad – 500 104.**
**Ph: 23565648/49. Fax: 040 23564187**
**Website: www.gnits.ac.in, email: principal@gnits.ac.in**

## COURSES OFFERED

1. Electronics & Communication Engg.,
2. Computer Science & Engg.,
3. Electrical & Electronics Engg.,
4. Information Technology
5. Electronics & Telematics Engg.,
6. M.Tech in Power Electronics & Electric Drives
7. M.Tech in Computer Science & Engineering
8. M.Tech in Digital Electronics & Communication Systems
9. M.Tech in Computer Networks & Information Security
10. M.Tech in Wireless & Mobile Communications



## OTHER INSTITUTIONS RUN BY THE TRUST

1. G.Pulla Reddy Engineering College, Kurnool.
2. G.Pulla Reddy College of Pharmacy, Mehdipatnam, Hyderabad.
3. G.Pulla Reddy Degree & PG College, Mehdipatnam, Hyderabad.
4. G.Pulla Reddy Junior College, Abids, Hyderabad.
5. G.Pulla Reddy High School, Mehdipatnam, Hyderabad.
6. G.Pulla Reddy Memorial School, Dislukhnagar, Hyderabad.
7. G.Pulla Reddy Government Polytechnic, Kurnool
8. G.Narayanamma High School, Mehdipatnam, Hyderabad
9. G.Narayanamma Hospital, Gokavaram, Atmakuru Taluk, Kurnool
10. G.Narayanamma Pulla Reddy Respite Home for Mentally Retarded Women, Kurnool.
11. Vignana Peetham (Orphanage), Kurnool
12. Samskruta Basha Prachara Samithi, Nampally Station Road, Hyderabad.
13. G.Pulla Reddy Dental College & Hospital at Kurnool

**P.Subba Reddy**
**CHAIRMAN**

**G.Raghava Reddy**
**TREASURER**

**Dr.K. Ramesh Reddy**
**PRINCIPAL**

# Gokaraju Rangaraju
## Institute of Engineering & Technology
**(Autonomous)**

**Approved by AICTE, Permanently affiliated to JNTUH, Hyderabad**
**Accredited by NAAC with 'A' grade**
**Bachupally, Kukatpally, Hyderabad-500 090**
**e-mail: info@griet.ac.in website: www.griet.ac.in**

College Code: ***GRRR***



**B.Tech courses offered :**

| | | |
|---|---|---|
| Civil Engineering | : | 120 |
| Electrical & Electronics Engineering | : | 120 |
| Mechanical Engineering | : | 120 |
| Electronics & Communication Engg. | : | 300 |
| Computer Science & Engineering | : | 360 |
| Information Technology | : | 180 |

**PG courses offered : M.Tech**

| | |
|---|---|
| Structural Engineering | : 30 |
| Power Electronics | : 30 |
| Power Systems | : 30 |
| Design for Manufacturing | : 30 |
| Thermal Engineering | : 30 |
| VLSI | : 18 |
| Embedded Systems | : 18 |
| CSE | : 30 |
| Software Engineering | : 30 |

# జనసందేశ్

జాతీయ చైతన్య జ్వాల

సామాజిక, రాజకీయ పక్షపత్రిక

సంపుటి:28 | సంచిక:13 | 10 జూన్ 2018


## ఈ సంచికలో...


- మార్పునకు తెరాస సిద్ధం కావాలి! ... 05
- అవినీతిరహిత, పారదర్శక పాలన బిజెపితోనే సాధ్యం ... 06
- 2019 గెలుపే లక్ష్యంగా వ్యూహాలు ... 07
- అధ్యక్షోపన్యాసం: ప్రజల ఆశలు, ఆకాంక్షలను విస్మరిస్తోన్న కేసీఆర్ ... 08
- కాంగ్రెస్, జేడీ(ఎస్) కలయిక ఎంతోకాలం సాగదు ... 11
- తెలంగాణలో అస్తవ్యస్త పాలన ... 12
- వ్యవసాయ రంగంలో టీఆర్ఎస్ ప్రభుత్వం విఫలం ... 14
- స్వచ్ఛ సంకల్పం - సక్రమ వికాసం ... 17
- అతుకుల బొంత కూటములతో సుస్థిర పాలన సాధ్యం కాదు! ... 18
- పోషణ, రక్షణల హామీ లేనప్పుడు దేశానికి 'భారత్' పేరే అర్థరహితం! ... 20
- గురూజీ జీవితం ఆదర్శప్రాయం ... 21
- ఉప ఎన్నికల నుంచి పాఠాలు నేర్చుకుందాం ... 22
- గిల్గిత్ బల్తిస్తాన్‌పై పాక్ కొత్త పన్నాగం ... 23
- ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గిద్దాం! ... 25
- అవినీతి, అసమర్థత ఇక చరిత్రే ... 26
- బెంగాల్‌లో ప్రజాస్వామ్యం ఖూనీ ... 28
- చేరికలతో బలోపేతమవుతోన్న బిజెపి ... 29
- టీఆర్ఎస్‌కు 'పంచాయతీ' పరీక్ష ... 30
- అనుమానాస్పదంగా జోనల్ వ్యవస్థ ... 31
- తెలుగు రాష్ట్రాల్లో వారసత్వ రాజకీయాలు ... 32



మీ వార్తలు, సంబంధిత ఫోటోలు (ఫోటోలోని వారి పేర్లు, బాధ్యతలతో సహా) మెయిల్‌ద్వారా కూడా జనసందేశ్‌కు క్షణాల్లో పంపించవచ్చు. మీరు పంపవలసిన చిరునామా (ఈ-మెయిల్): janasandesh@yahoo.co.in
janasandeshmag@gmail.com
Phone No :040 24650866



Editor, Printer & Publisher : **MANTHRI SRINIVASULU**
on behalf of Bharateeya Janata Party and
Printed at Kala Jyothi Process Pvt. Ltd., RTC 'X' Roads, Hyderabad.
Published at: Dr.Shyam Prasad Mukharji Bhavan,
Opp: Exhibition Grounds, Nampally, Hyderabad - 500 001.


## సంపాదకీయం



# మార్పునకు తెరాస సిద్ధం కావాలి!

తెరాస ఉద్యమానికి ఊపిరులూదిన 'ఆంధ్రోళ్ళ బూచి' ఆంధ్రప్రదేశ్ విభజన, తెలంగాణ రాష్ట్ర అవతరణతో అస్తిత్వం కోల్పోయింది. ఇకనుండి దాన్ని చూపి తెలంగాణ ప్రజల ఓట్లు కొల్లగొట్టలేమని 2014లో అధికారంలోకి వచ్చిన మరుక్షణం నుండే తెరాస నేత గ్రహించారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించి, రాజ్యాంగ విరుద్ధ రిజర్వేషన్లను సైతం ప్రతిపాదించి తన బలాన్ని పెంచుకోడానికి ఆయన సర్వవిధాలా ప్రయత్నిస్తూ వచ్చారు. ఫాంహౌస్‌లో పడుకుని రాజకీయాలు నడపడానికి అలవాటుపడిన ఆయనకు సచివాలయ పాలన నచ్చలేదు. ఫలితంగా పాలన ప్రగతిభవన్‌కు పరిమితం కావడం విమర్శలకు, వ్యతిరేకతకు దారితీసింది. అసమ్మతి, వ్యతిరేకత ఏకీకృతమై ఉద్యమ రూపం తీసుకొంటుందని భయపడి ఏకంగా ధర్నాచౌక్‌నే ఎత్తేయించారు.

వివిధ పథకాలు ప్రకటించి ప్రజలను ఆకర్షించాలనే ప్రయత్నాలతో ఆశించిన ఫలితాలు రావడం లేదు. క్షేత్రస్థాయిలో పథకాల అమలు, అవినీతి, అక్రమాలను అరికట్టే పర్యవేక్షణ, చొరవ లోపించడంతో ప్రజావ్యతిరేకత చాపకింది నీరులా వ్యాపిస్తోంది. అల్లుడు, కొడుకు, కూతురుతో సహా ఒకే కుటుంబానికి అధికారాలు అన్నీ ధారాదత్తమయిన తీరు ప్రజల్లో మరింత అసంతృప్తిని రేకెత్తిస్తోంది. రాష్ట్ర స్థాయి నుండి గ్రామ స్థాయిదాకా సంక్షేమ పథకాల నుండి అభివృద్ధి కార్యక్రమాల దాకా అన్నింటా స్థానిక నాయత్వాన్ని, ప్రజాప్రతినిధులను ఉత్సవ విగ్రహాల కన్నా హీనం చేసి ఒకే కుటుంబం పెత్తనం చెలాయిస్తున్న తీరును ప్రజలు ఆక్షేపిస్తున్నారు.

రాజ్యాంగబద్ధ ప్రజాపాలన అందించడంలో విఫలమైన తెరాస నేత ప్రజల దృష్టిని మరల్చడానికి కొత్త పల్లవి ప్రారంభించారు. హైదరాబాద్ నుండే ఢిల్లీ రాజకీయాలను శాసించాలని, తద్వారా దేశ రాజకీయాల్లో తెలంగాణకు ప్రాధాన్యత పెంచాలని భావిస్తున్నట్లు ప్రజల ముందు మరో రంగుల కలను ఆవిష్కరించే ప్రయత్నానికి తెరతీశారు. ఫెడరల్ స్ఫూర్తి, గుణాత్మక మార్పు అని దానికి ఆకర్షణీయమైన పేర్లు తగిలిస్తున్నారు. తెలంగాణ బిడ్డ దేశ రాజకీయాలను శాసిస్తాడనే సెంటిమెంటుతో ప్రజలను ఆకర్షించవచ్చని ఆయన ఆశ. ఎవరికీ వ్యతిరేకం కాని, ఎవరినీ దూషించని ఈ సానుకూల అంశం సామాన్య ప్రజల కోణం నుండి చూస్తే ఆకర్షణీయం కావచ్చు గాని సంభవమని తెలంగాణ ప్రజలకు నమ్మకం కలిగించడం సాధ్యమేనా! ఆంధ్ర ప్రదేశ్‌లోని 25 పార్లమెంటు స్థానాల్లో గెలిపిస్తే దేశరాజకీయాల్లో చక్రం తిప్పి రాష్ట్రానికి ప్రత్యేక హోదా తెస్తానని ఆ రాష్ట్ర ప్రజల ముందుంచుతున్న చంద్రబాబు కల, కెసిఆర్ కల ఒకే తీరుకావడం యాధృచ్ఛికమా లేక విఫల నేతల వంచనల్లో సారూప్యతకు నిదర్శనమా! దేశంలో 30 నుండి, 42 దాకా పార్లమెంటు స్థానాలున్న వివిధ రాష్ట్రాల నేతలు కేవలం 17 పార్లమెంటు స్థానాలున్న తెలంగాణ రాష్ట్ర నేతకు దేశరాజకీయాల్లో చక్రం తిప్పడానికి నాయకత్వ బాధ్యతలను అప్పగిస్తారంటే నమ్మశక్యమేనా! తెరాస నేత వల్లిస్తున్న గుణాత్మక మార్పు ఇతరుల కోసమా లేక తను కూడా ఆచరిస్తారా! ఆయన వల్లిస్తున్న నీతుల్లో ముఖ్యమైనవి ఫెడరల్ స్ఫూర్తి, రాష్ట్రాలకు మరిన్ని అధికారాలు. అధికార వికేంద్రీకరణకు చెందిన ఈ కబుర్లను తెరాస నేత ప్రతిచోటా వినిపిస్తున్నారు. అధికారాలు, నిధులు, నీళ్ళు పేరిట తెలంగాణలో అధికారంలోకి వచ్చి నాలుగేళ్ళు అయినా స్థానిక సంస్థలకు నిధులు విధుల అధికారాలు బదిలీ చేయని ఆయన కోడలికి శుద్ధి కబుర్లు చెప్పి, కుండలు నాకిన అత్తను తలపిస్తున్నారు. కెసిఆర్ చెపుతున్న గుణాత్మక మార్పును తెలంగాణలో అధికార వికేంద్రీకరణతో అమలుచేసి చూపించాలి. మార్పు కబుర్లు చెప్పడానికే గాని తాను మారేది లేదని ఆయన అనుకుంటే తెలంగాణ ప్రజలు ఆయన్నే మార్చుతారు. కనుక కబుర్లు చెప్పడం మాని, మార్పునకు తెరాస సిద్ధం కావాలి!

వర్తమానం

# అవినీతిరహిత, పారదర్శక పాలన బిజెపితోనే సాధ్యం



నాలుగు సంవత్సరాల టీఆర్ఎస్ ముఖ్య మంత్రి కేసీఆర్ పాలన అవినీతి, బంధుప్రీతి, అక్రమాలు, కుటుంబ పాలనకు నిలయంగా మారిందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మన్ విమర్శించారు. జూన్2న హైదరాబాద్‌లోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా డా॥ కె.లక్ష్మన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్వరాష్ట్ర సాధనకు బలిదానాలు చేసిన అమరవీరులకు జోహార్లర్పించారు. దశాబ్దాల పోరాటంలో అసమాన త్యాగాలు చేసి స్వరాష్ట్రం సాధించుకున్న త్యాగధనులను స్మరిస్తూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలంగాణ ప్రజలకు అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా డా॥ లక్ష్మన్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్, టీఆర్ఎస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. బంగారు తెలంగాణ అని మభ్య పెడుతూ కేసీఆర్ అప్పుల తెలంగాణగా మార్చారని దుయ్యబట్టారు. నాలుగేళ్లలో రూ.2 లక్షల కోట్లు అప్పు చేశారని, తెలంగాణలో తలసరి అప్పు రూ.70 వేలకు చేరిందని ఆవేదన వ్యక్తం చేశారు. భారీ బడ్జెట్ అంటూ బడాయిలకు పోయే ప్రభుత్వం రైతుల కోసం మార్కెట్ స్థిరీకరణ నిధికి కనీసం వెయ్యి కోట్లు కూడా కేటాయించలేదని విమర్శించారు.

నాలుగేళ్లుగా వ్యవసాయరంగాన్ని, రైతులను పట్టించుకోని ముఖ్యమంత్రి ఎన్నికలు దగ్గరకు వచ్చేసరికి 'రైతుబంధు' పథకం ప్రవేశపెట్టారని విమర్శించారు. రైతుబంధు పథకాన్ని సీఎం కేసీఆర్ సర్వరోగ నివారిణిగా భావిస్తున్నారని, కానీ ఈ పథకం కొంత మందికే 'బంధు' పథకంగా మారిందని అన్నారు. కౌలు రైతులకు ప్రయోజనం కల్పించడానికి సాకులు వెతుకుతున్న ప్రభుత్వం అనర్హులకు ఎందుకు లబ్ధి చేకూరుస్తుందని నిలదీశారు. టీఆర్ఎస్ ప్రభుత్వం రుణమాఫీని నీరుగార్చిందన్నారు. వేలాది మంది రైతులకు ఇంకా వడ్డీ మాఫీ చేయలేదని, ఇప్పటికీ వారి పాస్‌బుక్‌లు బ్యాంకుల్లోనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

అవినీతిలో తెలంగాణ దేశంలోనే రెండో స్థానంలో ఉందని ఓ ప్రముఖ సంస్థ చేపట్టిన సర్వేలో వెల్లడైందని, విచ్చలవిడిగా పెరిగిన అవినీతితో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రంలో నిజాం తరహా నియంతృత్వ పాలన కొనసాగుతుందని, కనీసం ప్రజలు తమ ఆవేదనను, బాధలను వ్యక్తం చేసే పరిస్థితి లేదని, అడిగితే అణచివేతకు పాల్పడుతున్నారని దుయ్యబట్టారు.

తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ చెప్పిన నీళ్లు, నిధులు, నియామకాలు ఏమయ్యాయని, 50వేల మంది ప్రభుత్వ ఉద్యోగులు రిటైరయ్యారని, నాలుగు సంవత్సరాలలో కనీసం 20వేల మందికైనా ఉద్యోగాలు కల్పించారా అని ప్రశ్నించారు. టీఆర్ఎస్ నాయకులకు, గులాబీ శ్రేణులకు రాజకీయ ఉద్యోగాలు కల్పించిన ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఎందుకు ఉద్యోగాలు ఇవ్వలేకపోతుందని ఆయన ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ పథకాలకు లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేస్తామన్న హామీ ఏమైందని, మహిళా మంత్రిని ఎందుకు నియమించలేదని, ఈ టీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా వ్యతిరేక ప్రభుత్వంగా మారిందని అన్నారు.

కర్ణాటక ఎన్నికల్లో టీఆర్ఎస్, జేడీ(ఎస్)కు మద్దతిచ్చిందని, జేడీ(ఎస్) మాత్రం కాంగ్రెస్‌తో చేతులు కలిపిందని, తెలంగాణలోనూ టీఆర్ఎస్, కాంగ్రెస్ కలుస్తాయనడానికి ఇది సంకేతమని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్, టీడీపీ, టీఆర్ఎస్ ప్రభుత్వాలు ఏర్పడ్డాయని, ఆ పార్టీలన్నీ మతోన్మాద మజ్లిస్‌తో జతకట్టాయని అన్నారు. రాష్ట్రంలో మజ్లిస్‌ను ధీటుగా ఎదుర్కొనే సామర్థ్యం ఒక్క బిజెపికే ఉందని స్పష్టం చేశారు.


ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, బిజెపికి వ్యతిరేకంగా దేశంలో ప్రాంతీయ పార్టీలు అవినీతి కాంగ్రెస్‌తో జత కడుతున్నాయని, వీరికి ఒక సిద్ధాంతం అంటూ లేదని, కేవలం ఓటుబ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్నాయని మండిపడ్డారు. రాష్ట్రంలోనూ కాంగ్రెస్, టీఆర్ఎస్, టీడీపీ, మజ్లిస్ లాంటి అవినీతి పార్టీలన్నీ బిజెపికి వ్యతిరేకంగా ఏకమవుతున్నాయని విమర్శించారు. ఎవరెన్ని కుట్రలకు పాల్పడినా ప్రజలు మోదీకి, బిజెపికి బ్రహ్మరథం పడుతున్నారని, తెలంగాణలోనూ అదే పరిస్థితి ఎదురవుతుందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు బద్దం బాల్‌రెడ్డి, యెండల లక్ష్మీనారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు చింతా సాంబమూర్తి, జి.ప్రేమేందర్ రెడ్డి, డా॥ మనోహర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా॥ ఎస్.మల్లారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పాపారావు, రాష్ట్ర అధికార ప్రతినిధులు అల్జాపూర్ శ్రీనివాస్, ఎన్వీ సుభాష్, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు ఆకుల విజయ, ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు బిక్కూనాథ్ నాయక్, మీడియా కమిటీ కన్వీనర్ వజ్జా సుధాకర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

**–జనసందేశ్ ప్రతినిధి**



సిద్ధాంతాల పట్ల నమ్మకం ఎంత అవసరమో, వాటిని ఆచరణలో పెట్టడంలో క్రమశిక్షణ అంతే అవసరం. – దీన్‌దయాళ్జీ




ముఖచిత్ర కథనం

# 2019 గెలుపే లక్ష్యంగా వ్యూహాలు

• భువన







బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు ఉత్సాహంగా సాగాయి. మేడ్చల్ జిల్లా కూకట్‌పల్లిలో మే 27, 28న రెండు రోజుల పాటు సాగిన ఈ సమావేశాలు పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశాయి. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అనుసరిస్తోన్న అప్రజాస్వామిక, నియంతృత్వ, ప్రజావ్యతిరేక పాలనపై పోరాడుతూనే నాలుగేళ్ల నరేంద్రమోదీ పాలన విజయాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, సంస్థాగతంగా పార్టీని మరింత పటిష్టంగా నిర్మించాలని నిర్ణయించారు. అందుకు తగిన వ్యూహరచనను సిద్ధం చేశారు. వ్యూహాలను పక్కాగా అమలు చేసే కార్యాచరణనూ రూపొందించారు.

రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మన్ అధ్యక్షోపన్యాసంలో దేశంలో, రాష్ట్రంలో నెలకొన్న సమకాలీన రాజకీయ పరిస్థితులను, ప్రజల్లో బిజెపికి పెరుగుతున్న మద్దతును వివరించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి పి.మురళీధర్ రావు ప్రసంగిస్తూ కర్ణాటక ఎన్నికల్లో బిజెపికి వ్యతిరేకంగా జరిగిన కుట్రలను, తెలంగాణలో అధికారంలోకి రావడానికి ఆ ఫలితాలు ఏవిధంగా దోహదం చేస్తాయో తెలిపారు. రాష్ట్ర ఇంచార్జ్ కృష్ణదాస్ సమారోప్‌లో ప్రసంగిస్తూ సంస్థాగత నిర్మాణంపై దృష్టి పెట్టాలని సూచించారు. 2019 ఎన్నికల్లో తెలంగాణలోనూ బిజెపి అధికారంలోకి రావడమే లక్ష్యంగా సాగిన ఈ సమావేశాలు పార్టీ శ్రేణుల్లో కావాల్సిన ఆత్మవిశ్వాసాన్ని నింపాయి.

# ప్రజల ఆశలు, ఆకాంక్షలను విస్మరిస్తోన్న కేసీఆర్

**మే 28న రాష్ట్ర కార్యవర్గ సమావేశాలను ప్రారంభిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మన్ స్ఫూర్తిదాయకమైన ప్రసంగంతో శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. టీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, మోదీ ప్రభుత్వ విజయాలను వివరిస్తూ సుమారు 50 నిమిషాల పాటు ఈ ప్రసంగం సాగింది. జనసందేశ్ పాఠకుల కోసం అధ్యక్షోపన్యాసం యథాతథంగా అందిస్తున్నాం.**



**మిత్రులారా! నమస్కారములు.**

తెలంగాణ రాష్ట్రంతోపాటు టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి నాలుగు సంవత్సరాలు కావస్తున్నది. కానీ టిఆర్ఎస్ ప్రభుత్వ పరిపాలన తెలంగాణ ప్రజల ఆశలకు, ఆకాంక్షలకు విరుద్ధంగా సాగుతున్నది. ఏక వ్యక్తి, కుటుంబ, వారసత్వ పాలనతప్ప, ప్రజా పరిపాలన సాగడంలేదు. తెలంగాణలో వ్యక్తులు తప్ప పార్టీలు లేరనే అహంకార పూరితమైన ధోరణి రాజ్యమేలుతున్నది. ఎన్నికలలో వాగ్దానం చేసిన కెజి-టు-పిజి ఉచిత విద్య, దళితులకు మూడెకరాల భూమి, మూతపడిన పరిశ్రమల పునరుద్ధరణ, సింగరేణి వారసత్వ ఉద్యోగాలు, అన్ని సామాజిక వర్గాలు, మహిళలకు సమన్యాయం, తదితర అంశాలను గాలికి వదిలేయడం జరిగింది. గత 10 సంవత్సరాలు కేంద్రంలో, రాష్ట్రంలో అవినీతి, అక్రమాలు, కుంభకోణాలతో అధికారం వెలుగబెట్టిన మరో కుటుంబ పార్టీ కాంగ్రెస్ తావే ప్రత్యామ్నాయమంటూ చంకలు గుద్దుకోవడం హాస్యాస్పదం. కాంగ్రెస్ ఎన్ని విన్యాసాలు, డ్రామాలు చేసినా ప్రజల మెప్పు పొందడం అసంభవం. మజ్లీస్‌లాంటి మతోన్మాద, అరాచక పార్టీని పెంచి పోషించిన ఈ రెండు పార్టీలకు విధానాలు, వ్యవహారాలలో తేడా ఏమీలేదు. దేశాన్ని, రాష్ట్రాన్ని దోపిడీ చేసిన కాంగ్రెస్ ఆత్మ పరిశీలన చేసుకోవాల్సిన అవసరముంది.

భారతీయ జనతా పార్టీ సిద్ధాంతం, వ్యవస్థ, కార్యక్రమాల ఆధారంగా పనిచేసే పార్టీ. రాజకీయ వ్యవస్థలో పార్టీలు తప్ప వ్యక్తులు ముఖ్యంకాదు. అవినీతి, వారసత్వానికి ప్రతీక అయిన కాంగ్రెస్ రహిత భారత్ కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపుకు స్పందనగా ఇప్పటి వరకు జరిగిన అన్ని రాష్ట్రాల ఎన్నికలలో బిజెపినే ప్రజలు ఆదరించారు. త్రిపుర, మేఘాలయ, మిజోరాం తదితర రాష్ట్రాలతోపాటు ఇటీవల జరిగిన కర్నాటక రాష్ట్రంలోనూ ప్రజలు మార్పునే కోరుకున్నారు. మూడు దశాబ్దాల కమ్యూనిస్టు పాలనకు అంతంపలికి త్రిపుర ప్రజలు బిజెపికి అధికారం ఇవ్వడం ద్వారా విప్లవాత్మక, చారిత్రాత్మక మార్పుకు శ్రీకారం చుట్టారు. పలు సర్వేలకు భిన్నంగా కర్నాటకలోను భారతీయ జనతా పార్టీ మెజారిటీకి దగ్గరగా ఏకైక పెద్ద పార్టీ అవతరించిన సంగతి గమనార్హం. భిన్న ధృవాలైన కాంగ్రెస్, జెడిఎస్‌లు ఏకమై తాత్కాలికంగా గద్దెనెక్కినా, కర్నాటక ప్రజల ఆకాంక్షలను ఏమాత్రం నెరవేర్చక పోవడమేకాదు, బిజెపి సవాల్‌ను కూడా స్వీకరించలేవు.

కేంద్ర ప్రభుత్వం ఎంతో సులభతరమైన పద్ధతిలో ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను అమలు చేయకపోవడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు తీరని ద్రోహాన్ని తలపెట్టింది. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం, ప్రభుత్వ ఖజానాను కొల్లగొట్టడమే తప్ప, రైతులకు ఉపయోగపడే పథకాలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైనది. ఫసల్ బీమా అమలు చేయకపోవడంతో రాష్ట్రంలో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కొన్ని జిల్లాలలో వర్షాభావం వల్ల నష్టపోయిన పంటలతోపాటు ఇటీవల కురిసిన అకాల వర్షాలు, వడగండ్ల వల్ల నష్టపోయిన పంటలకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాల్సిన అవసరముంది.

తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులకు తీరని నిరాశే మిగిలింది. లక్ష 12 వేల ఉద్యోగాల సంగతి దేవుడెరుగు, కనీసం వందల ఉద్యోగాలకు కూడా నోటిఫికేషన్లు వెలువడటం లేదు. అదికూడా తప్పుల తడకలతో నోటిఫికేషన్లు జారీ చేయడం వల్ల వివాదాస్పదం కావడం, కోర్టులు నిలుపుదల చేయడం పరిపాటిగా మారింది. ఉద్యోగ నియామకాలు వీలైనంత ఆలస్యం చేయడం వల్ల ఉద్యోగుల వేతనాలు మిగుల్చుకోవచ్చుని రాష్ట్ర ప్రభుత్వం కక్కుర్తి పడటమే దీనికి కారణం. గత నాలుగు సంవత్సరాల కాలంలో 20 వేల మందికి కూడా ఉద్యోగాలు రాకపోవడం విషాద పరిణామం.

రాష్ట్రంలో అవినీతి తారాస్థాయికి చేరింది. మిషన్ భగీరథ, సాగునీటి ప్రాజెక్టు పనుల అంచనాలు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయల అక్రమాలకు పాల్పడుతున్నది. అధికార పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధుల అవినీతి అక్రమాలు విచ్చలవిడిగా



జీవితంలో వ్యక్తిత్వం కోల్పోతే సర్వస్వం కోల్పోయినట్లే. - స్వామి వివేకానంద

పెరిగిపోతున్నాయి. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల ఇసుక, మైనింగ్, భూ దందాలు వర్ణనాతీతం. మిషన్ కాకతీయలో అక్రమాలు జరిగాయని కాగ్ ఇచ్చిన నివేదికపై ప్రభుత్వం ఇంతవరకు సమాధానం చెప్పలేదు.

రాష్ట్రంలో రూ.20 వేల కోట్లతో 2 లక్షల 80 వేల రెండు గదుల ఇండ్లను నిర్మిస్తామని గొప్పలు చెప్పిన ప్రభుత్వం, ఈ సంవత్సరం కేటాయించిన బడ్జెట్ రూ.2 వేల కోట్లు మాత్రమే. పలు పట్టణాలలో భూ సేకరణ ఇంకా పూర్తికాలేదు. కాంట్రాక్టర్లకు సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో చాలా చోట్ల పనులు ముందుకు సాగడం లేదు. ప్రధాన నగరాలలో బహుళ అంతస్తుల (7 నుంచి 15 అంతస్తులు) భవనాలు నిర్మిస్తుండటంతో అక్కడ నివశించే పేదలు త్రాగునీటికి, డ్రైనేజీ, లిఫ్ట్, తదితర విషయాలలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదముంది. గతంలో రాజీవ్ స్వగృహ, రాజీవ్ గృహకల్ప, వాంబే పథకాల కింద నిర్మించి, ఖాళీగా ఉన్న ఇండ్లను పేదలకు కేటాయించడంతోపాటు అసంపూర్తిగా ఉన్న దాదాపు 50 వేల ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని బిజెపి డిమాండ్ చేస్తున్నది.

రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన ఒక ప్రహసనంగా ముగిసింది. ఇంకా వేలాది మంది రైతులకు సంబంధించిన భూ రికార్డులు సరి చేయలేదు. కొత్త పాస్‌బుక్‌లు ఇవ్వడంలో అనేక అవకతవకలు చోటుచేసుకున్నాయి. రైతుబంధు పథకం వల్ల పేద, సన్నకారు, చిన్నకారు రైతులకంటే వ్యవసాయం చేయని భూస్వాములకే ఎక్కువగా ప్రయోజనం చేకూర్చడం ద్వారా రైతుబంధు కాస్తా భూస్వామి బంధుగా మారింది. లక్షలాది మంది కౌలు రైతులు కూడా ఈ పథకం కింద ప్రయోజనం పొందలేకపోయారు.

రైతులు ఎదుర్కొనే అన్ని సమస్యలను పరిష్కరించడానికి రైతుబంధు ఏమైనా జిందా తిలస్మాతా? రైతుబంధు ఇచ్చి ఇక అన్ని బంద్ అనే తెరాస ప్రభుత్వ వైఖరి వల్ల రైతుకు లాభం కంటే నష్టమే ఎక్కువ. ఈ పథకాన్ని పేదలకు ఉపయోగపడేవిధంగా మార్పులు చేయాల్సిన అవసరముంది.

టిఆర్ఎస్ ప్రభుత్వం మైనారిటీల సంతుష్టీకరణ ఎల్లలు దాటింది. కేవలం హైదరాబాద్ పార్లమెంట్‌కే (మజ్లీస్ ఎంపి) రూ.40 కోట్ల నిధులు కేటాయించారు. నల్లగొండ, మహబూబ్‌నగర్ తదితర జిల్లాలలో హిందూ సంస్థలు, కార్యకర్తలపై అక్రమంగా కేసులు బనాయించడం, భౌతిక దాడులకు పాల్పడటం, చిత్రహింసలకు గురిచేయడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అణిచివేత చర్యలకు పాల్పడటాన్ని బిజెపి తీవ్రంగా ఖండిస్తోంది.

రాష్ట్రంలో కెజి టు పిజి విద్య ఎటుపోయిందోగానీ, విద్య మరింతగా కార్పొరేట్ సంస్థల కబంధ హస్తాల్లోకి వెళ్లింది. దీనికితోడు రాష్ట్రంలో ప్రైవేట్ విశ్వ విద్యాలయాల ఏర్పాటుకు అనుమతిస్తూ బిల్లు తేవడం పేద, మధ్య తరగతి విద్యార్థులకు అశనిపాతం లాంటిది. లక్షలాది రూపాయల ఫీజులు భరించలేక తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులకు గురవుతుండగా, బలవంతపు చదువులు తట్టుకోలేక విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఈ సంఘటనలు ఎన్నో కుటుంబాలలో తీరని దుఃఖాన్ని, విషాదాన్ని నింపుతున్నాయి. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి.

గ్రామ పంచాయితీ ఎన్నికల్లో ఓటర్ల జాబితాలు, బిసిల జనగణన, రిజర్వేషన్ల విషయంలో పారదర్శకంగా , శాస్త్రీయంగా నిర్వహించాల్సిన అవసరముంది. ఉపాధ్యాయుల బదిలీలలో అక్రమాలు చోటు చేసుకోవడంతో ఉపాధ్యాయులు ఆగ్రహంతో ఉన్నారు. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ బదిలీలలో పారదర్శకత పాటించాల్సిన అవసరముంది. ఆర్టీసి కార్మికుల సమస్యలను సామరస్యంతో పరిష్కరించే బదులు సమ్మె చేసుకోమని, కార్మికులకు సవాల్ విసరడం ముఖ్యమంత్రి స్థాయికి ఏమాత్రం తగదు. రాష్ట్రంలో వివిధ జిల్లాలలో రోడ్లపై జరుగుతున్న ప్రమాదాలలో ఎంత మంది అమాయకులు ప్రాణాలు కోల్పోతుండటం ఆందోళనకరం. రోడ్లపై ప్రయాణించే వారి ప్రాణాల భద్రతపై విశ్వాసం కల్పించే విధంగా ప్రభుత్వం తగు సత్వర చర్యలు తీసుకోవాల్సి అవసరముంది.

రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల మెట్రో రైల్, ఎంఎంటిఎస్ రెండోదశ ప్రాజెక్టు ఆలస్యం అవుతున్న సంగతి అందరికీ తెలిసిందే. మెట్రో, ఎంఎంటిఎస్ (రెండవ దశ) రూపంలో కేంద్ర ప్రభుత్వం త్వరలో హైదరాబాద్ నగరానికి కానుకలుగా ఇవ్వబోతున్నది. ఎంఎంటిఎస్ రెండవ దశలో రూ.850 కోట్ల వ్యయానికిగాను రాష్ట్ర ప్రభుత్వ వాటా కింద చెల్లించాల్సిన 2/3 వంతు రూ.566 కోట్లలో కేవలం రూ.50 కోట్లు మాత్రమే చెల్లించినా, కేంద్ర ప్రభుత్వం తన వాటా (1/3 వంతు) ఖర్చు రూ.285 కోట్లే అయినప్పటికీ, ఇప్పటికే రూ.500 కోట్లకు పైగా వెచ్చించింది. చర్లపల్లి, లింగంపల్లిల వద్ద రైల్వే టెర్మినల్స్ నిర్మాణం కోసం భూమి కేటాయించాలని కోరినా, రాష్ట్ర ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. వరంగల్‌లో రైల్వే వర్క్‌షాప్ కోసం రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన భూమి దేవాదాయ శాఖకు చెందటంతోపాటు వివాదాస్పదం కావడంతో అక్కడ పనులు ప్రారంభం కాలేదు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రాజెక్టులు పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం తన వాటా నిధులతోపాటు అవసరమైన చోట తక్షణమే భూ కేటాయింపులు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

గత నాలుగు సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించి అమలు చేస్తున్న పలు పథకాలు, ప్రాజెక్టులు దేశాన్ని పురోగమనంలోకి తీసుకెళ్తున్నాయి. రాష్ట్రానికి సంబంధించి జాతీయ రహదారులు తెలంగాణ ఏర్పడే నాటికి కేవలం 2,400 కి.మీ. ఉండగా, నూతనంగా దాదాపు 3,600 కి.మీ జాతీయ రహదారులుగా మార్చడంతో 6000 కి.మీ.లకు చేరుకోవడంతో దేశంలోనే అత్యధిక నిడివిగల జాతీయ రహదారులు ఉన్న రాష్ట్రాల జాబితా తెలంగాణ ద్వితీయ స్థానం ఆక్రమించడం రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం. గతంలో 44 వేల కోట్ల రూపాయల రోడ్డు ప్రాజెక్టులు అమలు చేయడమే కాకుండా, ఇటీవలే కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ సుమారు రూ.16 వేల కోట్లతో వివిధ రోడ్డు పనులకు శంఖుస్థాపం చేశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఇప్పటికే లక్షన్నర ఇండ్లను కేటాయించింది.

అదేవిధంగా రాష్ట్రంలోని 11 మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టులను ప్రధానమంత్రి కృషి సించాయి యోజన పరిధిలోకి తీసుకుని ప్రాజెక్టులు సత్వరం పూర్తి చేయడానికి 'నాబార్డ్' నిధులను అందజేస్తుంది. వరంగల్, మహబూబ్‌నగర్‌లలో రెండు సైనిక పాఠశాలలు మరియు ఎయిమ్స్ తెలంగాణ రాష్ట్రానికి మంజూరు చేయడం సంతోషకరం. అదే విధంగా పేద, గ్రామీణ బాలికలు విద్యనభ్యసించే కస్తూరిభా గాంధీ బాలికా విద్యాలయాలలో 12వ తరగతి వరకు ఉచిత విద్యను పొడిగించడం వల్ల 90 వేల మంది బాలికలకు ప్రయోజనం చేకూరుతుంది. పెద్దపల్లి -నిజామాబాద్ రైల్వే లైన్ పూర్తి చేయడంతో పాటు కొత్తపల్లి-మనోహరాబాద్, మెదక్-అక్కన్నపేట లైన్లను పూర్తిచేయడానికి నిధులు కేటాయించడం హర్షనీయం. కాగా గద్వాల-మాచర్ల నూతన రైల్వేలైన్‌కు కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా ఉన్నా, రాష్ట్ర ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరించడం శోచనీయం.

వివిధ కేంద్ర పథకాలు, ప్రాజెక్టులు, నిధులను టిఆర్ఎస్ ప్రభుత్వం తనవిగా ప్రచారం చేసుకోవడం శోచనీయం. సొమ్ము మాది సోకుమీదా? డబ్బు కేంద్రానిది డబ్బామీదా? పైసలు కేంద్రానివి ప్రచారం మీదా? సొమ్ము ఒకడిది- సోకు మరొకడిదిలా ఉన్నట్లుంది.

కట్టెలు, పిడకలు, పొట్టు, బొగ్గు పొయ్యిలతో నానా అవస్థలు పడే మహిళలకు ఊరట కలిగించే విధంగా తెలంగాణ రాష్ట్రానికి ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద 20 లక్షల ఉచిత గ్యాస్ కనెక్షన్లు కేటాయించడం సంతోషకరం. ఏప్రెల్ 14న అంబేద్కర్ జయంతి రోజున కేంద్రమంత్రి శ్రీ దరేంద్ర ప్రధాన్ సూర్యాపేటలో ఈ పథకానికి శ్రీకారం చుట్టారు. ఈ నెలన్నర రోజుల్లోనే రాష్ట్రంలో దాదాపు 2 లక్షల మంది మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు ఇవ్వడం జరిగింది. ఈ పథకాన్ని మరింత విస్తరించడానికి బిజెపి కార్యకర్తలు కృషి చేయాల్సిన అవసరముంది.

కర్నాటక పరిణామాల నేపథ్యంలో అధికారం కోసం సిద్ధాంత వైరుద్యాలను మరిచి, తాత్కాలిక ప్రయోజనాల కోసం వివిధ పార్టీలు కాంగ్రెస్‌తో చేతులు కలపడం శోచనీయం.



ఫెడరల్ ఫ్రంట్ పేరుతో హడావుడి చేస్తున్న కెసిఆర్, జెడిఎస్-కాంగ్రెస్‌తో చేతులు కలపడంపై సమాధానం చెప్పాల్సిన అవసరముంది. అంతేకాదు, ముఖ్యమంత్రి కెసిఆర్ కలిసిన మమతా బెనర్జీ, స్టాలిన్ తదితర ప్రాంతీయ పార్టీల నాయకులు కూడా కాంగ్రెస్‌తో వేదిక పంచుకోవడం గమనార్హం. కెసిఆర్ చేస్తున్న ఈ డ్రామా తతంగం ప్రచార ఆర్భాటం కోసమేనన్నది స్పష్టమవుతున్నది. సెక్రటేరియట్‌కు పోయే తీరికలేని ముఖ్యమంత్రి ప్రత్యేక విమానాన్ని అద్దెకు తీసుకుని వివిధ రాష్ట్రాల రాజధానులకు వెళ్లిరావడం విడ్డూరం. కర్నాటకలో టిఆర్ఎస్, టిడిపిలు వేసిన ఫీట్లు, చేసిన స్టంట్లు చూసి అక్కడి తెలుగు ప్రజలు నవ్వుకుంటున్నారు. తెలంగాణ, ఆంధ్ర దాటితే టిఆర్ఎస్ ఒక చెల్లని రూపాయి; టిడిపి ఒక పేలని తుపాకి అని రుజువైంది.

తిరుమలకు భక్తుడిగా వెళ్లిన అమిత్ షా కాన్వాయిపై జరిగిన దాడిని తెలంగాణ బిజెపి తీవ్రంగా ఖండిస్తోంది. టిడిపి రౌడీ రాజకీయాలకు ఇది నిదర్శనం. ఇద్దరు చంద్రులు కలిసి అర చేతితో సూర్యుని ఆపాలని చూస్తున్నారు. సూర్య కిరణాలను ఆపడం ఎవరి తరం కాదు. సమస్త జీవరాశికి కాంతినందించే సూర్యుణ్ణి తాకాలని ప్రయత్నం చేస్తే భస్మం అవుతారు.

కాంగ్రెస్ పోతే బీజేపీ, బీజేపీపోతే కాంగ్రెస్ ... ఏంది ఇది? కాంగ్రెస్, బీజేపీలకు ప్రత్యామ్నాయమే మాలక్ష్యం అని అన్నారు. ఇప్పుడేమో అసలు 2019 ఎన్నికలు మాకు అజెండానే కాదు అని వ్యాఖ్యానిస్తున్నారు. ముఖ్యమంత్రి గారు కన్ఫ్యూషన్ సృష్టించి ప్రజల్లో ఒక ఇల్యూషన్ సృష్టించాలనుకుంటున్నారు. దానివల్ల రాజకీయాల్లో పొల్యూషన్ వస్తుందితప్ప సొల్యూషన్ రావడం లేదనే గమనించాలి.

వివిధ రాష్ట్రాలలో ఎన్నికలు పూర్తయిన దృష్ట్యా బిజెపి జాతీయ అధ్యక్షులు శ్రీ అమిత్ షా తెలంగాణపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించనున్నారు. నాలుగైదు పార్లమెంట్ నియోజక వర్గాలను క్లస్టర్‌గా విభజించిన నేపథ్యంలో కేంద్ర మంత్రులు, జాతీయ నాయకులు వీటిపై ప్రత్యేక శ్రద్ధ వహించనున్నారు. ఈ స్ఫూర్తితో వచ్చే జూలైలో జరగబోయే గ్రామ పంచాయితీ ఎన్నికల కోసం కార్యకర్తలందరూ సిద్ధం కావాలని పిలుపునిస్తున్నాను.

అదేవిధంగా టిఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి, అక్రమాలు, అప్రజాస్వామ్య, నియంతృత్వ వైఖరి, కుటుంబ, వారసత్వ పాలనకు వ్యతిరేకంగా రాజకీయ పోరాటానికి బిజెపి సమర శంఖం పూరిస్తుంది. సమాజంలోని అన్ని వర్గాలు, శక్తులను ఏకంచేసి పోరాడే సత్తా, నిజాయితీ కేవలం బిజెపికి మాత్రమే ఉంది. ఈ పోరాటంలో ఒక రోడ్ మ్యాప్ తయారుచేసి, దానికి అనుగుణంగా ప్రణాళికలు, కార్యక్రమాలు రూపొందిస్తున్నాం. 2019 ఎన్నికల లక్ష్యంతో బిజెపి గెలుపు దిశగా, మోదీ పథకాలు ఇంటింటికి చేర్చి ప్రజలను భాగస్వాములను చేసి వారిని బిజెపికి చేరువ చేస్తాం. అన్ని వర్గాల వారు బిజెపితో చేతులు కలపాలని, మాకు చేయూతనివ్వాలని రాష్ట్ర ప్రజలను కోరుతున్నాను. నరేంద్ర మోదీ కలలు సాకారం చేయడానికి, నవ భారత్, నవ తెలంగాణ నిర్మాణానికి భాగస్వాములు కావాలని రాష్ట్ర ప్రజలకు పిలుపునిస్తున్నాను.

**భారత్ మాతా కీ జై**

**జై భారత్.... జై బిజెపి... జై తెలంగాణ..**



ప్రతిభా పాటవాలు సూర్య కిరణాలవలె విస్తరిస్తాయి. అవి కేంద్రీకృతమైతే ప్రకాశిస్తాయి. - స్వామి వివేకానంద

వర్తమానం

# కాంగ్రెస్, జేడీ(ఎస్) కలయిక ఎంతోకాలం సాగదు




నరేంద్ర మోదీ 'కాంగ్రెస్ ముక్త్ భారత్' పిలుపు మేరకు కన్నడిగులు 'కాంగ్రెస్ ముక్త్ కర్ణాటక'కు మద్దతుగా ప్రజలు తీర్పిచ్చారని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి పి.మురళీధర్ రావు వ్యాఖ్యానించారు. మే 28న జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో ప్రసంగిస్తూ... 2014 ఎన్నికల్లో ప్రారంభమైన బిజెపి జైత్రయాత్ర కొనసాగి కర్ణాటకలో అతిపెద్ద పార్టీగా అవతరించిందన్నారు. బిజెపి మొత్తం 104 అసెంబ్లీ స్థానాల్లో గెలిచి, కాంగ్రెస్ స్వంతంగా అధికారంలోకి రాకుండా చేసిందని అన్నారు. అయితే కాంగ్రెస్ భూతమై జేడీఎస్‌ను పట్టిందని ఎద్దేవా చేశారు.

ప్రజాతీర్పు కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఉందని, అయినా దొడ్డిదారిన అధికారంలో భాగం పంచుకుందని దుమ్మెత్తిపోశారు. ప్రజాతీర్పును వ్యతిరేకిస్తూ రెండు పార్టీల కలయికను అక్కడి ప్రజలు చీదరించుకుంటున్నారని, వారికి పరాభవం తప్పదని అన్నారు. కాంగ్రెస్ 122 స్థానాల నుండి 78 సీట్లకు తగ్గిందని, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఒక స్థానంలో భారీ తేడాతో ఓడిపోయి, మరోచోట చావుతప్పి కన్ను లొట్టపోయిన చందంగా నామమాత్రపు మెజారిటీతో గట్టెక్కారని విమర్శించారు. ఓడిపోయిన కాంగ్రెస్ తెలుగు రాష్ట్రాలలో సంబరాలు జరుపుకోవడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. నిర్దేశించుకున్న లక్ష్యానికి కొన్ని సీట్లు తక్కువ వచ్చినా, కర్ణాటకలో బిజెపి విజయం చిన్నదేమీ కాదని అన్నారు. బిజెపి బలం కర్ణాటకలో 40 స్థానాల నుండి 104 స్థానాలకు పెరిగిందన్నారు. కాంగ్రెస్ దొడ్డిదారిన ప్రభుత్వాన్ని నడిపించాలంటే ఎక్కువ కాలం నడవదని అన్నారు. కర్ణాటకలో బిజెపి అధికారం చేపట్టడమో లేక మధ్యంతర ఎన్నికలు రావడమో తథ్యమని కుండబద్ధలు కొట్టారు.

బిజెపికి కర్ణాటక దక్షిణ భారత ముఖద్వారమని, అదే జోరుతో తెలుగు రాష్ట్రాల్లోనూ పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, కె.చంద్రశేఖర్ రావు ఎంత ప్రయత్నించినప్పటికీ, వీరి మాటలను కర్ణాటక తెలుగు ప్రజలు లెక్కచేయలేదని అన్నారు. తెలుగు ప్రజలు బిజెపికి మద్దతు తెలిపినందువల్లే అత్యధిక స్థానాలు గెలిచిందని తెలిపారు. తెలుగు ప్రజలు అధికంగా ఉండే ప్రాంతాల్లో బిజెపికి ఓట్లు, సీట్లు పెరిగాయని వెల్లడించారు. చంద్రబాబు మాటలు పూర్తి అబద్ధాలని, మోసపూరిత చరిత్ర అని, ఆయన ఎప్పుడు ఎటయినా మారుతాడని చురకలంటించారు. కాంగ్రెస్‌కు మద్దతు తెలపడం ఆయన దివాళాకోరు రాజకీయాలకు నిదర్శనమని నిప్పులు చెరిగారు. నాడు కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపించారని, కానీ ఎన్టీఆర్ ఆశయాలకు విరుద్ధంగా చంద్రబాబు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబు వైఖరికి ఎన్‌టిఆర్ ఆత్మ క్షోభిస్తుందని మురళీధర్ రావు అన్నారు.

> **"బిజెపికి మీడియా వ్యతిరేకంగా ఉన్నా పార్టీ కార్యకర్తలు సోషల్ మీడియా ద్వారా మోదీ ప్రభుత్వ విజయాలను, కాంగ్రెస్ వైఫల్యాలను విస్తృతంగా ప్రజలకు చేరవేశారు. జాతీయాధ్యక్షుడు అమిత్ షా దాదాపు 100కు పైగా నియోజకవర్గాల్లో పర్యటించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, అమిత్ షా ముందుండి పార్టీని నడిపించారు. బిజెపి బలం కార్యకర్తలే, అందుకే ప్రత్యర్థులు డబ్బులు ఎంతలా వెదజల్లినా వారి ఆటలు సాగలేదు."**

కాంగ్రెస్ ఎన్ని నాటకాలు ఆడినా, లింగాయత్‌లను చీల్చినా అనేక చోట్ల బిజెపి క్లీన్‌స్వీప్ చేసిందని అన్నారు. ప్రజలు సిద్ధరామయ్య ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పిచ్చారన్నారు. కర్ణాటకలో ప్రజాస్వామ్యాన్ని రాహుల్ హైజాక్ చేశారని మండిపడ్డారు. రాహుల్‌గాంధీ నాయకత్వంలో దేశం ముందుకెళ్లదని, ఇందుకు కర్ణాటక ఫలితాలే నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్‌వి దిగజారుడు రాజకీయాలని, ఎంతకైనా దిగజారుతుందని ఆయన విమర్శించారు.

బిజెపికి మీడియా వ్యతిరేకంగా ఉన్నా పార్టీ కార్యకర్తలు సోషల్ మీడియా ద్వారా మోదీ ప్రభుత్వ విజయాలను, కాంగ్రెస్ వైఫల్యాలను విస్తృతంగా ప్రజలకు చేరవేశారన్నారు. జాతీయాధ్యక్షుడు అమిత్ షా దాదాపు 100కు పైగా నియోజకవర్గాల్లో పర్యటించారన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, అమిత్ షా ముందుండి పార్టీని నడిపించారన్నారు. బిజెపి బలం కార్యకర్తలేనని, అందుకే ప్రత్యర్థులు డబ్బులు ఎంతలా వెదజల్లినా వారి ఆటలు సాగలేదన్నారు.

కర్ణాటక అనుభవాలతో తెలుగు రాష్ట్రాల్లో బిజెపిని ముందుకు తీసుకెళ్లాలని, రెండు రాష్ట్రాల్లో విజయ పతాకం ఎగురవేయాలని ఆకాంక్షించారు. ఈ ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని ఆయన పిలుపు నిచ్చారు. ■

# తెలంగాణలో అస్తవ్యస్త పాలన

**రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో భాగంగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డి రాజకీయ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. శాసనమండలి పక్షనేత ఎన్.రాంచందర్ రావు ఈ తీర్మానాన్ని బలపర్చారు. సభ్యుల నుంచి వచ్చిన సలహాలు, సూచనలు స్వీకరించి వాటిని తీర్మానంలో పొందుపర్చారు. జనసందేశ్ పాఠకుల కోసం రాజకీయ తీర్మానం యథాతథంగా..**

తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్నది. అయినా ఇప్పటి వరకు పరిపాలన గాడినపడలేదు. జిల్లాల పునర్విభజన జరిగి సంవత్సరంన్నర గడిచినా క్షేత్రస్థాయిలో పరిపాలన ఇంకా కొలిక్కి రాలేదు. జిల్లా కార్యాలయాల ఏర్పాటు ఇంకా పూర్తికాలేదు. రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తమైంది. ప్రభుత్వ అసమర్థత కారణంగా ప్రజలు ఆశ నిరాశల మధ్య కొట్టుమిట్టాడుతున్నారు. కోటలు దాటిన ప్రభుత్వ హామీలు ఫలితాల దగ్గరికి వచ్చేసరికి గేటుదాటని వైనంచూసి తీవ్ర నిస్పృహ చెందుతున్నారు. ప్రజాస్వామ్య విధానాలను, విలువలను తుంగలో తొక్కి రాచరిక, నిరంకుశ తరహాలో, ఏకపక్ష నిర్ణయాలతో కొనసాగుతున్న పాలనా పద్ధతిని చూసి ఇది మనం పోరాడి సాధించుకున్న తెలంగాణేనా అని ఉద్యమకారులు ఆశ్చర్య పోతున్నారు. రాష్ట్రంలో రాజకీయ అవినీతి వ్యవస్థీకృతమై ప్రజా జీవితాన్ని అతలాకుతలం చేస్తున్న తీరుపై ప్రజలు మండిపడుతున్నారు.

### జోనల్ వ్యవస్థ:

1973 నాటి రాష్ట్రపతి ఉత్తర్వులకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలో జోనల్ వ్యవస్థను పునర్ వ్యవస్థీకరించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. జోనల్ వ్యవస్థలో మార్పులు ప్రభావితమయ్యే వర్గాలను సంప్రదించకుండానే ఏకపక్షంగా నిర్ణయించడం సమంజసం కాదు. ఇప్పటికైనా అన్ని రాజకీయ పార్టీలు, జోనల్ వ్యవస్థ ద్వారా ప్రభావితమయ్యే ఉద్యోగ సంఘాలు, నిరుద్యోగ, యువజన సంఘాలతో సమగ్రంగా చర్చించి నిర్ణయించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గం డిమాండ్ చేస్తున్నది.

### భూ రికార్డుల ప్రక్షాళన:

తెలంగాణ ప్రభుత్వం భూ సర్వే పేరుతో భూముల రికార్డులను మరింత గందరగోళంలోకి నెట్టేశారు. 1939 తర్వాత మొట్టమొదటి సారి భూ సర్వే నిర్వహించామని చెబుతున్న ప్రభుత్వం చేసిందేమీ లేదు. పాత పాస్‌బుక్‌ల స్థానంలో కొత్త పాస్‌బుక్‌లను ఇచ్చిందేతప్ప, పాత వివాదాలను పరిష్కరించకపోగా, అనేక వివాదాలను సృష్టించింది. ఇప్పటికైనా మొత్తం తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర భూ రికార్డులను తయారుచేసి, పట్టా భూములు, మిగులు, ప్రభుత్వ, భూదాన, దేవాదాయ, అటవీ, శిఖం తదితర భూములను గుర్తించి ప్రజలకు అందుబాటులో ఉంచాల్సిన అవసరముంది. కొత్త పాస్ పుస్తకాలలో దొర్లిన తప్పులను యుద్ధ ప్రాతిపదికన సరిచేసి, రెవెన్యూ వ్యవస్థలో ఎటువంటి అవినీతికి ఆస్కారం లేనివిధంగా తగు చర్యలు తీసుకోవాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గం డిమాండ్ చేస్తున్నది.

### పంచాయితీరాజ్ వ్యవస్థ:

గత శాసనసభ సమావేశాల సందర్భంగా కొత్త పంచాయితీరాజ్ చట్టాన్ని ఆమోదించినప్పటికీ, శాసనసభలో ప్రతిపక్ష పార్టీలు లేవనెత్తిన అనేక లోపాలు ఇంకా పరిష్కారం కాలేదు. కొత్త పంచాయితీరాజ్ చట్టం పరిధిలోనే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించిన నేపథ్యంలో పంచాయితీరాజ్ చట్టంలోని లోపాలను సవరించడానికి అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చెయ్యాలని, అదేవిధంగా పంచాయితీరాజ్ వ్యవస్థకు సంబంధించిన సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, మేదావులతో సమావేశాలు నిర్వహించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గం డిమాండ్ చేస్తున్నది.

### శాంతిభద్రతలు:

తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పాలనలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయి. కేంద్ర ప్రభుత్వం కొత్తగా బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను నిరోధించడానికి తెచ్చిన 'ఫోక్సో చట్టం' కింద మొట్టమొదటి కేసు తెలంగాణ రాష్ట్రంలోని మహబూబాబాద్ జిల్లాలో నమోదైందన్న విషయం గమనార్హం. గృహహింస కేసులు గణనీయంగా పెరిగాయి. అత్యాచార పర్వాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టంకింద అత్యధికంగా కేసులు నమోదైన రాష్ట్రాల్లో తెలంగాణ 4వ స్థానంలో ఉంది. ఎన్‌సిఆర్‌బి నివేదిక ప్రకారం హైదరాబాద్ ఢిల్లీ తర్వాత అత్యధిక నేరాలు నమోదైన నగరంగా ఉందంటే రాష్ట్రంలో శాంతిభద్రతలు ఎంత దిగజారాయో అర్థం చేసుకోవచ్చు. నిన్నటికి నిన్న పిల్లల దొంగల పేరుతో పాత నగరంలో హిందువులపై జరిగిన దాడిలో ఒక వ్యక్తి చనిపోవడం, ఎంఐఎం ప్రోద్భలంతో చాంద్రాయణగుట్ట, మాదన్నపేటలలో హిందువులపై జరిగిన దాడిని బిజెపి తీవ్రంగా ఖండిస్తున్నది.

### అవినీతి:

రాష్ట్రంలో పాలన మొత్తం ముఖ్యమంత్రి కుటుంబం చుట్టే తిరుగుతున్నది. 'పరిపాలనకు మంత్రివర్గ ఉమ్మడి బాధ్యత' అన్న స్ఫూర్తి మచ్చుకైన కనబడటం లేదు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడాన్ని విస్మరించి టిఆర్ఎస్ ప్రభుత్వం ఓటుబ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్నది. టిఆర్ఎస్ తమ ఎన్నికల ప్రణాళికలోని హామీలను 100 శాతం అమలు చేశామని చెప్పుకోవడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది. ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమైన టిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతికి అస్కారమున్న పథకాలనే తమ కుటుంబ సభ్యులు నిర్వహిస్తున్న శాఖలచే అమలు పర్చడం ద్వారా ప్రగతి భవన్ అవినీతికి కేంద్ర బిందువుగా



నిజం చెప్పడానికి ఎంతో ధైర్యం ఉండాలి. నిజం ఒప్పుకోడానికి అంతకు మించిన ధైర్యం ఉండాలి. – ఆర్.కె. నారాయణ్

మారిందనడంలో అతిశయోక్తి లేదు. తెలంగాణ రాష్ట్ర ప్రజల సమస్యలను పరిష్కరించలేని కెసిఆర్ 'ఫెడరల్ ఫ్రంట్' పేరుతో హడావుడి చెయ్యడం హాస్యాస్పదం. గతంలో నేషనల్ ఫ్రంట్, యునైటెడ్ ఫ్రంట్ పేర్లతో దేశ రాజకీయాల్లో చక్రం తిప్పాలనుకున్న ప్రాంతీయ పార్టీ నాయకులకు ఏ గతి పట్టిందో అదేగతి కెసిఆర్‌కు పట్టనున్నదని బిజెపి భావిస్తున్నది.

### బదిలీలు:

టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగులకు తగు వెసులుబాటు కలుగుతుందని భావించిన ఉద్యోగుల ఆశలు అడియాశలయ్యాయి. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి సంవత్సరం చేయాల్సిన ఉద్యోగుల బదీలను చేయకుండా, నాలుగు సంవత్సరాల పాటు కాలం వెళ్లబుచ్చడం దురదృష్టకరం. సుమారు దశాబ్ద కాలంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయుల బదిలీలు పారదర్శకంగా జరుగుతాయని అనుకుంటే, ముందుగానే అక్రమాలకు తెరలేవడం ఘోరం. మొత్తం ఉద్యోగ, ఉపాధ్యాయ బదీలు పారదర్శకంగా, శాస్త్రీయంగా జరగాలని బిజెపి అభిప్రాయం వ్యక్తం చేస్తున్నది. సకల జనుల సమ్మెలో సంపూర్ణంలో పాల్గొని తెలంగాణ ఉద్యమానికి ఊతమిచ్చిన ఆర్టీసి కార్మికుల సమస్యలను పరిష్కరించకపోగా, ముఖ్యమంత్రి అహంకార పూరితంగా వ్యవహరించడాన్ని బిజెపి తీవ్రంగా ఖండిస్తున్నది.

### గల్ఫ్, బీడి కార్మికులు:

ఉత్తర తెలంగాణ జిల్లాలకు చెందిన దాదాపు రెండు లక్షల మంది కార్మికులు పొట్టకూటి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లి నరకయాతన అనుభవిస్తున్నారు. ప్రభుత్వం ప్రచార ఆర్భాటమే తప్ప, వీరి సంక్షేమం కోసం చేసిందేమీ లేదు. రూ.500 కోట్లతో గల్ఫ్ కార్మికుల సంక్షేమ నిధిని ఏర్పాటు చేసి, వారి కుటుంబాలను ఆదుకోవాలని, అదేవిధంగా 2014 తర్వాత ఇ.పి.ఎఫ్.లో చేరిన బీడి కార్మికులకు కూడా పింఛన్ వర్తింపజేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గం డిమాండ్ చేస్తున్నది.

## మరిన్ని విశేషాలు

- జాతీయ కార్యవర్గ సభ్యుడు పేరాల శేఖర్ రావు నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ వైస్ చైర్మన్‌గా చేపట్టిన కార్యక్రమాల వివరాలు, విశేషాలతో కూడిన పుస్తకం "మై రిఫ్లెక్షన్స్" సమావేశాల సందర్భంగా విడుదల చేశారు.
- ఇటీవలి కాలంలో పార్టీలో చేరిన ప్రముఖులను రాష్ట్ర కార్యవర్గానికి పరిచయం చేశారు.
- ఇటీవలి కాలంలో మృతి చెందిన పార్టీ నేతలను స్మరించుకుంటూ రాష్ట్ర కార్యదర్శి కొండపల్లి శ్రీధర్ రెడ్డి సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. వారికి సంతాపాన్ని ప్రకటిస్తూ సభ్యులు రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.
- స్థానిక సంస్థల ఎన్నికలకు బిజెపి సన్నద్ధతపై రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా॥ ఎస్.మల్లా రెడ్డి వివరించారు.
- 'మార్పుకోసం యాత్ర' కార్యక్రమంపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా॥ జి.మనోహర్ రెడ్డి వివరించారు.
- విశేష సంపర్క్ అభియాన్ వివరాలను జాతీయ కార్యవర్గ సభ్యుడు పేరాల శేఖర్ రావు సభకు తెలిపారు.
- జిల్లా, మండల కార్యవర్గ సమావేశాలపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.ఆచారి వివరించారు.
- గ్రామ స్వరాజ్ అభియాన్ జరిగిన కార్యక్రమాల తీరుతెన్నులను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతా సాంబమూర్తి సమావేశంలో నివేదించారు.
- సంస్థాగత విషయాలపై రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి మంత్రి శ్రీనివాసులు ప్రసంగించారు.
- భవిష్యత్ కార్యక్రమాలపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ప్రేమేందర్ రెడ్డి వివరించారు.
- ఆజీవన్ సహయోగి వివరాలను మాజీ ఎమ్మెల్యే బద్దం బాల్‌రెడ్డి తెలిపారు.

### ఫార్మా సిటీ:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఫార్మాసిటి ఏర్పాటు తెలంగాణ ప్రజలకు శాపంగా మారనున్నది. రంగారెడ్డి జిల్లా ముచ్చర్లలో 19 వేల ఎకరాలలో ఏర్పాటుచేయ తలపెట్టిన 600కు పైగా కంపెనీల ద్వారా పరిసర ప్రాంతాలు కాలుష్యమవుతాయని రైతులు, ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కావున ప్రజల భయాందోళనలు దూరంచూసే బాధ్యత ప్రభుత్వానిదే. టూటికోరిన్ వంటి సంఘటనలు పరిగణలోకి తీసుకుని టిఆర్ఎస్ ప్రభుత్వం ఫార్మాసిటీ ఏర్పాటు నిర్ణయాన్ని పునః సమీక్షించుకోవడంతోపాటు అదే ప్రాంతంలో ఫుడ్ ప్రాసెసింగ్, ఎలక్ట్రానిక్స్ సంబంధిత పరిశ్రమలు ఏర్పాటుచేసి నిరుద్యోగ సమస్యను పరిష్కరించే విషయంలో తగు చర్యలు తీసుకోవాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది.

నాలుగు సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వ పాలన తెలంగాణ ప్రజల పాలిట శాపంగా మారింది. పాలనను గాలికొదిలి అధికారమే పరమావధిగా ప్రభుత్వం వ్యవహరిస్తున్నది. మొత్తంగా పాలన కెసిఆర్ కుటుంబ వ్యవహారంగా మారింది. ఇటువంటి ప్రజా వ్యతిరేక పాలనను అంతమొందించేందుకు ప్రజల పక్షాన నిలిచి, అన్ని వర్గాలను సమీకరించి ప్రజా ఉద్యమాలకు శ్రీకారం చుట్టడం ద్వారా టిఆర్ఎస్ నియంతృత్వ, అవినీతి పాలనను అంతమొందించేందుకు, 2019లో తెలంగాణలో బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రజలు, కార్యకర్తలు సమాయత్తం కావాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గం పిలుపునిస్తోంది. ■

సంస్థాగతం

# వ్యవసాయ రంగంలో టీఆర్ఎస్ ప్రభుత్వం విఫలం

**రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో భాగంగా కిసాన్ మోర్చా తెలంగాణ అధ్యక్షుడు గోలి మధుసూదన్ రెడ్డి వ్యవసాయ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మారావు ఈ తీర్మానాన్ని బలపర్చారు. సభ్యుల నుంచి వచ్చిన సలహాలు, సూచనలు స్వీకరించి వాటిని తీర్మానంలో పొందుపర్చారు. జనసందేశ్ పాఠకుల కోసం వ్యవసాయ తీర్మానం యథాతథంగా..**

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి జూన్ 2 నాటికి నాలుగు సంవత్సరాలు పూర్తవుతున్నప్పటికీ రాష్ట్రంలో తీవ్ర సంక్షోభంలో ఉన్న వ్యవసాయ రంగాన్ని గట్టెక్కించేందుకు, రైతులకు అన్నివిధాలుగా గిట్టుబాటు ధరలు అందించి ఆదుకోవడంలో టీఆర్ఎస్ ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందింది. అధికారంలోకి వస్తే దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభం అయిన వ్యవసాయరంగాన్ని, దేశానికి వెన్నముక అయిన రైతాంగాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని ఎన్నికల వేళ హామీలిచ్చి, రైతుల ఓట్లతో గెలిచి అధికారం లోకి వచ్చిన టీఆర్ఎస్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచింది. నకిలీ విత్తనాలు అరికట్టడంలో విఫలమై, కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలైన ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, సాయిల్ హెల్త్ కార్డ్స్ పంపిణీ అమలు చేయడంలో నిర్లక్ష్యం వహించి ఆ పథకాలను నీరుగారుస్తోంది. అకాల వర్షాలు, అతివృష్టి, ఈదురు గాలుల వల్ల పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందింది. నష్టపోయిన రైతాంగానికి తగిన నష్ట పరిహారాన్ని చెల్లించి, రైతులను ఆదుకోవాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గం డిమాండ్ చేస్తోంది.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే రాష్ట్రంలో రైతు ఆత్మహత్యలు ఉండవని, రైతే రాజవుతాడని కల్లబొల్లి కబుర్లతో అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి సుమారు 4300 మంది రైతులు అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య చేసుకున్నారు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి జీవో నెం.173 ప్రకారం రూ.5 లక్షలు ఇస్తానన్న హామీని అమలు చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గం డిమాండ్ చేస్తోంది. రైతుల ఆత్మహత్యలను నివారించడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందింది. రైతు ఆత్మహత్యల నివారణకు, రైతుల్లో ఆత్మవిశ్వాసం నెలకొల్పేందుకు, భరోసా కల్పించేందుకు ఒక ఉన్నత స్థాయి శాస్త్ర సాంకేతిక నిపుణుల కమిటీని ఏర్పాటు చేసి రైతు ఆత్మహత్యలు అరికట్టేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది.

**రైతుల ఓట్లతో గెలిచి అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచింది. నకిలీ విత్తనాలు అరికట్ట డంలో విఫలమై, కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలైన ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, సాయిల్ హెల్త్ కార్డ్స్ పంపిణీ అమలు చేయడంలో నిర్లక్ష్యం వహించి ఆ పథకాలను నీరుగారుస్తోంది.**

తీవ్ర సంక్షోభంలో ఉన్నటువంటి వ్యవసాయ రంగాన్ని, అతివృష్టి, అనావృష్టి, ప్రకృతి వైపరీత్యాలు, చీడ పీడలు, తెగుళ్లు, వాతావరణ మార్పుల నుండి రైతాంగం నష్టపోకుండా ఉండేందుకు అతితక్కువ ప్రీమియంతో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను కేంద్ర ప్రభుత్వం పవేశపెట్టిన పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుండా పూర్తిగా తూట్లు పొడవడం ఆక్షేపణీయం. రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపకపోవడం, తగిన ప్రచారం చేపట్టకపోవడం వల్ల, రైతులకు అవగాహన కల్పించకపోవడం రాష్ట్రంలో 50 లక్షల మంది రైతులకు గాను కేవలం 9 లక్షల మంది రైతులు మాత్రమే ఈ పథకంలో భాగస్వాములయ్యారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనలో రైతులు ఖరీఫ్ సీజన్‌లో 2% ప్రీమియం, మిగితా 98% ప్రీమియంలో కేంద్రం సగం, రాష్ట్ర ప్రభుత్వాలు సగం చెల్లించాలి. రాష్ట్ర ప్రభుత్వం తమ వంతు వాటాగా చెల్లించాల్సిన ప్రీమియం సొమ్మును చెల్లించకపోవడం వల్ల అర్హులైన రైతులకు ఇన్సూరెన్స్ కంపెనీలు క్లెయిమ్‌లు చెల్లించక పోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. 2017-18 సం॥లో వాతావరణ ఆధారిత బీమా చేసుకున్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం తమ వంతు వాటా చెల్లించని కారణంగా లక్షలాది మంది రైతులు తీవ్రంగా నష్టపో తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కనీసం ప్రస్తుత ఖరీఫ్ సీజన్ నుంచైనా రైతులకు అవగాహన కల్పించి, రాష్ట్ర ప్రభుత్వం తమ వంతు వాటా ప్రీమియం సొమ్ము చెల్లించి ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గం డిమాండ్ చేస్తోంది.

ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున రైతులు వ్యవసాయ పనులు ప్రారంభించి, భూములు దుక్కులు దున్నే సమయం ఆసన్నమైంది. విత్తనాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఒక స్పష్టమైన సప్లిమెంటరీ వ్యవసాయ ప్రణాళికను రూపొందించి, ఏ ఏ పంటలు ఎన్ని హెక్టార్ల లో సాగు చేస్తున్నారో జిల్లాల వారీగా నివేదిక లు రూపొందించి, మే చివరి నాటికి అన్ని రకాల నాణ్యమైన విత్తనాలను రైతులకు మండల స్థాయిలో విత్తన విక్రయ కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని, వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు గ్రామాల్లో అందుబాటు లో ఉండాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గం డిమాండ్ చేస్తోంది.

కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూసార పరీక్షలు నిర్వహించే పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసింది. రాష్ట్రంలో భూసార పరీక్షలు నిర్వహించినట్టయితే రైతులకు వ్యవసాయ పెట్టుబడులు తగ్గే అవకాశం ఉన్నందున



చదువులో ఆనందాన్ని పొందితే జీవితంలో ఉన్నత శిఖరాలు చేరుకుంటాం. - గాంధీ

వెంటనే భూసార పరీక్షలు నిర్వహించి రైతులందరికీ సాయిల్ హెల్త్ కార్డులు ఇవ్వాల్సిన అవసరముంది. వెంటనే సాయిల్ హెల్త్ కార్డులపై ప్రధాన మంత్రి ఫోటో పెట్టాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గం డిమాండ్ చేస్తుంది.

గత మార్చి, ఏప్రిల్, మే నెలలో తెలంగాణ రాష్ట్రంలో అకాల వర్షాలు, వడగండ్ల వాన, ఈదురు గాలుల వల్ల చేతికొచ్చిన వరి పంట మక్కజొన్న, మామిడి, కూరగాయలు పూర్తిగా దెబ్బతినడం వల్ల రైతులు తీవ్రంగా నష్ట పోయారు. రైతులు వ్యవసాయ పెట్టుబడుల కోసం అధిక వడ్డీలపై అప్పులు చేసి, ఆరుగాలం కష్టించి పండించిన పంట చేతికొచ్చే దశలో ప్రకృతి కన్నెర్ర చేయడంతో గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ రబీ సీజన్‌లో పూర్తిగా పంటలు దెబ్బతినడం వల్ల రైతులు కోలుకోలేని దెబ్బతిన్నారు. రాష్ట్రవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ బృందాలు అన్ని జిల్లాల్లో విస్తృతంగా పర్యటించి, పంటల నష్టంపై సమగ్రమైన నివేదిక రూపొందించి రాష్ట్ర గవర్నర్ గారికి సమర్పించినా రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరించడాన్ని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నష్ట పోయిన రైతాంగానికి వరికి ఎకరాకు రూ. 25వేలు, మక్కజొన్నకు ఎకరాకు రూ. 20వేలు, మామిడికి ఎకరాకు రూ. 35వేలు, కూరగాయలు ఎకరాకు రూ. 25వేల చొప్పున నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గం డిమాండ్ చేస్తోంది.


రైతులకు 2014 జూన్ 2 నుంచి ఐదు ఖరీఫ్, నాలుగు రబీ సీజన్‌లలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చే కనీస మద్దతు ధరపై ఒక్క నయా పైసా కూడా అదనంగా రాష్ట్ర ప్రభుత్వం బోనస్ చెల్లించకపోవడాన్ని బిజెపి రాష్ట్ర కార్యవర్గం తీవ్రంగా ఖండిస్తోంది. వరికి క్వింటాల్‌కు రూ.500, పత్తికి క్వింటాల్‌కు రూ.1000, మక్కజొన్న క్వింటాల్‌కు రూ.500 చొప్పున, ఇతర అన్ని రకాల పంటలకు బోనస్ చెల్లించాలి. వరికి క్వింటాల్‌కు రూ.500 చొప్పున బోనస్ చెల్లించకపోవడంతో ఒక సీజన్‌లో ఒక ఎకరానికి వందే 24 క్వింటాల్‌లకు మొత్తం రూ.12,000 రైతులు నష్టపోయారు. ఐదు రబీ, నాలుగు ఖరీఫ్‌లతో మొత్తం 9 సీజన్‌లను కలుపుకుంటే (రూ.12,000×9=రూ.1,08,000) రాష్ట్ర ప్రభుత్వం రూ.1,08,000 చెల్లించాల్సి ఉండగా, దీనిని చెల్లించకుండా నాలుగేళ్ల తర్వాత రైతుబంధు పథకం పేరుతో కంటితుడుపు చర్యగా ఎకరాకు రూ.4000 చొప్పున ఇచ్చి సీఎం కేసీఆర్ చేతులు దులుపుకొన్నారు. సగం మంది రైతులకు కూడా పాస్‌బుక్‌లు ఇవ్వలేదు. పాస్‌బుక్‌ల ముద్రణలో అనేక అవకతవకలు చోటుచేసుకున్నాయి. కౌలు రైతులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందింది. కావున ప్రస్తుత ఖరీఫ్ సీజన్ నుంచైనా కనీస మద్దతు ధరపై అన్ని రకాల పంటలకు బోనస్ చెల్లించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గం డిమాండ్ చేస్తోంది.

గత నాలుగు సంవత్సరాల నుంచి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యవసాయరంగానికి, రైతాంగానికి ఇస్తున్న నిధులు, రాయితీలను పూర్తిగా పక్కదారి పట్టిస్తూ, రైతులకు అన్యాయం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాం. కేంద్ర ప్రభుత్వం ఇన్‌పుట్ సబ్సిడీ నిధులు రూ.790 కోట్లు రైతుల ఖాతాల జమ చేయాల్సి ఉండగా, ఇప్పటికీ పూర్తి స్థాయిలో రైతులకు అందజేయకపోవడం విచారకరం. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ యంత్ర పరికరాల కొరకు ఇస్తోన్న నిధులు, హార్టికల్చర్, ఆత్మా, సెరికల్చర్, మైక్రో ఇరిగేషన్, రైతుల కోసం సబ్సిడీపై ఇస్తున్న ట్రాక్టర్లు పూర్తిగా అవినీతిమయమై కేవలం టిఆర్ఎస్ కార్యకర్తలకే ఇవ్వడం విచారకరం. ట్రాక్టర్ల పంపిణీ పారదర్శకంగా ఉండాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గం డిమాండ్ చేస్తోంది.

గత నాలు సంవత్సరాల నుంచి రైతాంగ వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం; రైతు ఆత్మహత్యల నివారించడంలో, రైతులకు నష్టపరిహారం చెల్లించడంలో, రైతులకు బోనస్ చెల్లించడంలో, ఇన్‌పుట్ సబ్సిడీ చెల్లించడంలో; కేంద్ర ప్రభుత్వ పథకాలైన ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన అమలులో, సుమారు 50 లక్షల మంది రైతులకు సాయిల్ హెల్త్ కార్డులు ఇవ్వడంలో వైఫల్యం చెందినందుకు నిరసనగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పై సమస్యలు పరిష్కరించే వరకు రైతు పోరు సభలు మరియు రైతాంగ ఉద్యమాలను నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం. ■



ఎన్డీఏ ప్రభుత్వం విజయవంతంగా 4 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బోధన్‌లో ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బీజేవైఎం నేతలు, కార్యకర్తలు



సంపర్క్ ఫర్ సమర్థన్‌లో భాగంగా సిప్రా ల్యాబ్స్ ఎండీ డా॥ వి.సత్యనారాయణను కలిసి నాలుగేళ్ల మోదీ ప్రభుత్వ విజయాలను వివరించిన రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మణ్




నరేంద్రమోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పలువురికి గొడుగులు, రోగులకు పండ్లు పంపిణీ చేసిన కొత్తగూడం పట్టణ అధ్యక్షుడు కామేశ్ యెర్రా




కూకట్‌పల్లి బిజెపి కార్యాలయంలో ఆయుర్వేదిక్ వైద్య శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా అధ్యక్షుడు మాధవరం కాంతారావు




ఢిల్లీలో జరిగిన వివిధ మోర్చాల సమావేశంలో ప్రధాని నరేంద్రమోదీ, జాతీయాధ్యక్షుడు అమిత్ షా తదితరులు



ఖమ్మంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చిన జిల్లా అధ్యక్షుడు ఉదయ్ ప్రతాప్




ఉప్పల్‌లో జరిగిన మజ్దూర్ మోర్చా సమావేశంలో ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్



విశేష సంపర్క అభియాన్‌లో భాగంగా మే 31న మహబూబ్‌నగర్‌లో మహనీయుల విగ్రహాలు శుభ్రం చేసిన జిల్లా అధ్యక్షురాలు పద్మజా రెడ్డి




విశేష సంపర్క అభియాన్‌లో భాగంగా మే 31న వరంగల్‌లో మహనీయుల విగ్రహాలు శుభ్రం చేసిన జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ



తమలో తమకు అభిప్రాయ భేదాలుంటే ఆ ఇంట్లో వాళ్ళు ఒకటిగా కలిసి ఉండలేరు. – అబ్రహాం లింకన్




# స్వచ్ఛ సంకల్పం సక్రమ వికాసం

దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోన్న బిజెపినే ప్రజలు 2019 ఎన్నికలలో కూడా ఎన్నుకుంటారని బిజెపి జాతీయ అధ్యక్షుడు అమిత్ షా విశ్వాసం వ్యక్తం చేశారు. నరేంద్ర మోదీ నాయకత్వంలో బిజెపి అవినీతికి తావులేని, పారదర్శకతకు పెద్దపీట వేసే, కచ్చితమైన నిర్ణయాలు తీసుకునే, ప్రజల దృష్టితో ఆలోచించే ప్రభుత్వం ఏర్పాటు చేయగలిగినందుకు గర్వంగా ఉందని అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం నాలుగేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మోదీ పాలనలో సాధించిన విజయాలను అమిత్ షా మీడియాకు వివరించారు.

☞ గత 70 ఏళ్ల కాలంలో ఏర్పడిన ప్రభుత్వాలన్నీ డోలాయమాన స్థితిలోనే సాగాయి. రైతులకు అనుకూలంగా ఉండాలా.. పారిశ్రామికీకరణను ప్రోత్సహించాలా.... లేక గ్రామాలను అభివృద్ధి చేయాలా... పట్టణాలను పెంపొందింప చేయాలా... లేక విదేశాంగ విధానానికి ఊతమివ్వాలా... రక్షణ వ్యవహారాలకు ఊతమివ్వాలా..., సంస్కరణలకు పెద్ద పీట వేయాలా... ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలా... లేక ప్రభుత్వాన్ని అధికార వర్గాలు నడిపించాలా... ప్రజా ప్రతినిధులు నడిపించాలా... అన్న సందిగ్ధతతోనే స్పష్టమైన వైఖరి లేకుండా పాలించాయి. మోదీ ప్రభుత్వం మాత్రం ఈ పనులన్నింటినీ ఏక కాలంలోనే చేయొచ్చని నిరూపించింది.

☞ బిజెపి కష్టపడి పని చేసే ప్రధానమంత్రిని దేశానికి ఇచ్చింది. మోదీ రోజుకు 15 నుంచి 18 గంటలు పని చేస్తారు. ప్రపంచంలో అత్యంత పలుకుబడి గల నాయకుడు.

☞ మోదీ ప్రభుత్వం పని చేసే ప్రభుత్వం. కుటుంబ పాలనకు మంగళం పాడింది. ఒక వర్గాన్ని సంతృప్తి పరచే సంతుష్టీకరణ విధానాన్ని విడనాడింది.

☞ నాలుగేళ్లుగా ప్రజల జీవితాలను మార్చడానికి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టింది. ఇప్పుడు దేశంలో విద్యుత్ సరఫరా లేని గ్రామమే లేదు. ప్రతి గ్రామానికీ విద్యుత్ సరఫరా అందజేసింది. 2019 ఎన్నికల నాటికి విద్యుత్ సౌకర్యం లేని 4కోట్ల గృహాలకు విద్యుత్తు అందిస్తుంది. 2022 నాటికి అందరికీ ఇల్లు అన్న కల సాకారమవుతుంది. ప్రధానమంత్రి ఉజ్వల యోజన కింద అయిదు లక్షల మందికి ఉచిత గ్యాస్ కనెక్షన్లు అందాయి. 8 కోట్ల పేద కుటుంబాలకు ఉచిత గ్యాస్ సరఫరా లక్ష్యంగా పెట్టుకుంది. స్టాండ్ అప్, స్టార్ట్ అప్, స్కిల్ ఇండియా కింద స్వయం ఉపాధికి ఊతమిచ్చింది. 7 కోట్ల మరుగుదొడ్ల నిర్మాణంతో గౌరవాన్ని కాపాడింది.

☞ ఏ కుంభకోణమూ లేకుండా మౌలిక సదుపాయాల కల్పన పథకాలు అమలు చేసింది. ఉజ్వల, ఉజాలా, జన్‌ధన్ యోజన, జీవన్ జ్యోతి బీమా, జీవన్ సురక్షా యోజన, మిషన్ రైన్‌బో పథకాలు 16,580 గ్రామాలలో నూటికి నూరు పాళ్లు అమలవుతున్నాయి.

☞ ఆయుష్మాన్ భారత్ పథకం కింద 10 కోట్ల కుటుంబాలకు నమో ఆరోగ్య రక్షణ లభిస్తుంది. బేటీ బచావో పథకం వల్ల 104 జిల్లాల్లో బాల బాలికల నిష్పత్తి మెరుగైంది. ఈ పథకాన్ని మిగతా జిల్లాల్లో అమలు చేయనుంది.

☞ మాతృ వందన పథకం కింద గర్భిణీ స్త్రీలకు సహాయం చేస్తుంది. గర్భిణులకు 26 వారాల వేతనంతో కూడిన సెలవులు ఇచ్చింది. మిషన్ రైన్‌బో పథకం ద్వారా అందరికీ టీకాలు ఇస్తోంది. ముమ్మారు తలాక్ విధానానికి తెరదించింది.

☞ వ్యవసాయ బడ్జెట్ రెట్టింపు కేటాయింపులు జరిపింది. పంటల బీమా పథకం వల్ల పంట పండిన దగ్గర నుంచి గిడ్డంగి చేరే దాకా బీమా సదుపాయం కల్పించింది. మోదీ పాలనలో వ్యవసాయోత్పత్తి 9.35 శాతం, ఉద్యాన పంటలు 15 శాతం పెరుగుదల నమోదు చేశాయి. పప్పు దినుసుల ఉత్పత్తి 10 శాతం పెరిగింది. రైతులకు వేప పూత ఉన్న యూరియా అందిస్తుంది. ఫలితంగా క్రిమి సంహారకాల, రసాయనిక ఎరువుల వాడకం తగ్గింది. కోటి 20 లక్షల భూసార కార్డుల పంపిణీ చేసింది. 50,000 కోట్ల రూపాయలతో ప్రతి పొలానికి సేద్యపు నీరు అందిస్తుంది. వెదురును వృక్షాల జాబితా నుంచి తొలగించి గిరిజన జీవితాల్లో వెలుగు నింపింది. రైతులు పండించిన పంటకు అధిక ధర వచ్చేలా ఈ-నామ్ ఏర్పాటు చేసింది.

☞ రూ.5,35.000తో భారతమాల కింద 53,000 కి.మీ రహదార్ల నిర్మిస్తుంది. సేతు భారత్ పథకం కింద 2019 నాటికి అన్ని రహదార్లకు రైల్వే క్రాసింగుల నుంచి విముక్తి కల్పించనుంది.

☞ మోదీ నాయకత్వంలో అయిదవ పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించింది. ద్రవ్యోల్బణం అదుపులో ఉంది. నోట్ల రద్దు, జీఎస్టీతో నల్లధనం కట్టడి చేసింది. ఈ ఏడు జీడీపీ వృద్ధి రేటు 7.4 శాతంగా అంచనా వేసింది.

☞ ప్రత్యక్ష నగదు బదిలీ కింద 3.6 లక్షల కోట్ల రూపాయల పంపిణీ చేసింది. దీని వల్ల 83,000 కోట్లు ఆదా అయ్యాయి.

☞ ప్రత్యక్ష పన్నులు చెల్లించే వారి సంఖ్య 50 శాతం పెరిగింది. నల్లధనం లేని పారదర్శక ఆర్థిక వ్యవస్థ కోసం కృషి చేసింది. విదేశాల నుంచి వచ్చే నల్లధనానికి అడ్డుకట్ట వేసింది. నల్లధనం అదుపునకు అనేక దేశాలతో ఒప్పందాలు కుదుర్చుకుంది.

☞ 20 రాష్ట్రాలలో బిజెపి అధికారంలో ఉంది. 70 శాతం భూభాగం, 65 శాతం జనాభా బిజెపి ఏలుబడిలో ఉంది.

–జనసందేశ్ ప్రతినిధి

వర్తమానం

# అతుకుల బొంత కూటములతో సుస్థిర పాలన సాధ్యం కాదు!

విపక్ష పార్టీలతో అతుకుల బొంతగా ఏర్పడే కూటములు ఎక్కువ రోజులు నిలవబోవని కేంద్ర న్యాయ, ఐటీ, కమ్యూనికేషన్ల శాఖ మంత్రి రవిశంకర్ ప్రసాద్ స్పష్టం చేశారు. బిజెపి వంటి బలమైన పార్టీ నేతృత్వంలోనే సుస్థిర ప్రభుత్వం సాధ్యమవుతుందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో 2019లో బిజెపి కేంద్రంలో అధికారాన్ని నిలుపుకొంటుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ, ఏపీ రాజకీయాల్లో బిజెపి పాత్ర కీలకం కానుందని చెప్పారు.

మోదీ నాలుగేళ్ల పాలనపై బిజెపి రాష్ట్ర శాఖ హైదరాబాద్‌లో మే 31న నిర్వహించిన మేధావుల సమావేశంలో పాల్గొన్న రవి శంకర్ ప్రసాద్ 48 నెలల్లో ఎన్డీఏ పరిపాలనలో చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. అంతకుముందు జరిగిన మీడియా సమావేశంలో మోదీ ప్రభుత్వం సాధించిన ఘనతలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మన్, శాసనసభ పక్షనేత జి.కిషన్ రెడ్డి తదితరులతో కలిసి మీడియా ఎడిటర్లు, రేడియా జాకీలతో సమావేశమయ్యారు. మరో సమావేశంలో ఐటీ కంపెనీల సీఈఓలతో భేటీ అయ్యారు.

కాంగ్రెస్, బిజెపిలకు వ్యతిరేకంగా టీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ ప్రతిపాదించిన ఫెడరల్ ఫ్రంట్ వెనక బిజెపి ఉందన్న ప్రచారాన్ని రవిశంకర్ ప్రసాద్ తోసిపుచ్చారు. ఎలాంటి మూడో, నాలుగో కూటమికీ బిజెపి అధికారికంగానూ, అనధికారికంగానూ ఏ విధంగా కూడా సలహాదారు కాదని స్పష్టం చేశారు. 1990ల్లో దేవేగౌడ, ఐకే గుజ్రాల్ నేతృత్వంలో కేంద్రంలో థర్డ్ ఫ్రంట్ ప్రభుత్వాలు ఏర్పడిన ఘటనలు 2019లో పునరావృతం కాబోవని ధీమా వెలిబుచ్చారు. భారీగా భూములు మింగే ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ రీజియన్ (ఐటీఐఆర్) ప్రాజెక్టులు ఆచరణలో సాధ్యం కావని, అందుకే దేశ విస్తృత ప్రయోజనాల రీత్యా వాటిని పక్కన పెట్టామని చెప్పారు. ఈ విషయంలో ఏ రాష్ట్ర ప్రభుత్వమైనా ముందుకు వస్తే పరిశీలిస్తామన్నారు. విజయ్ మాల్యా, నీరవ్ మోదీ కుంభకోణాలకు గత ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. తాజాగా బయటపడిన ఎయిర్ ఏషియా కుంభకోణమూ గత ప్రభుత్వ హయాంలో జరిగిందేనన్నారు. "జాతీయ వృద్ధి రేటు, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల వంటి అభివృద్ధి సూచికలు నాలుగేళ్లలో బాగా పెరిగాయి. పారదర్శకతతో అవినీతిని అడ్డుకున్నాం. భారీగా రహదారులను విస్తరిస్తున్నాం. ఉజ్వల యోజన పథకాల, అటల్ యోజన, ప్రధాని జీవన్ జ్యోతి వంటి సంక్షేమ పథకాలు తెచ్చాం. డిజిటల్ ఇండియా, స్కిల్ ఇండియా, స్టార్టప్ ఇండియా, ముద్ర పథకాలతో యువతకు ఉపాధి కల్పిస్తున్నాం. నాలుగేళ్లలో 7 లక్షల మందికి ఐటీ ఉద్యోగాలొచ్చాయి"అని చెప్పారు.

### దేశ గతిని మార్చిన మోదీ

అన్ని విషయాల్లో ప్రపంచం ప్రాధాన్యమిచ్చేలా దేశ గతిని ప్రధాని నరేంద్ర మోదీ మార్చేశారని రవిశంకర్‌ప్రసాద్ అన్నారు. మోదీని విజ్ఞుడైన ప్రపంచ నేతగా, భారత్‌ను ప్రపంచ శక్తిగా రూపాంతరం చెందుతున్న దేశంగా గుర్తిస్తున్నారని, ఇది భవిష్యత్తులో మన దేశం వేగంగా పురోగమించేందుకు సహకరిస్తుందన్నారు. 14 ఏళ్లు గుజరాత్ సీఎంగా, నాలుగేళ్లు దేశ ప్రధానిగా ఉన్నప్పటికీ ఇప్పటికీ మోదీ కుటుంబ సభ్యులు సొంతంగా చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ అతి సాధారణ జీవితాలను గడుపుతున్నారని చెప్పారు. ఇది ఆయన నిజాయితీకి నిదర్శమన్నారు. కాంగ్రెస్ హయాంలో ప్రభుత్వం రూపాయి విడుదల చేస్తే లబ్ధిదారుకు కేవలం 15 పైసలే చేరేవని.. ఇప్పుడు లబ్ధిదారు ఖాతాలో కేంద్రం రూ.వేయి జమ చేస్తే రూ.వేయి చేరుతోందన్నారు. ప్రస్తుత కేంద్రం తీసుకుంటున్న నిర్ణయాలు దీర్ఘకాలంలో దేశానికి ఎంతో మేలు చేస్తాయన్నారు.

ప్రపంచంలో ఎక్కువ పెట్టుబడులను ఆకర్షిస్తున్న దేశం భారతేనని రవిశంకర్ ప్రసాద్ చెప్పారు. 2014లో మన దేశంలో కేవలం రెండు మొబైల్ ఫోన్ తయారీ పరిశ్రమలుంటే ఇప్పుడు వాటి సంఖ్య 120కి పెరిగిందని వెల్లడించారు. అన్ని దేశాలు భారత్‌తో మైత్రిని కోరుకుంటున్నాయని, దాన్ని నిలబెట్టుకుంటూ వాటితో మన దేశం స్నేహంగా మెలుగుతోందన్నారు. భారత్ అనుసరిస్తున్న విధానాలతో పాకిస్తాన్ బెదిరిపోతోందని చెప్పారు.




### పెట్రో ధరలపై కేంద్రం నియంత్రణలేదు

పెట్రో ధరలపై ప్రభుత్వ నియంత్రణ లేదని కేంద్రమంత్రి తెలిపారు. దేశానికి అవసరమైన ముడిచమురులో 87 శాతం దిగుమతి చేసుకుంటున్నామని.. అంతర్జాతీయ మార్కెట్లకు అనుగుణంగా పెట్రోలియం ధరలు ఆధారపడి ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఇంధనంపై దృష్టి సారించిందన్నారు. పెట్రో ధరలపై నిర్దిష్ట విధానం కోసం రూపకల్పన చేస్తున్నామని మంత్రి ప్రకటించారు. దేశంలో డిజిటల్ వ్యాపారానికి మంచి అవకాశాలున్నాయని చెప్పారు. దీనిని ఒక ట్రిలియన్‌కు పెంచేందుకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందన్నారు. ఐటీ వ్యాపారం ద్వారా రానున్న రోజుల్లో హైదరాబాద్ మరింత లాభం పొందనుందని తెలిపారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలయ్యేదాకా పెట్రోల్ ధరలు పెరగకుండా కేంద్రం నియంత్రించిందన్న విమర్శలు అవాస్తవమన్నారు.

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలపై బిజెపి పూర్తి స్థాయిలో దృష్టి సారిస్తుందని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. కేంద్రం అన్ని రాష్ట్రాలకు సమాన ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు చాలా నిధులను ఇచ్చిందన్నారు. మూడున్నరేళ్లపాటు బాగానే ఉండి హఠాత్తుగా వేము చేదెక్కామా? అని ప్రశ్నించారు. కింది స్థాయి న్యాయస్థానాల నుంచి సుప్రీంకోర్టు వరకు పటిష్టం చేస్తున్నామని మంత్రి వివరించారు. కొలీజీయం విషయంలో నెలకొన్న పరిణామాలు రానున్న రోజుల్లో సర్దుకుంటాయన్నారు. హైకోర్టు విభజనపై రిట్ పిటిషన్‌లు విచారణలో ఉన్నాయన్నారు. హైకోర్టుకు పూర్తిస్థాయిలో భవనాలు ఇచ్చే వరకు ఆగాలని ఏపీ సీఎం కోరారని తెలిపారు. భవనాలు ఇస్తే ధ్రువీకరించడం (నోటిఫై) వరకే తమ శాఖ పని అని వెల్లడించారు. ఉప ఎన్నికల ఫలితాలపై స్పందిస్తూ.. అవి ఎప్పుడూ స్థానిక అంశాల ఆధారంగానే సాగుతాయని, వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ప్రధాని మోదీ నేతృత్వంలో బిజెపికి పట్టం కడుతారని ధీమా వ్యక్తం చేశారు.

### తెలంగాణలో ట్రిపుల్ తలాక్

ట్రిపుల్ తలాక్ చట్టం అమల్లో ఉన్నా తెలంగాణలో మాత్రం ఆ ఆచారం కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ముస్లిం దేశమైన పాకిస్తాన్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా 22 దేశాలు తలాక్‌ని నిషేధించాయని, మనం ఎందుకు నిషేధించకూడదని ప్రశ్నించారు. ముస్లిం మహిళల అత్మగౌరవాన్ని కాపాడేందుకు రూపొందించిన తలాక్ బిల్లుకి పార్లమెంట్‌లో సోనియా గాంధీ, మాయావతి, మమతా బెనర్జీ అడ్డుపడ్డారని విమర్శించారు. మహిళలను వేధించిన వారికి ముడేళ్ల శిక్ష అన్ని మతాల వారికి వర్తింస్తుందని, కేవలం మతం ఆధారంగా చూడరాదని కోరారు. భారత రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 15 లింగ సమానత్వం అందరికి వర్తిస్తుందని కేవలం మతం ఆధారంగా కఠిన చట్టాలు ఉండడానికి వీల్లేదన్నారు. దేశంలో ముస్లిం మహిళలకు పురుషులతో సమాన హక్కులు కల్పించేందుకు బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతోందని కేంద్ర మంత్రి విమర్శించారు.

### మోదీ ప్రభుత్వం పేదల పక్షపాతి

నాలుగేళ్ల పాలనలో చిన్నపాటి అవినీతి, అక్రమాలు కూడా లేకుండా ఎంతో పారదర్శకంగా, జవాబుదారీతనంతో ప్రజాసంక్షేమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పెద్దపీట వేస్తున్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మన్ అన్నారు. దేశంలో 21 రాష్ట్రాల్లో ఇవాళ బిజెపి అధికారంలో ఉందంటే దానికి మోదీ అవినీతి రహిత పాలనే కారణమని స్పష్టం చేశారు. మోదీ చేపట్టిన కార్యక్రమాలు ఇవాళ తనను ప్రపంచంలోనే మేటి ప్రధానిగా నిలిపాయన్నారు.



పేదరికంలో పుట్టి, స్వయంగా పేదరికాన్ని అనుభవించిన వ్యక్తిగా ప్రధాని నరేంద్రమోదీ పేదల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. తన తల్లి వంటింట్లో పడ్డ కష్టాలు చూసిన మోదీ.. ఏ తల్లికీ అలాంటి కష్టం రాకూడదన్న ఉద్దేశంతో దేశంలోని 8 కోట్ల మంది పేదలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు ఇచ్చారని, తెలంగాణలో 20 లక్షల మందికి ఉచిత గ్యాస్ పంపిణీ చేపట్టారన్నారు. ఎర్రకోట నుంచి ప్రసంగిస్తూ.. మరుగుదొడ్ల గురించి మాట్లాడిన ఏకైక ప్రధాని మోదీ అని డాక్టర్ లక్ష్మన్ స్పష్టం చేశారు. ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించి ఇచ్చి మహిళల ఆత్మ గౌరవాలయాలుగా నామకరణం చేశారని అన్నారు. ప్రతి స్కూల్‌లో టాయిలెట్లు నిర్మింపజేసి బాలికలు మధ్యలో బడి మానేయకుండా చేశారని తెలిపారు. దాదాపు 3 లక్షల 60 వేలకు పైగా గ్రామాలు నేడు బహిరంగ మలవిసర్జన గ్రామాలుగా రికార్డు సృష్టించాయన్నారు. కార్మికులు, కర్షకులు, యువత, దళితులు, బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం ప్రధాని మోదీ చేపట్టిన వివిధ పథకాలు దేశాన్ని ఎంతో ముందుకు తీసుకుపోతున్నాయని డాక్టర్ లక్ష్మన్ అన్నారు.

ఈ కార్యక్రమంలో బిజెపి శాసనసభా పక్షనేత జి.కిషన్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఈశ్వరయ్య, ఓయూ మాజీ వీసీ తిరుపతిరావు, మాజీ డీజీపీ దిశేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**–జనసందేశ్ ప్రతినిధి**



వ్యర్థమైన మాటలు వేల కన్నా, సార్థకమైన మాట ఒక్కటి చాలు. – గౌతమ బుద్ధుడు


అసూయ అగ్నికణం వంటిది. అది అంటుకున్న వారిని దహించేస్తుంది. – గౌతమ బుద్ధుడు

ఏకాత్మత

# పోషణ, రక్షణల హామీ లేనప్పుడు దేశానికి 'భారత్' పేరే అర్థరహితం!

● శివరాం

ప్రజల అవసరాలు తీర్చడం కాక పాతది పారేయ్, కొత్తది కొను! అంటూ తాజా డిమాండును సృష్టించడం వినాశనానికి దారి తీసే ఆధునిక ఆర్థిక వ్యవస్థలో విధాన లక్ష్య మైంది. ప్రకృతి వనరుల లభ్యతలో పరిమితి గురించి దిగుల్లేక పోయినా ప్రకృతి సమతుల్యత మాటేమిటి? ప్రకృతిలో వివిధ భాగాల మధ్య సంబంధం ఉంది. పరస్పర ఆధారంగా నిలబడిన మూడు కర్రల్లో నుండి ఒకదాన్ని తొలగిస్తే మిగిలిన రెండూ వాటంతటవే కూలిపోతాయి. నేటి ఆర్థిక, ఉత్పత్తి వ్యవస్థలు ప్రకృతి సమతుల్య తను చాలా వేగంగా దెబ్బ తీస్తున్నాయి. ఫలితంగా నిత్యం పెరిగిపోతున్న కోర్కెలు తీర్చడానికి ఒక వైపున నూతన ఉత్పత్తుల తయారీ సాగుతుండగా మరోపక్క సమస్త మానవాళి, నాగరికతల ఉనికిని సవాలు చేస్తూ ప్రతిరోజూ కొత్త సమస్యలు తలెత్తుతు న్నాయి. కనుక అందుబాటులోని ప్రకృతి వనరుల నుండి ప్రకృతి తిరిగి తేలిగ్గా భర్తీ చేయగల మేరకే ఉపయోగించాలి. పండ్లు కోసుకుంటే చెట్టు గాయపడదు. అది చెట్టుకు సాయపడవచ్చు కూడా. అయితే భూమి నుండి మరింత ఫలసాయం తీయడానికి రసాయనిక ఎరువులు వాడితే కొన్నేళ్ళలో ఆ భూములు సారహీనమై పోతాయి. ఈ కారణం చేతనే అమెరికాలో కొన్ని లక్షల ఎకరాలు ఊసర క్షేత్రాలుగా పడిఉన్నాయి. ఈ విధ్వంస నృత్యం ఎంతకాలం కొనసాగుతుంది? యంత్రాలు వాడుకలో పాడై పోతే భర్తీ చేయడానికి అరుగుదలనిధి ఉంటుంది. మరి ప్రకృతికి అరుగుదల నిధి మాటేమిటి? కనుక ప్రకృతి వనరుల విపరీత వినియోగం కాక క్రమబద్ధ మైన వినియోగం మన ఆర్థిక విధాన లక్ష్యం కావాలి. జీవిత ఆనందం, పురోగమనం కొరకు అవసరమైన భౌతిక అవసరాలు తీరవలసిందే. ఆ మేరకు భగవంతుడు ఇచ్చాడు. ఐనప్పటికీ మనిషి కేవలం అనుభవించడానికే పుట్టినట్టు కళ్ళు మూసుకుని ఉత్పత్తి, వినియోగ పోటీలో పరి గెత్తడం వివేకం కాదు. యంత్రం సరిగా పనిచేయడానికి బొగ్గు కావాలి. కాని అది కేవలం బొగ్గు మింగడానికే తయారు కాలేదు. కనిష్ట బొగ్గుతో ఎల్లప్పుడూ గరిష్ట శక్తి ఉత్పన్నం అయ్యేట్లు చూసుకోవడమే సరైనది. ఇది ఆర్థిక దృష్టి. మానవ జీవిత లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకుని కనిష్ట ఇంధనంతో మనిషి తన



గమ్యాన్ని గరిష్ట వేగంతో చేరుకునేలా చూడ్డానికి మనం ప్రయత్నించాలి. అలాంటి వ్యవస్థను మాత్రమే నాగరికత అంటారు. ఈ వ్యవస్థ మానవ జీవితంలో ఒక్క పార్శ్వం గురించి మాత్రమే కాక అంతిమ లక్ష్యంతో సహా అన్ని పార్శ్వాల గురించి ఆలోచిస్తుంది. ఈ వ్యవస్థ ప్రకృతిని దోచి వృద్ధి చెందదు. లేకపోగా ప్రకృతి ని నిలిపి అది కూడా పోషణ పొందుతుంది. దోపిడి కన్నా పాలు పట్టడం మన లక్ష్యం కావాలి.

ప్రకృతినుండి మిక్కుటంగా లభించినది మన జీవితాలను నిలపడానికి ఉపయోగ పెట్టేట్లుండే వ్యవస్థ కావాలి. ఆర్థిక విషయాలపై మన ఆలోచనల కన్నా ఇలాంటి మానవ కోణం ఆర్థిక వ్యవస్థ పరివర్తనకు స్ఫూర్తిని స్తుంది. పశ్చిమ దేశాల ఆర్థిక వ్యవహారాల్లో విలువ చాలా ముఖ్యమైనది. దేశం పెట్టుబడిదారి అయినా, సామ్యవాది అయినా విలువది కేంద్రస్థానం. ఆర్థిక సిద్ధాంతాలన్నీ విలువ చుట్టూ తిరుగుతాయి. ఆర్థికవేత్త దృష్టి కోణంలో విలువ విశ్లేషణ చాలా ముఖ్యమైనది కావచ్చు. కాని, విలువపై ఆధారపడిన సామాజిక తత్త్వ వేత్తల విశ్లేషణలు అమానవీయ, అసంపూర్ణ, కొంతమేర అనైతికమైనవి కూడా. ఈ రోజుల్లో సాధారణంగా వినపడే "ఎవరి తిండి వారు సంపాదించుకోవాలి" అనే నినాదం చూడండి. సామాన్యంగా కమ్యూనిస్టులు ఉపయోగించే ఈ నినాదంతో మౌలికంగా పెట్టుబడిదారులు కూడా విభేదించరు. ఎవరు, ఎంత సంపాదిస్తా రనే దగ్గరే వారిద్దరి మధ్యా తేడా ఏదైనా ఉంటే. ఉత్పత్తిలో పెట్టుబడి, వ్యాపారం ముఖ్యమైన భాగాలు అనే పెట్టుబడిదారులు లాభాల్లో అధిక భాగం తమదే అంటారు. మరోవైపు కార్మికులదే ఉత్పత్తిలో ప్రధాన పాత్ర అని కమ్యూనిస్టులు విశ్వసిస్తారు. కనుక ఉత్పత్తిలో అధిక వాటా కార్మికులదే అంటారు. ఈ రెండు ఆలోచనల్లో ఏదీ సరైనది కాదు. నిజం చెప్పాలంటే సంపాదించేవాడే పోషిస్తాడు, ప్రతివాడికీ తగినంత తిండి పెట్టాలి అనేది మన నినాదంగా ఉండాలి. ఆహార హక్కు జన్మహక్కు. విద్య, శిక్షణల ఫలితమే సంపాదించే సామర్థ్యం. ఒక సమాజంలో సంపాదించని వారికి కూడా ఆహారం ఉండాలి. పిల్లలు, వృద్ధులు, రోగులు, అసమర్థులు అందరినీ సమాజం చూసుకోవాలి. సాధారణంగా సమాజం ఈ బాధ్యత నిర్వర్తిస్తుం ది. ఈ బాధ్యతా నిర్వహణకు సిద్ధపడటంలో మానవ సామాజిక, సాంస్కృతిక పురోగతి ఇమిడి ఉంది. ఈ పనికోసం ఆర్థిక వ్యవస్థలో ఏర్పాటు ఉండాలి.

ఆర్థిక కార్యక లాపం ఒక శాస్త్రంగా ఈ బాధ్యతను లెక్కలోకి తీసుకోదు. ఒక మనిషి కేవలం తిండి కోసమే కాక తన బాధ్యత మోయడానికి కూడా పని చేస్తాడు. కాదంటే తను తినడానికి తగినంత ఉన్నవాడు ఇక పని చేయడు. ఏ ఆర్థిక వ్యవస్థలో అయినా మానవ జీవనానికి ప్రాథమికమైన కూడు, గుడ్డ, నీడ వంటి కనీస అవసరాలకు ప్రతివారికీ ఏర్పాటు జరగాలి. అలాగే వ్యక్తి సమాజంపట్ల తన బాధ్యత నిర్వర్తించేలా సమాజమే అతనికి సరిగా విద్య గరపాలి. చివరగా, ఎవరైనా వ్యక్తి వ్యాధిపాలయినప్పుడు అతని చికిత్సకు, నిర్వ హణకు సమాజం ఏర్పాట్లు చేయాలి. ఈ కనీస సదుపాయాలను ప్రభుత్వం కల్పించ గలిగిన ప్పుడు అది ధర్మపాలన అవుతుంది. లేకపోతే అది అధర్మపాలన అవుతుంది. రఘువంశ కావ్యంలో దిలీప మహారాజును వర్ణిస్తూ "పోషణ, రక్షణ, విద్యల బాధ్యత వహిస్తూ దిలీపుడు తన ప్రజలకు నిజమైన తండ్రి అయ్యాడు. ఇతరులు జన్మ నివ్వడంలో కేవల నిమిత్తమాత్రులే" అంటాడు కాళిదాసు. ఈదేశానికి భారత్ అనేపేరు రావడానికి కారణమైన భరతుని వర్ణనా ఇలాగే ఉంటుంది. "తన ప్రజలను పోషించి, రక్షించిన వాడు" కనుక అతడు భరతుడు అయ్యాడు. అతని పేరిట భారత్ అయిన ఈ దేశంలో రక్షణ, పోషణలకు హామీ లేకపోతే దేశానికి భారత్ అనే పేరే అర్థరహితం! ■




పరుల సేవలో శరీరాలు శిథిలమైన వారు ధన్యులు. – వివేకానంద

సంస్మరణ


# గురూజీ జీవితం ఆదర్శప్రాయం

**జూన్ 5న రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ రెండవ సర్‌సంఘ్‌చాలక్ శ్రీ గురూజీ పుణ్యతిథి పురస్కరించుకొని జనసందేశ్ పాఠకుల కోసం..**

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ రెండవ సర్‌సంఘ్‌చాలక్ శ్రీ గురూజీ 1906 ఫిబ్రవరి 19న జన్మించారు. వాస్తవానికి ఆయన అసలు పేరు గురూజీ కాదు. ఆయన మీద గౌరవం కొద్దీ బనారస్ హిందూ విశ్వవిద్యాలయంలోని విద్యార్థులు అలా అనేవారు. అదే స్థిరపడి దేశమంతటా ఆయన గురూజీ అన్న పేరుతోనే ప్రసిద్ధిచెందారు. ఆయన పేరు మాధవ్ సదాశివరావ్ గోల్వాల్కర్. ఆయన తండ్రి సదాశివరావ్, తల్లి లక్ష్మీబాయి. వారు నాగపూర్‌లో ఉండేవారు. 1931 ఆగస్టు నుంచి మాధవరావ్ బనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో అధ్యాపకుడిగా ఉండేవారు. ఆ సమయంలోనే ఆయనలో నిద్రాణంగా ఉన్న అనేక ప్రతిభా పాటవాలు బయట పడ్డాయి. పండిట్ మదన మోహన మాలవ్యా ఈ ప్రతిభను గుర్తించారు. విద్యార్థులపట్ల ఆయనకున్న ప్రేమను గుర్తించి ఆయన మీద అభిమానం పెంచుకున్నారు. ఆరెస్సెస్ వ్యవస్థాపకుడైన డాక్టర్ హెగ్డేవార్ పంపిన ఒక విద్యార్థి భయ్యాజీ ద్వారా గురూజీకి ఆరెస్సెస్‌తో సంబంధం ఏర్పడింది. ఆయన ఆ ఆరెస్సెస్ శాఖకు పాలక్ (సం రక్షకుడు) అయ్యారు. గురూజీని సన్నిహితంగా గమనించిన డాక్టర్‌జీ ఆయనతో సంబంధాలు ఏర్పరచుకున్నారు. గురూజీలో ఉన్న ప్రతిభను, మేధాశక్తిని గమనించి ఆయనకు మరిన్ని భాధ్యతలు అప్పగించారు. 1934లో అకోలాలో ఏర్పాటు చేసిన సంఘ్ అధికారుల శిక్షణా కార్యక్రమాన్ని గురూజీ సమర్థంగా నిర్వహించారు. నాగపూర్‌లో గురూజీ జీవితం కొత్త మలుపు తిరిగింది. డాక్టర్‌జీ ఆయన దృష్టికి కార్యసాధకుడిలా, జాతికి అంకితమైన వ్యక్తిగా కనిపించారు. తన శక్తియుక్తులన్నింటినీ సంఘ్ కార్యకలాపాలకే అంకితం చేశారు. దాంతో డాక్టర్‌జీ చింత కూడా తీరింది. గురూజీ స్ఫూర్తిదాయకమైన, భయంలేని, తిరుగులేని నాయకత్వంలో ఆరెస్సెస్ బాగా విస్తరించింది. అనేక పట్టణాలలో సంఘ్ ప్రచారక్ అయిన గురూజీ కాంగ్రెస్, హిందూ మహాసభ, ఆర్య సమాజ్ లేదా ఇతర పార్టీల, వ్యవస్థల నాయకుల దగ్గరికి పరిచయ పత్రాలు తీసుకొని వచ్చే



వారు. ఈ పట్టణాలు, నగరాలలో ఆయన ఆ సంస్థల భవనాల్లోనో, దేవాలయాల్లోనో, లేదా శ్రేయోభిలాషుల దగ్గరో బస చేసేవారు. ఆయన అధ్యాపకుడు కావడంతో విద్యార్థులతో ఉపాధ్యాయులతో సాన్నిహిత్యం ఏర్పరచుకునే వారు. అంతకుముందే ఉన్న హిందూ సంస్థలు ఆరెస్సెస్ శాఖలో విలీనం అయిపోయేవి. స్థానిక శ్రేయోభిలాషులు, సీనియర్ ఆరెస్సెస్ నాయకులతో ఆ శాఖ సమాజంలో ఒక ఆకర్షణ శక్తిగా తయారయ్యేది. శక్తిగల యువకులు, ప్రముఖులు ఆరెస్సెస్ పట్ల ఆకర్షితులయ్యేవారు. దీనికి కుల, మత, వర్గ అడ్డంకులు ఏమీ ఉండేవి కావు. త్వరలో ఆరెస్సెస్ ఆ పట్టణంలో బలమైన వ్యవస్థగా తయారయ్యేది. కార్యకర్తలు ఇతర ప్రాంతాలకు ఆరెస్సెస్ సందేశాన్ని చేరవేసేవారు. ఆరెస్సెస్ దావానలంలా విస్తరిస్తున్న దశలో “నేను ఒక్కో శాఖలో ఒక్క రోజు గడిపినా అన్ని శాఖలకు వెళ్లడానికి నా జీవితకాలం సరిపోదు” అని గురూజీ అనేవారు. 1973 జూన్ 5న సాయంత్రం నాగపూర్‌లో గురూజీ సంఘ్ ప్రార్థనా సమావేశంలో పాల్గొన్న తర్వాత గురూజీ అంతిమ శ్వాస వదిలారు. 33 ఏళ్ల పాటు ఆయన దేశమంతటా తిరిగారు. స్వయంసేవకులకు మార్గదర్శనం చేశారు. ప్రముఖులను, ఉన్నత స్థానాల్లో ఉన్న వారిని, మత నాయకులను, రాజకీయ నాయకులను, ఆలోచనాపరులను, వయసు మళ్లిన వారిని, యువకులను కలుసుకున్నారు. వారికి జీవితంలోని అనేక వ్యవహారాల్లో సలహాలిస్తూ లేఖలు రాసేవారు. గురూజీ పుణ్య తిథి సందర్భంగా ఆయనకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నాం. ■



జూన్ 2న తెలంగాణ అవతరణ దినోత్సవం పురస్కరించుకొని హైదరాబాద్ కోఠిలోని అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించిన రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మణ్

# ఉప ఎన్నికల నుంచి పాఠాలు నేర్చుకుందాం

• సుధా కస్తూరి

సమర్థ నాయకత్వం రానున్న సవాళ్లను ముందస్తుగానే గుర్తించగలుగుతుంది. అంతే కాదు, రానున్న సవాళ్లకు పరిష్కార మార్గాలను కూడా సూచిస్తుంది. బిజెపి జాతీయ అధ్యక్షుడు అమిత్ షా గత ఏడాది కాలంగా 2019 ఎన్నికల నాటికి బిజెపి ఒక్కటీ ఒక వైపు, బిజెపియేతర పక్షాలన్నీ ఇంకొక వైపు ఉండే పరిస్థితులు వస్తాయని కార్యకర్తలందరికీ చెబుతూ వస్తున్నారు. అంతే కాదు ఈ పరిస్థితిని తట్టుకోవాలంటే బిజెపి తన ఓట్ల శాతాన్ని 51 శాతానికి పెంచుకోవాలని ఆయన సలహా ఇస్తూ వస్తున్నారు కూడా.

దాదాపు ఆ పరిస్థితి ఇటీవలి నాలుగు లోకసభ ఎన్నికలు, పది అసెంబ్లీ ఎన్నికల విషయంలో వచ్చింది. బిజెపి ఒక్కటి ఒక వైపు, మిగతా పార్టీలన్నీ దాదాపుగా ఒక వైపు వచ్చాయి. ముఖ్యంగా ఉత్తరప్రదేశ్, మహారాష్ట్రల్లో ప్రత్యర్థులందరూ ఒక గొడుగు కిందకి వచ్చారు. దీంతో నాలుగు లోకసభ స్థానాల్లో బిజెపి ఒకటి, బిజెపి మిత్ర పక్షం ఒకటి గెలుచుకున్నాయి. బిజెపి పాల్ఘర్ లోకసభ స్థానాన్ని మంచి ఆధిక్యతతో గెలుచుకుంది. నాగాలాండ్‌లో బిజెపి మిత్రపక్షం ఎన్‌డీఎఫ్‌పీ గెలుచుకుంది. ఉత్తరప్రదేశ్‌లోని కైరానా సీటును రాష్ట్రీయ లోక్‌దళ్ గెలుచుకుంది. అక్కడ సమాజ్‌వాదీ పార్టీ, బిఎస్‌పీ, కాంగ్రెస్‌లు ఆర్‌ఎల్‌డీకి మద్దతునిచ్చాయి. ఫలితంగా బిజెపి అక్కడ కేవలం 30 వేల ఓట్ల తేడాతో ఓటమి పాలైంది. నిజానికి విపక్ష కూటమి కులతత్వాన్ని, మతతత్వాన్ని రెచ్చగొట్టింది. ఇదే విధంగా భండారా గోండియా స్థానాన్ని మహారాష్ట్రలో నేషనలిస్ట్ కాంగ్రెస్ గెలుచుకుంది. ఇక మహారాష్ట్రలోని పాల్ఘర్ లోక్‌సభ నియోజకవర్గంలో జరిగిన ఎన్నికల్లో బిజెపి శివసేనను భారీ ఓట్ల తేడాతో ఓడించింది. ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ అయిదో స్థానంలో ఉంది. ప్రజలు శివసేన అనుసరిస్తున్న బిజెపి వ్యతిరేక విధానాలను అంగీకరించడం లేదన్నది ఈ ఎన్నికల ఫలితాలు రుజువు చేశాయి.

ఇక పది అసెంబ్లీ స్థానాల్లో బెంగాల్‌లో తృణమూల్, బీహార్‌లో రాష్ట్రీయ జనతాదళ్, యూపీలో సమాజ్‌వాదీ పార్టీ, పంజాబ్‌లో కాంగ్రెస్, మహారాష్ట్రలో ఎన్‌సీపీ, కర్ణాటకలో కాంగ్రెస్ , కేరళలో కమ్యూనిస్టు పార్టీ ఒక్కొక్క స్థానంలో విజయం సాధించాయి. జార్ఖండ్‌లో రెండు స్థానాలకు జరిగిన పోటీలో ఒకటి బిజెపి, ఒకటి దాని మిత్ర పక్షం గెలుచుకున్నాయి. ఉత్తరాఖండ్‌లోని ఏకైక సీటును బిజెపి నిలబెట్టుకుంది. గెలవని ప్రతి చోటా బిజెపి రెండవ స్థానంలోనే ఉంది తప్ప మూడో స్థానానికో నాలుగో స్థానానికో దిగజారలేదు.

> **దేశంలోకి కలగూరగంప రాజకీయాలను తీసుకువచ్చి, అస్థిర పరిస్థితులను సృష్టించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. వీటిని తట్టుకుని నిలబడే శక్తిని బిజెపి సాధించుకోవాలి. బిజెపి కార్యకర్తలు 51 శాతం ఓట్లను సాధించుకునే దిశగా పనులు ప్రారంభించాలి. ఈ దిశగా కార్యకర్తలు నిరంతరం శ్రమించి, పని చేయాల్సిన అవసరం ఉంది.**

నిజానికి విపక్షాలన్నీ బిజెపిని ఎదుర్కొనేందుకు ఒక్క గొడుగు కిందకు వస్తున్నాయన్నది విదితమే. కర్ణాటకలో ఎన్నికల ఫలితాలు వెలువడ్డాక కాంగ్రెస్ కుమారస్వామికి కన్ను గీటడం, ఆ తరువాత ఆయన పట్టాభిషేకానికి బెంగాల్ మమతా దీదీ నుంచి మన పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వరకూ అందరూ హాజరు కావడం ఇందులో భాగమే. మూడు ఎమ్మెల్యే సీట్లు గెలుచుకున్నా పార్టీ పలు స్థానాల్లో అయిదో నంబర్‌కు పడిపోయింది. బెంగాల్ వంటి చోట్ల పార్టీ పరిస్థితి దయనీయంగా ఉంది. కాబట్టి కాంగ్రెస్‌కి ఈ ఎన్నికల వల్ల ఎలాంటి లాభమూ లేదు. ఇదే విధంగా భారీగా నష్టపోయిన రెండో పార్టీ సమాజ్‌వాదీ పార్టీ. పక్కింట్లో బాబు పుడితే తనింట్లో బారసాల జరుపుకొని సంతోషపడే పరిస్థితి ఆ పార్టీది. ఆ పార్టీకి దక్కింది గుండు సున్న.


ఆర్‌ఎల్‌డీ, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ, సమాజ్‌వాదీ పార్టీ, బహుజన సమాజ్ పార్టీ వంటి పార్టీలు ఒక ప్రత్యామ్నాయంగా ఏ మేరకు నిలబడగలవన్నది ఈ ఎన్నికలు నిరూపించాయి. ఆ పార్టీల ప్రభావం కొన్ని ప్రాంతాలకు మాత్రమే పరిమితం. అవి జాతీయ నేతృత్వాన్ని ఇవ్వగలిగే స్థితిలో లేవు.

రానున్న ఏడాది కాలంలో ఈ పార్టీల కూటములలో ఎలాంటి పరిణామాలు సంభవిస్తాయి, ఎంతెంత మంది ప్రధాన మంత్రి అభ్యర్థులుగా తెరమీదకి వస్తారు, ఇప్పుడున్న కూటములు ఇవే రూపంలో కొనసాగుతాయా, విపక్షాల మధ్య సీట్ల సర్దుబాట్లు ఎలా ఉండబోతున్నాయి వంటి అనేక ప్రశ్నలు ఉన్నాయి.

మొత్తం మీద ఈ ఉప ఎన్నికల నుంచి అర్థమయ్యేది ఒక్కటే. బిజెపి దేశ రాజకీయాల కేంద్ర బిందువు. రాజకీయాలు దాని చుట్టూ మాత్రమే తిరుగుతాయి. పార్టీని అధికారంలో ఉండకుండా చేసేందుకు అన్ని పార్టీలు ఒక్కతాటి మీదకు వస్తాయన్నది సుస్పష్టం. కానీ ఈ ప్రక్రియలో మళ్లీ దేశంలోకి కలగూరగంప రాజకీయాలను తీసుకువచ్చి, అస్థిర పరిస్థితులను సృష్టించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. వీటిని తట్టుకుని నిలబడే శక్తిని బిజెపి సాధించుకోవాలి. బిజెపి కార్యకర్తలు 51 శాతం ఓట్లను సాధించుకునే దిశగా పనులు ప్రారంభించాలి. ఈ దిశగా కార్యకర్తలు నిరంతరం శ్రమించి, పని చేయాల్సిన అవసరం ఉంది. ఈ ఎన్నికల నుంచి నేర్చుకోవలసిన పాఠం ఇదే. ■



జీవితమనే యుద్ధరంగంలో ధైర్యంగా పోరాడే సైనికుని శక్తి, స్ఫూర్తి మనకిప్పుడు కావాలి. – స్వామి వివేకానంద




# గిల్గిత్ బల్తిస్తాన్‌పై పాక్ కొత్త పన్నాగం

• కర్రావు

పాకిస్తాన్ మరోసారి తన దుష్టబుద్ధిని బయటపెట్టుకుంది. జమ్మూ కశ్మీర్‌లో అవిభాజ్య అంతర్భాగం, తద్వారా భారత దేశంలో అవిభాజ్య అంతర్భాగమైన పాక్ అక్రమిత గిల్గిత్ బల్తిస్తాన్‌పై పట్టు బిగించేందుకు పాకిస్తాన్ తాజాగా కొత్త ఆదేశాలను జారీ చేసింది. ఈ ఆదేశాల ప్రకారం గిల్గిత్ బల్తిస్తాన్‌పై పాకిస్తాన్ ప్రధానమంత్రికి మరిన్ని అధికారాలు కట్టబెట్టడం జరిగింది. స్థానిక అసెంబ్లీ ఇప్పుడు కేవలం కీలుబొమ్మ. ఇది జమ్మూ కశ్మీర్ వివాదం విషయంలో పాకిస్తాన్ వేస్తున్న మరో పీట ముడి లాంటిది. ఇది పరిస్థితిని మరింత జటిలం చేస్తుంది.

నిజానికి జమ్మూ, కశ్మీర్, లడాఖ్, మీర్పూర్-ముజఫరాబాద్, గిల్గిత్ బల్తిస్తాన్‌లు కలిసి బ్రిటిష్ కాలంలో జమ్మూ కశ్మీర్‌గా ఉండేది. మహారాజా హరిసింగ్ అక్టోబర్ 22, 1947న భారతదేశంలో తన సామ్రాజ్యాన్ని ఒక విలీనపత్రంపై సంతకం చేసి అంతర్భాగం అయిపోయారు. ఈ మేరకు ఈ ప్రాంతమంతా మన దేశంలో భాగమైపోయింది. మన జమ్మూ కశ్మీర్ మ్యాపు ఇదే విషయాన్ని తెలియచేస్తుంది. మన అధికారిక మ్యాప్ ప్రకారం ఇదంతా భారతదేశంలో అంతర్భాగం. కానీ పాక్ ముష్కరుల దాడుల ఫలితంగా, అప్పటి నెహ్రూ ప్రభుత్వ తప్పుడు నిర్ణయాల వల్ల మీర్పూర్ ముజఫరాబాద్, గిల్గిత్ బల్తిస్తాన్‌లు పాకిస్తాన్ కబ్జాలోకి వెళ్లిపోయాయి. కశ్మీర్ వివాదంపై ప్రపంచాన్ని పక్కదోవ పట్టించేందుకు పాకిస్తాన్ మీర్‌పూర్-ముజఫరాబాద్‌ను "ఆజాద్ కశ్మీర్" అని వ్యవహరించడం మొదలుపెట్టింది. కానీ గిల్గిత్ బల్తిస్తాన్‌ను కేవలం "నార్తర్న్ ఏరియాస్" అని వ్యవహరించింది. అంటే భవిష్యత్తులో జమ్మూ కశ్మీర్‌పై వెనకడుగు వేయాల్సి వచ్చినా కేవలం మీర్‌పూర్, ముజఫరాబాద్‌లను ఇచ్చి గిల్గిత్ బల్తిస్తాన్‌లను ఉంచేసుకోవాలన్నదే పాకిస్తానీ కుట్ర.

గిల్గిత్ బల్తిస్తాన్ వ్యూహాత్మక ప్రాధాన్యం ఏమిటో తెలిస్తే అసలు ఈ ప్రాంతాన్ని పాకిస్తాన్ ఎందుకు తన గుప్పెట్లో ఉంచుకోవాలనుకుంటుందో అర్థమవుతుంది. గిల్గిత్ బల్తిస్తాన్‌కి పశ్చిమాన చైనాలోని షింజాంగ్ ప్రాంతం ఉంది. పశ్చిమాన పాకిస్తాన్‌లోని ఖైబర్ ఫఖ్తూన్ ఖ్వా ప్రాంతం ఉంది. ఉత్తరాన అఫ్గనిస్తాన్‌లోని వఖాన్ కారిడార్ ప్రాంతం ఉంది. 30 కిమీ వెడల్పు మాత్రమే ఉన్న ఈ ప్రాంతం దాటితే మధ్య ఆసియాలోని తాజికిస్తాన్ ఉంది. కాబట్టి ఈ ఎత్తైన భూభాగంపై అధికారం ఉన్న ప్రభుత్వానికి ఈ మొత్తం ప్రాంతంపై పట్టు లభిస్తుంది. వ్యూహాత్మకంగా ఈ ప్రాంతం అత్యంత కీలకమైంది. చైనా నుంచి పాకిస్తాన్‌కి కారకోరం రహదారి ఈ ప్రాంతం గుండానే వెళ్తుంది. ఇప్పుడు చైనా పాకిస్తాన్ ఎకనామిక్ కారిడార్ (సీపీఈసీ) కూడా గిల్గిత్ మీదుగానే వెళ్తుంది. ఇదే కాక పాకిస్తాన్‌కు సరఫరా అయ్యే నీరు మొత్తం గిల్గిత్ బల్తిస్తాన్ నుంచే వస్తుంది. ఈ ప్రాంతం పోతే పాకిస్తాన్ గొంతు పిడచకట్టుకుపోవాల్సిందే. బంగారం, ఖనిజాలు, లవణాల వంటి విలువైన వస్తువులు గిల్గిత్ బల్తిస్తాన్‌లో పుష్కలంగా ఉన్నాయి. గిల్గిత్ బల్తిస్తాన్‌లు ఎత్తైన ప్రదేశాలు కావడంతో వాటి నుంచి భారత్‌పై, ముఖ్యంగా కశ్మీర్ లోయ, కార్గిల్, లేహ్, లడాఖ్, సియాచిన్‌లపై పాక్ దృష్టి సారించగలుగుతుంది. కాబట్టే పాకిస్తాన్‌కు ఈ ప్రాంతం చాలా కీలకం.

పాకిస్తాన్ 1948లోనే గిల్గిత్ బాల్తిస్తాన్‌ను మిగతా ఆక్రమిత కశ్మీర్ నుంచి వేరు చేసింది. 1963 యుద్ధం తరువాత గిల్గిత్ బల్తిస్తాన్‌లోని 5000 చకిమీ ఉన్న షక్స్‌గామ్ లోయను చైనాకు ధారాదత్తం చేసింది. అయితే ఈ ఒప్పందంలో చైనా అత్యంత స్పష్టంగా ఇది భారత-పాక్‌ల మధ్య వివాదిత ప్రాంతమని, దీని సమస్య పరిష్కారం అయిన తరువాత, ఇది ఎవరి అధీనంలో ఉంటే వారితో తిరిగి ఒప్పందం చేసుకుంటామని పేర్కొంది. పాకిస్తాన్ 1970వ దశకంలో జమ్మూ కశ్మీర్ స్టేట్ సబ్జెక్ట్ రూల్‌ను తొలగించి, పాకిస్తాన్ ప్రజలు గిల్గిత్ బల్తిస్తాన్‌లలో స్థిర నివాసం చేసుకునేందుకు వీలు కల్పించింది. దీంతో స్థానిక షియా గిల్గిటీ, బల్తీ, భోటీ, షీనా వంటి సమూహాలు పలు చోట్ల మైనారిటీలుగా మారిపోయాయి. ఈ ప్రాంతంపై పాకిస్తాన్ వలస పాలన సాగిస్తోంది. కనీస విద్యా వైద్య వసతులు లేకుండా అత్యంత దీన పరిస్థితిలో గిల్గిత్ బల్తిస్తాన్‌లు బతుకు సాగిస్తున్నాయి. 2009లో పాక్ ప్రభుత్వం నార్తర్న్ ఏరియాస్ పేరును గిల్గిత్ బల్తిస్తాన్‌గా మార్చేసింది. అప్పట్లో మన్మోహన్ సింగ్ ప్రభుత్వం దీనిపై మొక్కుబడి వ్యతిరేకత వ్యక్తం చేసి ఊరుకుంది. ఒక ప్రకటనతో సరిపెట్టుకుంది.

ఈ ఏడాది మే 21న పాకిస్తాన్ మరొక అడుగు ముందుకు వెళ్లి కొత్త ఆదేశాలు జారీ చేసి గిల్గిత్ బల్తిస్తాన్ అసెంబ్లీ ప్రభావాన్ని, పరిధిని, అధికారాలను పరిమితం చేసి, దానిపై ప్రధాన మంత్రికి చాలా హక్కులను కల్పించింది. ఇది స్పష్టంగా గిల్గిత్ బల్తిస్తాన్‌పై తన కబ్జాను మరింత సుదృఢం చేసుకునే కుట్ర మాత్రమే. సహజంగానే గిల్గిత్ బల్తిస్తాన్ ప్రజలు పెద్ద ఎత్తున నిరసనలు తెలిపారు. బంద్‌లు పాటించారు. అసెంబ్లీలో ఆదేశ పత్రాలను చించేశారు. పాక్ ప్రధానమంత్రికి చెప్పులు చూపించారు. భారత ప్రభుత్వం కూడా పాక్ రాయబారిని పిలిపించి, గిల్గిత్ బల్తిస్తాన్ భారత్ అవిభాజ్య అంతర్భాగమని, దీనిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తే ఊరుకునేది లేదని నిర్మొహమాటంగా చెప్పింది. చైనా బెల్ట్ రోడ్ ఇనీషియేటివ్‌ను కూడా భారత్ ఈ కారణంతోనే వ్యతిరేకిస్తోంది. అక్రమంగా పాకిస్తాన్ కబ్జాలో ఉన్న తన భూభాగం నుంచి ఈ రహదారులు వెళ్తున్నందునే భారత్ ఓబీఓఆర్‌ను బహిష్కరించింది.

ప్రస్తుతం పాక్ ప్రధాని తీసుకొచ్చిన గిల్గిత్ బల్తిస్తాన్ ఆదేశాల ప్రకారం ఇప్పటి వరకూ కనీసం పేరుకైనా ఉన్న గిల్గిత్ బల్తిస్తాన్ ప్రత్యేక ప్రతిపత్తి అంతరించిపోతుంది. పాక్ రాజ్యాం

గం ప్రకారం పాకిస్తాన్‌లో నాలుగు రాష్ట్రాలే ఉన్నాయి. అవి పంజాబ్, సింధ్, బలూచిస్తాన్, ఖైబర్ ఫఖ్తూన్ ఖ్వా. గిల్గిత్ బల్తిస్తాన్‌ను వేరే భౌగోళిక యూనిట్‌గా పాకిస్తాన్ చూపిస్తోంది. అదే విధంగా పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను కూడా అధికారికంగా పాకిస్తాన్ అంతర్భాగంగా పరిగణించరు. కానీ తాజా చట్టం ద్వారా గిల్గిత్ బల్తిస్తాన్‌పై పాకిస్తాన్ అధికారాలు మరింత పెరుగుతాయి. దీనిని భారత్ గట్టిగా వ్యతిరేకిస్తోంది.

ఈ మొత్తం ప్రకరణంలో పాకిస్తాన్‌కు అతిపెద్ద షాక్ చైనా జారీ చేసిన ప్రకటన! చైనా ఈ తాజా ఆదేశాలపై స్పందిస్తూ పాకిస్తాన్‌తో 50 బిలియన్ డాలర్ల సీపీఈసీ ఒప్పందం ఉన్నప్పటికీ గిల్గిత్ బల్తిస్తాన్ వివాదిత ప్రాంతంగానే తాము పరిగణిస్తామని, ఈ విషయంపై భారత పాకిస్తాన్‌లు ద్వైపాక్షిక చర్యల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాల్సిందేనని చైనా ప్రకటించడం పాకిస్తాన్‌కి మింగుడు పడటం లేదు. అంతే కాదు పాక్ నిర్ణయానికి అంతర్జాతీయంగా పెద్దగా మద్దతు రాలేదు. ఇది కూడా పాకిస్తాన్‌కు షాకిచ్చింది. భారత్ సఫల విదేశాంగ విధానం వల్లే ఇది సాధ్యమైంది. చైనా అధినేత షీ జిన్‌పింగ్‌తో ప్రధాని మోదీ ఇటీవల వుహాన్‌లో జరిపిన సదస్సు ఫలితంగానే చైనా ఈ ప్రకటనను చేసింది. పాకిస్తాన్ కుట్రలను బహిర్గతం చేయడమే కాకుండా, పాక్ ప్రభుత్వాన్ని అంతర్జాతీయ వేదికలపై దోషిగా, ఒక పచ్చి భూకబ్జాదారుడిగా నిలబెట్టాల్సిన అవసరం ఉంది. ఈ దిశగానే మన ప్రభుత్వం పావులు కదుపుతోంది. ■



మే 22 మహబూబ్‌నగర్ జిల్లా కోడూరు గ్రామంలో ఉజ్జ్వల గ్యాస్ పంపిణీ చేసిన జిల్లా అధ్యక్షురాలు పద్మజా రెడ్డి



నల్గొండ జిల్లా దిండి మండల కేంద్రంలో ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు ఉజ్జ్వల గ్యాస్ పంపిణీ చేసిన జాతీయ కార్యవర్గ సభ్యుడు పేరాల శేఖర్ రావు, జిల్లా అధ్యక్షుడు నూకల నర్సింహా రెడ్డి




జనగామ జిల్లా తరిగొప్పుల మండలం భోజ్యాతండాలో ఉజ్వల గ్యాస్ పంపిణీ చేసిన జిల్లా అధ్యక్షుడు కెవిఎల్ఎన్ రెడ్డి




నల్గొండ జిల్లా కాజీరామారం గ్రామంలో ఉజ్జ్వల గ్యాస్ పంపిణీ చేసిన బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గోలి మధుసూదన్ రెడ్డి




కామారెడ్డి జిల్లా, కొనాపూర్ గ్రామంలో ఉజ్జ్వల గ్యాస్ పంపిణీ చేసిన బిజెపి బాన్సువాడ నాయకులు సింగీతం సంగారెడ్డి తదితరులు



స్వచ్ఛ భారత్‌లో భాగంగా కూకట్‌పల్లి నియోజకవర్గంలో రోడ్లు ఊడ్చిన జిల్లా అధ్యక్షుడు మాధవరం కాంతారావు, జయశ్రీ తదితరులు



ఎక్కువగా పనిచేయడం, తక్కువగా తినడం, మితంగా మాట్లాడ్డం మంచివారి లక్షణాలు. – జగన్నాథ పండితుడు



Mann Ki Baat




# ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గిద్దాం!

**మే 27న ఆకాశవాణిలో ప్రసారమైన 'మన్ కీ బాత్' (మనసులో మాట)లో దేశ ప్రజలనుద్దేశించి ప్రధాన మంత్రి చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు..**

☞ రెండు నెలల క్రితం నేను ఫిట్ ఇండియా గురించి చెప్పినప్పుడు ఇంత స్పందన వస్తుందని ఆశించలేదు. ప్రతి ప్రాంతం నుంచి ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలు దీనికి మద్దతునిస్తారని అనుకోలేదు. ఫిట్ ఇండియా గురించి నేను మాట్లాడుతున్నప్పుడు, నేను నమ్మేదేమిటంటే మనం ఎంత ఎక్కువగా ఆడితే, దేశం కూడా అంతే ఎక్కువగా ఆడుతుంది. సామాజిక మాధ్యమాల్లో ప్రజలు ఫిట్‌నెస్ సవాళ్ల వీడియోలు పంచుకుంటున్నారు. వాటిల్లో ఒకరినొకరు ట్యాగ్ చేసుకుని మరీ సవాలు చేసుకుంటున్నారు. ఈ ఫిట్ ఇండియా ప్రచారంలో అందరూ భాగస్వాములవుతున్నారు. సినిమా రంగానికి చెందినవారైనా, క్రీడారంగానికి చెందినవారైనా, లేదా దేశంలోని ప్రముఖులు, సైన్యంలోని జవానులు, పాఠశాల ఉపాధ్యాయులు, నలువైపుల నుండీ కూడా ఒకే పిలుపు వినిపిస్తోంది.. "మనం ఫిట్‌గా ఉంటే దేశం ఫిట్‌గా ఉంటుంది" అని. భారతీయ క్రికెట్ టీం కెప్టెన్ విరాట్ కోహ్లీ నన్ను కూడా సవాలు చేసాడు. ఆ సవాలుని స్వీకరించాను. ఇది చాలా మంచి విషయం అని నేను నమ్ముతున్నాను.

☞ జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవ సంబరాలను అధికారికంగా భారత్ నిర్వహించనుంది. ఇది దేశం సాధించిన కీలకమైన విజయం. వాతావరణ మార్పు దుష్ప్రభావాన్ని తగ్గించే దిశలో ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న ప్రయత్నాలలో మనదేశానికి ప్రాముఖ్యత పెరుగుతోందన్న సంగతి ఈ నిర్వహణ వల్ల అందరికీ తెలుస్తుంది. అందుకు ఈ నేతృత్వం ఒక పరిచయంగా నిలుస్తుంది. ప్లాస్టిక్ కాలుష్యాన్ని అడ్డుకోవడం అనేది ఈసారి ఇతివృత్తం. ఈ ఇతివృత్తం తాలూకూ భావాన్ని దృష్టిలో ఉంచుకుని మనందరమూ కూడా పాలిథిన్, లో గ్రేడ్ పాలిథిన్‌లను ఉపయోగించకుండా ఉంటామని గట్టిగా నిశ్చయించుకోవాలి. ప్రకృతిపై, వన్య ప్రాణులపై, ఆరోగ్యంపై పడుతున్న ప్లాస్టిక్ కాలుష్యపు ప్రతికూల ప్రభావాన్ని తగ్గించడానికి ప్రయత్నించాలి. ప్రపంచ పర్యావరణ దినోత్సవం తాలూకూ వెబ్‌సైట్‌కు వెళ్ళి, అక్కడ పొందుపరిచిన ఎన్నో ఆసక్తికరమైన సలహాలను చూసి, తెలుసుకుని, వాటిని మీ రోజువారీ జీవితాలలో భాగంగా చేసుకోవడానికి ప్రయత్నించండి. భయంకరమైన వేసవిలో వరదలు వస్తాయి, వర్షం ఎడతెరిపి లేకుండా కురుస్తుంది. వాతావరణం భరించలేనంత చల్లగా మారిపోతుంది. అప్పుడు ప్రతి ఒక్కరూ అనుభవజ్ఞులు లాగ భూతాపం, వాతావరణ మార్పుల గురించి మాట్లాడతారు. కానీ మాటల వల్ల సమస్యలు తీరతాయా? ప్రకృతి పట్ల సున్నితంగా వ్యవహరించడం, ప్రకృతిని రక్షించడం మన సహజ స్వభావంగా ఉండాలి. మన సంస్కారంలో ఉండాలి.

☞ ప్రపంచం మొత్తం జూన్ 21ని గుర్తుంచుకుంటుంది. యావత్ ప్రపంచం జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకొంటుంది. ఇది అందరి ఆమోదాన్నీ పొందింది. ప్రజలు కొన్ని నెలల ముందు నుండే తయారవ్వడం మొదలు పెడుతున్నారు. యావత్ ప్రపంచం జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకోవడానికి పూర్తిగా సన్నాహాలు చేసుకుంటోందని నాకు వార్తలు వచ్చాయి. "ఐక్యత కోసం యోగా", "సామరస్య సమాజం" అనే సందేశాలను ప్రపంచం పంచుకొంటోంది. సంస్కృత మహా కవి భర్తృహరి ఎన్నో యుగాలకు పనికొచ్చే ఒక మాట చెప్పారు. దానికి సరళమైన అర్థం ఏమిటంటే "పరిమితంగా యోగాభ్యాసం చేయడం వల్ల మంచి గుణాలు, సత్సంబంధాలు, స్నేహితులుగా మారిపోతాయి. యోగా చేయడం వల్ల అది తండ్రిలా మనల్ని రక్షించే సాహసం చేస్తుంది. తల్లికి బిడ్డల పట్ల ఉండే క్షమా భావాన్ని పుట్టిస్తుంది. మానసిక ప్రశాంతత మన స్నేహితుడిలా మారిపోతుంది. భర్తృహరి చెప్పినట్లుగా నియమంగా యోగా చెయ్యడం వల్ల సత్యం మన సంతానంగా, దయ సోదరిగా, స్వీయ నియంత్రణ మన సోదరుడిగా, భూమి మన పరుపుగా, జ్ఞానం మన ఆకలిని పోగొట్టేదిగా తయారవుతాయి. ఈ గుణాలన్నీ ఒక్కరిలో ముడిపడి ఉన్నప్పుడు యోగి అన్ని రకాల భయాలపై విజయాన్ని సంపాదించుకుంటాడు. మన వారసత్వమైన యోగాని ముందుకు నడిపించవలసిందిగా మరోసారి నేను దేశ ప్రజలందరినీ కోరుతున్నాను. తద్వారా ఆరోగ్యకరమైన, ఆనందభరితమైన, సద్భావపరమైన దేశాన్ని నిర్మిద్దాం.

**–జనసందేశ్ ప్రతినిధి**




# అవినీతి, అసమర్థత ఇక చరిత్రే



అరుణ్ జైట్లీ
కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి

పదేళ్ల యూపీఏ పరిపాలన స్వాతంత్ర్యానంతరం అత్యంత అవినీతికర ప్రభుత్వం అనడంలో ఎలాంటి సందేహం లేదు. నరేంద్ర మోదీ పారదర్శక విధానాలను, వ్యవస్థలను ఏర్పాటు చేయడంతో కుంభ కోణాలు లేని ప్రభుత్వం సాధ్యమైంది. మనం ఎటూ తేల్చుకోలేని దశ నుంచి స్పష్టత, నిర్ణయాలు తీసుకునే దశకు చేరుకున్నాం. దుర్బలమైన అయిదు దేశాల జాబితా నుంచి భారత్ ఆర్థిక రంగం ఉచ్ఛ స్థితికి చేరుకుంది. ప్రపంచంలోనే వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్ వెలిగిపోతోంది. నిరాశా నిస్పృహల తెరలు తొలగిపోయి ఆశ, ఆకాంక్షలు వెల్లివిరుస్తున్నాయి. సుపరిపాలన, మెరుగైన ఆర్థిక విధానాలు ఉత్తమ రాజకీయాలకు తోడయ్యాయి. దీంతో బిజెపి పూర్తి విశ్వాసంతో ముందుకు సాగుతోంది. భౌగోళిక వ్యాప్తి పెరిగింది. సామాజిక పునాది పటిష్ట మైంది. గెలిచే అవకాశాలు ఇబ్బడిముబ్బడిగా పెరిగాయి.

అధికారంలో ఉంటే దక్కే ప్రయోజనాలు లేనందువల్ల కాంగ్రెస్ నిరాశలో కూరుకుపోయింది. ఒకప్పుడు దేశమంతటా ఆధిపత్యంలో ఉన్న కాంగ్రెస్ కొద్ది ప్రాంతాలకు పరిమితమైంది. ఇలాంటి పార్టీలు అధికారం సంపాదించగలవని ఆశించలేవు. బలహీనమైన కాంగ్రెస్ కేవలం ప్రాంతీయ పార్టీలకు మద్దతిచ్చే స్థితికి దిగజారిందని ఆయా పార్టీలు భావిస్తున్నాయి. దీనికి కర్ణాటక వ్యవహారమే ఉదాహరణ. కొన్ని ప్రాంతాలకే పరిమితమైన ప్రాంతీయ పార్టీ ముఖ్యమంత్రి పదవిని కైవసం చేసుకోగలిగింది. విధిలేక కాంగ్రెస్ లొంగిపోక తప్పలేదు. కాంగ్రెస్ బేరమాడే శక్తి కూడా కోల్పోయింది.

## కుంభకోణాలు లేని పరిపాలన

ప్రధాని మోదీ విచక్షణాధికారాలకు అవకాశం లేని వ్యవస్థలను ఏర్పాటు చేశారు. సందిగ్ధత అధికార దుర్వినియోగానికి దారి తీస్తుంది. ఇంతకుముందు కాంట్రాక్టులు, సహజవనరులు, స్పెక్ట్రం మొదలైనవి విచక్షణాధికారాల ఆధారంగా కేటాయించే వారు. ఇప్పుడు మార్కెట్ పరిస్థితికి అనుగుణంగా కేటాయిస్తున్నారు. చట్టాలు మార్చారు. వ్యాపార సంస్థల అధిపతులు గతంలోలా సౌత్ బ్లాక్, నార్త్ బ్లాక్ లేదా ఉద్యోగ భవన్ చుట్టూ తిరగడం లేదు. పర్యావరణ అనుమతులకు సంబంధించిన ఫైళ్లు పేరుకుపోవడం లేదు.

భారత సమాజం పన్ను ఎగవేసే స్థితి నుంచి పన్ను చెల్లించే దశకు చేరింది. వస్తు సేవల పన్ను, పెద్ద నోట్ల రద్దు, కచ్చితంగా పన్ను చెల్లించడం మొదలైనవన్నీ నల్లధనానికి వ్యతిరేకమైనవే. దివాలా నియమావళి రుణాలు ఇచ్చే వారికి తీసుకునే వారికి మధ్య సంబంధాలను సమూలంగా మార్చేసింది. అప్పులిచ్చే వారు తీసుకున్నవారి వెంట పడక్కర్లేదు. అప్పు చెల్లించకపోతే చట్టబద్ధంగా బయటకు వెళ్లాల్సిందే.

## సామాజిక రంగానికి ప్రాధాన్యత

చరిత్రలో తొలిసారి పేదలు బ్యాంకు ఖాతాలు తెరవగలిగారు. ముద్రా యోజనతో బలహీనులకు రుణాలు అందుతున్నాయి. ఈ పథకం వల్ల మహిళలు, ఎస్సీలు, ఎస్టీలు, బలహీన వర్గాలవారు ఎక్కువ ప్రయోజనం పొందారు. గ్రామీణ రోడ్ల నిర్మాణం విజయ వంతమవుతోంది. ప్రతి గ్రామానికి రోడ్డు, విద్యుత్ సరఫరా, గృహ వసతి, మరుగుదొడ్లు, అన్ని ఇళ్లకు గ్యాస్ సరఫరా వల్ల గ్రామీణ జీవితం మారుతోంది. పంట బీమా, రైతుల పెట్టుబడికన్నా 50 శాతం అధిక గిట్టుబాటు ధర వల్ల రైతులు దీనావస్థ నుంచి బయట పడ్తున్నారు. యూపీఏ ప్రభుత్వం గ్రామీణ ఉపాధి పథకానికి కేటాయించింది రూ. 40,000 కోట్లు అయినా ఖర్చు పెట్టింది రూ. 29,000 కోట్లే. ఎన్డీఏ పాలనలో ఈ పథకానికి కేటాయింపు రెట్టింపు అయింది. ఆహార భద్రత కార్యక్రమం కింద మోదీ ప్రభుత్వం రూ. 1,70,000 కోట్లు కేటాయించింది. సమాజంలోని అట్టడుగున ఉన్న 40 శాతం కుటుంబాలకు వైద్య చికిత్స కోసం రూ. 5లక్షల బీమా అందించేందుకు ప్రభుత్వ పథకం రూపొందింది.




అమెరికా డల్లాస్‌లోని ఓవర్సీస్ ఫ్రెండ్స్ ఆఫ్ బిజెపి ఏర్పాటు చేసిన సమావేశంలో శాసనమండలి పక్షనేత ఎన్.రాంచందర్ రావు, అధికార ప్రతినిధులు కృష్ణ సాగర్ రావు, రాకేష్ రెడ్డి



ఈ భూమ్మీద జన్మచేత ఎవరూ అధికులు కారు. బహిరింద్రియ నిగ్రహం కలవారే ఇతరులకన్నా అధికులు, ఉత్తములు. – శ్రీ జ్యోతిరావు పూలే

# గణనీయంగా పెరిగిన గృహ నిర్మాణ అనుమతులు

2014లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం 45.86 లక్షల ఇండ్ల నిర్మాణానికి అనుమతి మంజూరు చేసింది. యూపీఏ ప్రభుత్వం పదేళ్ల కాలంలో ఇచ్చిన అనుమతుల కన్నా ఇది 240 శాతం ఎక్కువ. జవహర్‌లాల్ నెహ్రూ నేషనల్ అర్బన్ రిన్యూవల్ మిషన్ (జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎం.), రాజీవ్ ఆవాస్ యోజన పథకాల కింద రెండు విడతల యూపీఏ ప్రభుత్వ హయాంలో 13.45 లక్షల ఇండ్ల నిర్మాణానికి అనుమతి మంజూరు చేశారు. ఎన్డీఏ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి 45.86 లక్షల ఇండ్ల నిర్మాణానికి అనుమతించినట్టు పట్టణ గృహ నిర్మాణ మంత్రిత్వ శాఖ



తెలియజేసింది. 2022 నాటికి పేదలకోసం ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద 1.2 కోట్ల ఇండ్లు నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. 13.45 లక్షల ఇండ్లు నిర్మించడానికి యూపీఏ ప్రభుత్వం రూ.20,303 కోట్లు కేటాయిస్తే ఎన్డీఏ ప్రభుత్వం 45.86 లక్షల నిర్మాణానికి రూ.70,716 కోట్లు మంజూరు చేసింది. యూపీఏ హయాంలో 8.04 లక్షల ఇండ్ల నిర్మాణం పూర్తి అయితే ఎన్డీఏ పాలనలో 7.04 లక్షల ఇండ్ల నిర్మాణం పూర్తి అయింది. పట్టణ పేదలకు ఇండ్ల నిర్మాణ కోసం యూపీఏ పదేళ్ల కాలంలో రూ.17,989 కోట్లు విడుదల చేస్తే ఎన్డీఏ నాలుగేళ్ల కాలంలో రూ.25,264 కోట్లు విడుదల చేసింది. ఈ పథకం అద్భుతంగా విజయవంతం అయిందని గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీ తెలియజేశారు. 2022 నాటికి తమ ప్రభుత్వం పట్టణ పేదలందరికీ గృహ వసతి కల్పిస్తుందని ఆయన చెప్పారు.■

### ఆర్థిక నిర్వహణ

యూపీఏ హయాంలో భారత్ ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భాగం కాకుండా పోయింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ జోరందుకున్నప్పుడు ఆ పరిస్థితి ఆసరాగా భారత్ ఆర్థికాభివృద్ధి సాధించినా అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ కుదేలైనప్పుడు యూపీఏ నిర్ణయాత్మకంగా వ్యవహరించ లేకపోయింది. యూపీఏ పాలన చివరి రెండు సంవత్సరాల కాలంలో దేశ ఆర్థికాభివృద్ధి రేటు గణనీయంగా తగ్గింది. యూపీఏ చివరి మూడేళ్ల కాలంలో ద్రవ్యలోటు వరసగా 5.8, 4.8, 4.4 శాతంగా ఉంది. ఈ దుర్బల వారసత్వాన్ని అందిపుచ్చుకున్న ఎన్డీఏ ద్రవ్యలోటును 3.5 శాతానికి పరిమితం చేయగలిగింది. యూపీఏ పాలన చివరి దశలో ద్రవ్యోల్బణం 9 శాతానికి చేరింది. కొన్ని సందర్భాలలో అది రెండంకెలకు పెరిగింది. ఎన్డీఏ ద్రవ్యోల్బణాన్ని 3 నుంచి 4 శాతానికి పరిమితం చేయగలిగింది. యూపీఏ ఆఖరి సంవత్సరంలోని పరిస్థితితో పోల్చుకుంటే ఎన్డీఏ హయాంలో మౌలిక సదుపాయాల కల్పనపై ఖర్చు 134 శాతం పెరిగింది. సామాజికరంగంలో పెట్టుబడి గణనీయంగా పెరిగింది. రోడ్ల నిర్మాణం 189 శాతం పెరిగింది. రాష్ట్రాలకు ఎన్డీఏ హయాంలో 42 శాతం నిధులు బదిలీ అవుతున్నాయి. యూపీఏ ఆఖరి సంవత్సరంలో రాష్ట్రాలకు బదలాయించిన నిధులు మొత్తం రూ. 5,15,302 కోట్లైతే ఎన్డీఏ హయాంలో ఇది 45 శాతం పెరిగి రూ.12,62,935 కోట్లకు చేరింది. రాష్ట్రాలకు జీఎస్టీలో వాటా కింద అందే మొత్తం అదనం. వ్యవస్థాపరమైన మార్పులు చేయడం వల్ల ఆర్థిక రంగం పటిష్ఠంగా ఉంది.

అయిదో ఏట ప్రవేశిస్తున్న దశలో ఎన్డీఏ ప్రాధాన్యాలు స్పష్టంగా ఉన్నాయి. ఇంతవరకు అమలు చేసిన విధానాలను, కార్యక్రమాలను సంఘటితం చేసుకోవడానికి ప్రయత్నం చేస్తాం. ప్రధానమంత్రి జనాదరణ ఉన్న వాడు. నిజాయితీకి, కష్టపడి పని చేయడానికి పేరుపడ్డ వ్యక్తి. ఆయన విధానాలు స్పష్టంగా ఉంటాయి. దేశ ప్రయోజనాల కోసం సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటారు.

గత కొద్ది రోజులుగా మోదీ ప్రత్యామ్నాయం గురించి చర్చ జరుగుతోంది. పొంతన కుదరని కొన్ని రాజకీయ పార్టీలు సమైక్యం కావడానికి ప్రయత్నిస్తున్నాయి. ఆ పార్టీలలో కొందరు నాయకులు నిగ్రహం లేని వారు. మరికొందరు ఇష్టానుసారం సిద్ధాంతాలను మార్చేస్తుంటారు. ఇప్పుడు ఐక్యతా యత్నాలు చేస్తున్న తృణమూల్, డీఎంకే, టీడీపీ, బీఎస్పీతో ఏదో ఒక దశలో ఎన్డీఏ కలిసి పని చేసింది. ఈ పార్టీలు మొదట జాతి ప్రయోజనాల కోసం ఎన్డీఏను సమర్థిస్తున్నామని చెప్పి ఇప్పుడు మాట మార్చి సెక్యులరిజం కోసం వ్యతిరేకిస్తున్నామని చెప్తున్నాయి. వీటి సిద్ధాంతం ఏదైనా మారే స్వభావం ఉన్నది. ఈ పార్టీల రాజకీయాలు సుస్థిరంగా ఉండవు. ఈ పార్టీల నాయకులు కొందరు శిక్షలకు గురయ్యారు. మరికొందరు తీవ్ర అవినీతి ఆరోపణలు ఎదుర్కుంటున్నారు. ఈ నాయకుల బలం కొన్ని జిల్లాలకే పరిమితం. భారత్ లాంటి సువిశాల దేశాన్ని సంకీర్ణ ప్రభుత్వాల ద్వారా పరిపాలించడం సాధ్యమే కాని వీటి కేంద్రకం పటిష్ఠంగా ఉండాలి. తమ సిద్ధాంతం ఏమిటో స్పష్టంగా ఉండాలి. నిజాయితీగా పాలించగలగాలి. ఫెడరల్ ఫ్రంట్ అన్న ఆలోచన ఇదివరకే విఫలమింది. చంద్రశేఖర్, చరణ్ సింగ్, 1996–98 మధ్య యునైటెడ్ ఫ్రంట్ రూపంలో ఫెడరల్ ఫ్రంట్ ప్రయత్నాలు జరిగాయి. ఆకాంక్షలు కలిగి క్రియాశీలమైన ప్రజాస్వామ్య వ్యవస్థల్లో అరాచకానికి తావు ఉండదు. ఈ ఏడాది రాజకీయ ఎజెండా మోదీకి, అరాచక కూటమికి మధ్యే ఉంటుంది. 2014 ఎన్నికల ఫలితాలనుబట్టి చూస్తే కూడికలు తీసివేతలకన్నా పటిష్ఠమైన పాలననే దేశవాసులు ఎంచుకుంటారని స్పష్టం అవుతోంది.■

జనవాణి

# బెంగాల్‌లో ప్రజాస్వామ్యం ఖూనీ

• అభినవ్

బెంగాల్‌లో పంచాయతీ ఎన్నికల ప్రకటన వెలువడినప్పటి నుంచి అధికారపక్షం తృణమూల్ కాంగ్రెస్ ప్రతిపక్ష రహిత పంచాయతీలు అని నినదించింది. ఆ పార్టీ కార్యకర్తలు (గూండాలు) తమ నాయకులను సంతృప్తి పరచడానికి అన్ని ప్రయత్నాలూ చేశారు. ప్రతిపక్ష కార్యకర్తలను చిత్రహింసలు పెట్టారు, నాయకులను ఒత్తిడికి గురి చేశారు, గ్రామాల్లో భయోత్పాతం సృష్టించారు. తృణమూల్ నాయకులు పంచాయతీ ఎన్నికలలో డబ్బు సంచులు గుమ్మరించారు. గ్రామీణ ప్రజలు తృణమూల్ నుంచి విముక్తి కోరుకున్నారు. అందుకే సంఘ వ్యతిరేక శక్తులపై నిఘా వేసి ఉంచారు. మరి పిల్లి మెడలో గంట కట్టేది ఎవరు? గ్రామాలలో వామపక్షం ఊసే లేదు. దీంతో బెంగాల్‌లో గట్టి ప్రతిపక్ష పాత్ర పోషిస్తోన్న బిజెపినే ఆ బాధ్యత తీసుకొంది. తృణమూల్ పార్టీని తీవ్రంగా ప్రతిఘటిస్తోంది. దీంతో తృణమూల్ హత్యారాజకీయాలకు దిగింది. ఫలితంగా ఏప్రిల్‌లో ముగ్గురు బిజెపి దళిత కార్యకర్తలు ప్రాణాలు కోల్పోయారు.

ఎంత భయోత్పాతం సృష్టించినా గత 18 నెలల కాలంలో బిజెపి గ్రామీణ ప్రాంతాలలో బలం పుంజుకుంది. కొన్ని ప్రాంతాలలో పోలీసులు, స్థానిక అధికారులు సిగ్గు విడిచి తృణమూల్ గూండాలను సమర్థిస్తున్నారు. పంచాయితీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియను చిందరవందర చేయడానికి, సబ్‌డివిజన్ అధికార్లను బెదరగొట్టడానికి, ప్రతిపక్షాల మద్దతుదార్ల ఇళ్లను లూటీ చేయడానికి, చివరకు గ్రామాలలో మహిళల మీద అత్యాచారాలు చేయడానికి పోలీసులు తృణమూల్ గూండాలకు మద్దతిచ్చారు. కాని అదే పోలీసులు బిజెపి, ఇతర ప్రతిపక్ష కార్యకర్తలపై వెంటనే చర్యలు తీసుకున్నారు.

అనేక జిల్లాలలో తృణమూల్ గూండాలు పోలింగ్ కేంద్రాలను స్వాధీనం చేసుకున్నారు. ప్రతిపక్షాల వారు, గ్రామస్తులు ప్రతిఘటిస్తే తృణమూల్ గూండాలు విరుచుకుపడ్డారు. 24 పరగణాల జిల్లాలోని కకద్వీప్‌లో తృణమూల్ గూండాలు విపక్షానికి చెందిన భార్యాభర్తలను సజీవంగా దహనం చేశారు. 50 ఏళ్ల దేవప్రసాద్ దాస్‌ను, 41 ఏళ్ల ఆయన భార్య ఉషా రాణిని వారి ఇంట్లోనే స్తంభానికి కట్టేసి, గదికి తాళం వేసి ఇంటికి నిప్పంటించారు. కకద్వీప్ దగ్గరలోని బుద్ధఖలి గ్రామంలో పోలింగ్ ప్రారంభం కావడానికి ముందు ఈ సంఘటన జరిగింది. కానీ ఈ ఘటనలో ఎవరినీ అరెస్టు చేయలేదు.

తృణమూల్ తన స్వప్రయోజనాల కోసం మతతత్వవాదులను ప్రోత్సహించింది. ఇస్లామిక్ మతతత్వవాదులను, జిహాదీ శక్తులను కొద్ది సంవత్సరాలుగా తృణమూల్ సమర్థిస్తోంది. వారిని తమ తరఫున పోరాడడానికి వినియోగించుకుంటోంది. అనేక చోట్ల తృణమూల్ కార్యకర్తలు ముస్లింలు ధరించే టోపీలు పెట్టుకుని ముఖానికి గుడ్డలు కట్టుకుని కనిపించారు.

**ఈ శతాబ్దం మొదటి దశాబ్దంలో ప్రజలు వామపక్ష దురాగతాలతో విసిగిపోయారు. మేధావులు, పౌర సమాజం బెంగాల్‌లో పరివర్తనం కావాలని నినదించింది. అప్పుడు బెంగాల్ ప్రజలకు ఉన్న ప్రత్యామ్నాయం తృణమూల్ ఒక్కటే. 2011లో ఆ పార్టీ అధికారంలోకి వచ్చింది. దశాబ్దం తర్వాత చూస్తే తృణమూల్‌కు సీపీఎంకు తేడా కనిపించడం లేదు.**

24 పరగణాల జిల్లాలో అరబుల్ మండల్ తృణమూల్ మతతత్వ శక్తులకు ప్రతీక. అరబుల్ 2005లో రాజకీయ కార్యకర్తలను విచ్చలవిడిగా ఊచకోత కోసాడు. ఆయన డెన్‌లో ఎన్నికలకు ముందు పోలీసులు వందలాది బాంబులను కనిపెట్టాయి. పోలీసులు అతడిని అరెస్టు చేయాల్సి వచ్చింది. అయినా హింసాత్మక సంఘటనలు ఆగలేదు. ఆయన అనుచరులు పోలింగ్ రోజున విధ్వంసం సృష్టించారు. ఎంతజుల్ ముల్లా అనే ప్రతిపక్ష అభ్యర్థిని అపహరించారు. ఆయన తీవ్ర గాయాలతో కనిపించారు. అరబుల్ అనుచరులు పత్రికా ఫొటో గ్రాఫర్ల కెమెరాలు లాకున్నారు. జర్నలిస్టులను చితక బాదారు.

సరైన భద్రతా ఏర్పాట్లు చేయాలని కేంద్ర ఎన్నికల కమిషన్ ఇచ్చిన సూచనను రాష్ట్ర ఎన్నికల కమిషన్ విస్మరించింది. ఓటర్లకు, రాజకీయ పార్టీలకు రక్షణ కల్పిస్తామని ప్రగల్బాలు మాత్రం పలికింది. వాస్తవానికి స్వేచ్ఛగా, న్యాయంగా ఎన్నికలు నిర్వహించడంలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ విఫలమైంది. ఎన్నికల విధుల్లో ఉన్న రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు పీడకలలే మిగిల్చింది. ప్రభుత్వాధికార్ల నుంచి తృణమూల్ గూండాలు నామినేషన్ పత్రాలు లాక్కున్నారు. అమానవీయ చిత్రహింసలకు, కిరాతకమైన అఘాయిత్యాలకు వారు సాక్షిగా నిలిచారు.

పోలింగ్ కేంద్రాన్ని స్వాధీనం చేసుకుంటుండగా గ్రామస్థులు సంజిత్ ప్రమాణిక్‌ను పట్టుకున్నారు. “నా కొడుక్కు ఉద్యోగమిస్తామన్నారు” అని అతని తండ్రి రంజిత్ ప్రామాణిక్ చెప్పారు. సంజిత్ ఉన్నత విద్యావంతుడు. అతడు బబ్లాసర్దార్‌పురాలో పోలింగ్ కేంద్రాన్ని స్వాధీనం చేసుకున్న తృణమూల్ గూండాలతో ఉన్నాడు. సర్దార్ పురా గ్రామానికి తృణమూల్ వారు కార్లు, మోటార్ సైకిళ్ల మీద వచ్చారు. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో విల్లంబులు చేతబూని పోలింగ్ కేంద్రాన్ని స్వాధీనం చేసుకున్న వారిని తరిమికొట్టారు. అనేక మంది గూండాలు తప్పించుకున్నా నలుగురిని గ్రామస్థులు పట్టుకోగలిగారు.

ఈ శతాబ్దం మొదటి దశాబ్దంలో ప్రజలు వామపక్ష దురాగతాలతో విసిగిపోయారు. మేధావులు, పౌర సమాజం బెంగాల్‌లో పరివర్తనం కావాలని నినదించింది. అప్పుడు బెంగాల్ ప్రజలకు ఉన్న ప్రత్యామ్నాయం తృణమూల్ ఒక్కటే. 2011లో ఆ పార్టీ అధికారంలోకి వచ్చింది. దశాబ్దం తర్వాత చూస్తే తృణమూల్‌కు సీపీఎంకు తేడా కనిపించడం లేదు. ■



కష్టాలను మరిచిపోవడం, రహస్యాలను దాచిపెట్టడం, అవకాశాలను సద్వినియోగపరచుకోవడం అనే మూడూ నిజంగా కష్టమైనవి. – చిలో

# చేరికలతో బలోపేతమవుతోన్న బిజెపి

రాష్ట్రంలో చేరికలు జోరుగా సాగుతున్నాయి. అధికార టీఆర్ఎస్ సహా కాంగ్రెస్, టీడీపీ నుంచి నేతలు, కార్యకర్తలు బిజెపిలో చేరుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి రోజూ ఏదో ఒకచోట ఈ చేరికలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో జూన్ 3న ఉప్పల్ నియోజకవర్గం నుంచి టీఆర్ఎస్, కాంగ్రెస్, టీడీపీ నేతలు రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మన్, ఉప్పల్ డా॥ ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ సమక్షంలో బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా డా॥ లక్ష్మన్ మాట్లాడుతూ.. అవినీతి, కుటుంబం పార్టీలను దేశవ్యాప్తంగా ప్రజలు తిరస్కరిస్తున్నారని స్పష్టం చేశారు. 2014 తర్వాత 11 రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలను ప్రజలు ఇంటిబాట పట్టించారని, తెలంగాణలోనూ ప్రజలు అవినీతి, కుటుంబ పార్టీ అయిన టీఆర్ఎస్‌ను గద్దెదింపడం తథ్యమని స్పష్టం చేశారు.

దేశవ్యాప్తంగా యువకులు, రైతులు, మహిళలు, కార్మికులు, ఎస్సీలు, ఎస్టీలు, బీసీలతో పాటు మైనారిటీలు బిజెపికి మద్దతు తెలుపుతున్నారన్నారు. ఒకప్పుడు అన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభావం చూపేదని, ఇప్పుడు ఆ పార్టీ రెండు రాష్ట్రాలకే పరిమితమైందని చెప్పారు. పార్లమెంటులోనూ 44 స్థానాలకే కుచించుకుపోయిందన్నారు.

50 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో దేశాన్ని దోచుకున్నారన్నారని, ఢిల్లీలో



రూపాయి విడుదలైతే లబ్ధిదారులకు కేవలం 15 పైసలే చేరుతున్నాయని స్వయంగా దివంగత ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ అనేవారని గుర్తు చేశారు. ఇప్పుడు రూపాయికి రూపాయి లబ్ధిదారుల ఖాతాలో చేరుతుందని, అదే మోదీ ప్రభుత్వం గొప్పతనమని అన్నారు.

కాంగ్రెస్ ముక్త్ భారత్ దిశగా దేశం అడుగులు వేస్తుందన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ సిద్ధాంతాలు పక్కనపెట్టి 38 సీట్లు ఉన్న జేడీ(ఎస్) అభ్యర్థిని దొడ్డిదారిన అధికారంలోకి తీసుకొచ్చారన్నారు. మోదీకి వ్యతిరేకంగా ఓడిపోయిన ముఖ్యమంత్రులు, అవినీతికి పాల్పడిన నాయకులు కర్ణాటకలో ఒకే వేదిక పైకి వచ్చారని ఎద్దేవా చేశారు. మోదీ అవినీతి రహిత పాలనతో ఇబ్బందులకు గురై వారంతా సిద్ధాంతాలు పక్కకు పెట్టి ఒక్కటయ్యారని విమర్శించారు.

తెలంగాణ ప్రభుత్వంలో అవినీతి పెచ్చు మీరిందని కాగ్ రిపోర్ట్ స్పష్టం చేసిందని, మరోవైపు తెలంగాణ రాష్ట్రం అవినీతిలో రెండో స్థానంలో ఉందని ఓ ప్రముఖ సంస్థ సర్వేలో వెల్లడైందని, ఇలాంటి టీఆర్ఎస్ పార్టీని ప్రజలు ఎలా నమ్ముతారని ప్రశ్నించారు. విద్యా సంవత్సరం ప్రారంభమైనప్పటికీ ఇంతవరకు ఉపాధ్యాయుల, అధ్యాపకుల, ఆచార్యుల నియామకాలు జరపక విద్యారంగాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని వాపోయారు. వర్షాలు ప్రారంభమైనప్పటికీ రైతులకు విత్తనాలు సరఫరా చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి కొల్లి మాధవి, ఢిల్లీ కోఆర్డినేటర్ నూనె బాల్‌రాజ్, మీడియా కన్వీనర్ సుధాకర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

–జనసందేశ్ ప్రతినిధి



మే 20న ఆదిలాబాద్ జిల్లా జైనత్ మండలం కరంజి గ్రామానికి చెందిన టీఆర్ఎస్ నేత, మాజీ ఎంపీటీసీ ఏనుగు రతన్‌రెడ్డి డాక్టర్ లక్ష్మన్ సమక్షంలో బిజెపిలో చేరారు. ఆయనతో పాటు పెద్ద ఎత్తున పలువురు కార్యకర్తలు, అనుచరులు పార్టీ కండువా కప్పుకొన్నారు.



మే 21న తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన ధూం–ధాం కళాకారుడు జంగ్ ప్రహ్లాద్, పెద్దయెత్తున కళాకారులు, మలక్‌పేటకు చెందిన ప్రముఖ సంఘ సేవకురాలు భావనా రెడ్డి డా॥ కె.లక్ష్మన్ సమక్షంలో బిజెపిలో చేరారు.

జనవాణి

# టీఆర్ఎస్‌కు 'పంచాయతీ' పరీక్ష

• కృష్ణ చైతన్య

తెలంగాణలో పంచాయతీ ఎన్నికలకు తెరలేవడంతో అధికారపక్ష ఎమ్మెల్యేల్లో ఆందోళన తీవ్రమైంది. రైతుబంధు పథకం కింద ఎకరాకు రూ.4,000 చొప్పున నగదుతో పాటు పట్టాదార్ పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తూ ఉండడంతో ఇప్పటివరకు అధికార పార్టీకి ప్రతికూలంగా ఉన్న గ్రామీణ ప్రాంత ప్రజలు ఇప్పుడు సంతోషంగా ఉన్నారని, తమకే పట్టం కడతారని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు అంచనా వేస్తున్నారు. దాంతో మరో సంవత్సరంలో సాధారణ ఎన్నికలు జరుగనున్న దృష్ట్యా ఈ ఎన్నికలు తమ బలాన్ని పరీక్షించుకోవడంతో పాటు స్థానిక నాయకుల పట్ల ప్రజలలో ఎక్కడెక్కడ అసంతృప్తి వ్యక్తం అవుతుందో కూడా తెలుసుకొనే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. ఈ ఎన్నికల ఫలితాల మీదనే 2019 ఎన్నికల్లో తమకు సీటు దక్కే అవకాశాలు ఆధారపడి ఉన్నాయని ఎమ్మెల్యేలు, ఎంపీలు ఆందోళన చెందుతున్నారు. పార్టీలో 'అసమ్మతి'ని కట్టడి చేసేందుకు ప్రస్తుత ఎమ్మెల్యేలందరికీ సీట్లు దక్కుతాయని స్వయంగా కేసీఆర్ పార్టీ ప్లీనరీలో హామీ ఇచ్చారు. తాను సొంతంగా జరిపించుకున్న సర్వేలలో మొత్తం 119 అసెంబ్లీ సీట్లు ఉండగా 105కు పైగా గెలుచుకుంటామని తేలినట్లు ప్రకటించారు. దాంతో తెలంగాణలో అసలు ప్రతిపక్షమే లేదని, ప్రజలు తన పాలన పట్ల ఎంతో సంతృప్తిగా ఉన్నారని చెప్పుకొనే ప్రయత్నం చేశారు. క్షేత్రస్థాయి పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయని కేసీఆర్‌కు, అధికార పార్టీ నేతలకు తెలుసు. ముఖ్యంగా పలువురు ఎమ్మెల్యేల పట్ల వారి వారి నియోజకవర్గాల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, వారి అవినీతి పార్టీకి చెడ్డపేరు తెస్తున్నాయని ముఖ్యమంత్రికి తెలియనిది కాదు. పలువురు మంత్రులు సైతం అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు.

ఇటువంటి ఆరోపణలకు మీడియాలో తగిన ప్రచారం రాకపోయినా స్థానిక ప్రజలకు తెలియకుండా కట్టడి చేయడం సాధ్యం కాదు. ముఖ్యమంత్రి ఎంతో ప్రతిష్ఠగా పేర్కొంటున్న రెండు పడకల ఇండ్ల కార్యక్రమం ప్రచారానికే పరిమితం అవుతున్నది. అక్కడక్కడా కొన్ని ఇండ్లు కడుతున్నా అవి పూర్తయితే ఇండ్లు అసలు కట్టని గ్రామాలలో వ్యతిరేకతకు దారితీయవచ్చని భయపడుతున్నారు.

రైతు బంధు పథకం పేరుతో అసలు వ్యవసాయం చేయకుండా బినామీ రైతులుగా ఉన్నవారే ఎక్కువగా ప్రయోజనం పొందుతూ ఉండటం, కౌలు రైతులకు వర్తించక పోవడంతో దాదాపు సగం మంది రైతులకు ఈ ప్రయోజనం అందటం లేదు. విదేశాలలో ఉంటూ ఇక్కడ భూములను కౌలుకు ఇచ్చుకున్న వారికి ప్రత్యేకంగా ఆర్థిక సహాయం పంపే ప్రయత్నం చేస్తానని చెబుతున్న ముఖ్యమంత్రి భూములలో వ్యవసాయం చేస్తున్న వారి గురించి పట్టించుకోకపోవడం విమర్శలకు దారితీస్తున్నది.

> **మంత్రులు, ఎమ్మెల్యేల మధ్య, ఎమ్మెల్యేలు, మండల స్థాయి నాయకుల మధ్య సఖ్యత లోపించడం పలుచోట్ల సమస్యగా మారే ప్రమాదం ఉంది. నాలుగేళ్లుగా మంత్రి పదవుల కోసం, మరికొన్ని ప్రాధాన్య పదవుల కోసం ఎదురు చూసిన నాయకులు పంచాయతీ ఎన్నికలలో ఏ మాత్రం క్రియాశీలకంగా పాల్గొంటారన్నది ప్రశ్నార్థకంగా మారింది.**

పంచాయతీ ఎన్నికల దృష్ట్యా ఇప్పటికే నియోజకవర్గాల వారీగా సమీక్షా సమావేశాలు జరుపుతున్నారు. నామినేటెడ్ పోస్ట్‌లను గత సంవత్సరం ఉగాది నాటికి భర్తీ చేస్తానని చెప్పిన కేసీఆర్ సంవత్సరం గడిచినా పట్టించుకోక పోవడంతో క్షేత్రస్థాయి కార్యకర్తలు, నేతలు అసంతృప్తితో ఉన్నారు. అటువంటి వారు పంచాయతీ ఎన్నికలలో ఏమేరకు క్రియాశీలకంగా పాల్గొంటారన్నది ప్రశ్నార్థకంగా మారింది. పైగా ఇతర పార్టీల నుండి వచ్చిన ఎమ్మెల్యేలు, మంత్రులు తమపై పెత్తనం చేస్తున్నారని, తొలినుండి పార్టీలో ఉన్న తమకు విలువలేకుండా పోతుందంటూ వ్యక్తమవుతున్న అసంతృప్తి కూడా పార్టీ నాయకత్వానికి చికాకు కలిగిస్తున్నది.

పరోక్ష పద్ధతిలో ఎన్నికలు జరిపి గెలిచిన వారంతా తమవారే అన్నట్లు చెప్పుకోవాలని తొలుత కేసీఆర్ భావించినా ప్రజలు, ప్రతిపక్షాల నుండి విమర్శలు రావడంతో ప్రత్యక్ష ఎన్నికలకు సిద్ధపడాల్సి వస్తున్నది. మంత్రులు, ఎమ్మెల్యేల మధ్య, ఎమ్మెల్యేలు, మండల స్థాయి నాయకుల మధ్య సఖ్యత లోపించడం పలుచోట్ల సమస్యగా మారే ప్రమాదం ఉంది. నాలుగేళ్లుగా మంత్రి పదవుల కోసం, మరికొన్ని ప్రాధాన్య పదవుల కోసం ఎదురు చూసిన నాయకులు పంచాయతీ ఎన్నికలలో ఏ మాత్రం క్రియాశీలకంగా పాల్గొంటారన్నది ప్రశ్నార్థకంగా మారింది.

నియోజకవర్గాల పెంపు కార్యరూపం దాల్చక పోవడంతో ఇతర పార్టీల నుండి వచ్చిన వారి కారణంగా తమకు సీట్ లభించక పోవచ్చని అసంతృప్తిగా ఉన్న నాయకులు, పార్టీలో చేరిన సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేదని మౌనంగా ఉంటూ వస్తున్న నాయకులు ఇప్పుడు పట్టీపట్టనట్లుగా ఉంటే పంచాయతీ ఎన్నికలలో ప్రతికూలంగా మారొచ్చని పార్టీ నాయకత్వం ఆందోళన చెందుతోంది. మరోవంక, ఈ ఎన్నికల ఫలితాలను చూపి ప్రస్తుతం ఉన్న శాసన సభ్యులలో సగం మందివరకు 2019లో సీట్లు ఎగ్గొట్టే ఎత్తుగడ కేసీఆర్ వేస్తున్నారన్న అనుమానాలు కూడా వారిలో కలుగుతున్నాయి.

పంచాయతీ ఎన్నికలు సాధారణంగా అధికార పక్షానికి అనుకూలంగానే ఉంటాయి. ఇప్పుడు వచ్చిన ఫలితాలే సాధారణ ఎన్నికలలో రావాలని ఉండదు. అయితే ఇప్పుడు గనుక ప్రతికూల ఫలితాలు వస్తే ఇక ఈ ప్రభుత్వం పని అయిపోయిందనే సంకేతం ప్రజల్లోకి బలంగా వెళ్లే ప్రమాదం లేకపోలేదని అధికార పక్షం ఆందోళన చెందుతుంది. ■



ఈ దేశం నాకేం చేసింది అని ప్రశ్నించకు. ఈ దేశానికి నేనేం చేశాను అని ఆలోచించు. – కెన్నెడీ

# అనుమానాస్పదంగా జోనల్ వ్యవస్థ

• ప్రవీణ్

తెలంగాణ రాష్ట్రం ఏర్పడగానే ముందుగా ప్రభుత్వంలో ఉన్న రెండు లక్షల ఖాళీలను భర్తీ చేసి ఉద్యమంలో కీలక పాత్ర వహించిన యువకులు, విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీలు ఇచ్చిన ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు పూర్తయినా ఆ దిశలో చెప్పుకోదగిన పురోగతి సాధించలేక పోతున్నారు. వచ్చే సంవత్సరం జరుగబోయే ఎన్నికల్లో ఇది ప్రధాన అంశం కాగలదన్న భయంతో ఇప్పుడు పలు ఉద్యోగ ప్రకటనలు ఇస్తూ హడావిడి చేస్తున్నారు.

ఉద్యోగ కల్పనపై దృష్టి సారించకుండా ముఖ్యమంత్రి ఆర్భాటంగా కొత్త జోనల్ విధానం ప్రవేశపెట్టారు. ప్రస్తుతం ఉన్న జోనల్ విధానంలో పెను మార్పులు చేస్తూ హడావుడిగా ప్రకటించడంతో న్యాయపరమైన చిక్కులు, సాంకేతిక పరమైన ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఏర్పడింది. జోనల్ విధానంలో మార్పులు తీసుకువచ్చే ముందు అన్ని వర్గాల వారితో, ముఖ్యంగా న్యాయ నిపుణులతో సమగ్రంగా చర్చించి, సంబంధిత వర్గాల నుండి అభిప్రాయాలు సేకరించే ప్రయత్నం చేయలేదు. అంతా గోప్యంగా జరిపించి అకస్మాత్తుగా రాష్ట్ర మంత్రివర్గం అనుమతి పొందటం, వెంటనే స్వయంగా ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్లి కేంద్ర హోం మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కలసి తమ నిర్ణయం మేరకు కేంద్రం రాష్ట్రపతి ఉత్తరువులో తగు మార్పులు చేయమని కోరడం చూస్తుంటే అంతా ఒక రాజకీయ ఎత్తుగడగా కనిపిస్తున్నది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కూడా ఈ విషయమై కలవాలని ప్రయత్నించినా వీలు కాలేదు.

గతంలోనూ ముందు, వెనుక ఆలోచించకుండా ముస్లింలకు 12 శాతం, షెడ్యూల్డ్ తెగలకు 12 శాతం రిజర్వేషన్లు ప్రకటించి ఆయా పత్రాలను కేంద్రానికి పంపి చేతులు దులుపుకోవడం గమనార్హం. జోనల్ వ్యవస్థలో మార్పులు కూడా చివరికి కేంద్రానికి పంపి చేతులు దులుపుకొనే ప్రయత్నం చేస్తున్నారా అనే అనుమానాలు కలుగుతున్నాయి.

> **ఉద్యోగ కల్పనపై దృష్టి సారించకుండా ముఖ్యమంత్రి ఆర్భాటంగా కొత్త జోనల్ విధానం ప్రవేశపెట్టారు. ప్రస్తుతం ఉన్న జోనల్ విధానంలో పెను మార్పులు చేస్తూ హడావుడిగా ప్రకటించడంతో న్యాయపరమైన చిక్కులు, సాంకేతిక ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఏర్పడింది. అన్ని వర్గాల వారితో, ముఖ్యంగా న్యాయ నిపుణులతో సమగ్రంగా చర్చించి, సంబంధిత వర్గాల నుండి అభిప్రాయాలు సేకరించే ప్రయత్నం చేయలేదు.**

ఈ విషయమై ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్నతీరు అధికార, అనధికార వర్గాలు, ఉద్యోగ సంఘాలకు సైతం విస్మయం కలిగిస్తున్నది. ప్రజల్ని, ముఖ్యంగా నిరుద్యోగులను మోసం చేయడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆడుతున్న మరో నాటకంగా పలువురు భావిస్తున్నారు. ఈ కొత్త జోనల్ విధానానికి రాష్ట్రంలోని 31 జిల్లాలను తలమానికంగా తీసుకుని ఏడు జోన్లు, రెండు మల్టీ జోన్లుగా విభజించడానికి మంత్రి వర్గం ఆమోదం తెలపడంతోనే అనుమానాలు బలపడుతున్నాయి.

జిల్లాల పునర్విభజనా ప్రహసనంగా మారింది. కేంద్ర ప్రభుత్వం ఇంకా తెలంగాణను 10 జిల్లాల రాష్ట్రంగానే పరిగణిస్తోంది. నిధుల విడుదల విషయంలోనూ ఇదే పద్ధతిని పాటిస్తూవస్తోంది. ఇప్పుడు రాష్ట్రాన్ని 31 జిల్లాలుగా పరిగణిస్తూ జోనల్ వ్యవస్థలో మార్పులకు ఆమోదం తెలిపినా కేంద్రం దానికి స్పందించే అవకాశం ఉండదు. అసలు కొత్త జిల్లాల వ్యవస్థను కేంద్రం గుర్తించనప్పుడు జోనల్ వ్యవస్థలో మార్పులకు ఎలా అంగీకరిస్తుందనే ప్రశ్న తలెత్తుతుంది. కేవలం ప్రజలను, నిరుద్యోగులను మభ్యపెట్టడానికి మాత్రమే కేసీఆర్ ఈ విషయాన్ని లేవనెత్తారని విమర్శలు చెలరేగుతున్నాయి. ఈ సందర్భంగా తలెత్తే సాంకేతిక ఇబ్బందులను అధిగమించడం కోసం ప్రభుత్వం తగిన కార్యాచరణను రూపొందించుకున్న దాఖలాలు కూడా కనిపించడం లేదు. చివరకు టీఆర్ఎస్ శాసన సభ్యుడు, రాష్ట్ర గెజిటెడ్ ఉద్యోగుల సంఘం గౌరవాధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ సైతం సాంకేతిక సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నట్లు అంగీకరించారు.

కొత్త జోనల్ వ్యవస్థ తీసుకొచ్చి ప్రభుత్వం ఉద్యోగ భర్తీని మరింత జాప్యం చేసేందుకు కుట్ర పన్నుతున్నట్లు నిరుద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొత్త జిల్లాలకు ఇప్పటి వరకు కేంద్రం నుండి ఆమోదం లభించక పోవడం వల్లనే ఉపాధ్యాయుల నియామకాల భర్తీలో తీవ్ర జాప్యం జరుగుతున్నది. పొరుగున ఉన్న ఆంధ్ర ప్రదేశ్ ఇప్పటికే మూడు సార్లు డీఎస్సీ ప్రకటించి, ఈ సంవత్సరం మరోసారి ఉపాధ్యాయుల నియామకాలను చేపడుతుంటే తెలంగాణ ప్రభుత్వం గత నాలుగేళ్లలో ఒక్కసారి కూడా చేపట్టనే లేదు. ■

## జోనల్ వ్యవస్థపై చర్చించి నిర్ణయం తీసుకోవాలి



"జోనల్ వ్యవస్థలో మార్పులకు ప్రభావితమయ్యే వర్గాలను సంప్రదించకుండానే ఏకపక్షంగా నిర్ణయించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. తొందరపాటుతో తీసుకుంటున్న ఈ నిర్ణయం వల్ల దీర్ఘకాలికంగా రాష్ట్ర అభివృద్ధిలో సమతుల్యం లోపిస్తుంది. టీఆర్ఎస్ రాజకీయ అవసరాల కోసంజిల్లాల పునర్విభజన చేపట్టడంతో క్షేత్రస్థాయిలో పరిపాలన ఇంకా అస్తవ్యస్తంగానే ఉంది. జిల్లా కార్యాలయాల ఏర్పాటు పూర్తికాలేదు. రెవెన్యూ వ్యవస్థ అదుపు తప్పింది. ఇప్పటికైనా అన్ని రాజకీయ పార్టీలు, జోనల్ వ్యవస్థ ద్వారా ప్రభావితమయ్యే ఉద్యోగ సంఘాలు, నిరుద్యోగ, యువజన సంఘాలతో ప్రభుత్వం సమగ్రంగా చర్చించి నిర్ణయం తీసుకోవాలి."

**–డా॥ కె.లక్ష్మన్, బిజెపి తెలంగాణ అధ్యక్షుడు**

# తెలుగు రాష్ట్రాల్లో వారసత్వ రాజకీయాలు

• సుధా కస్తూరి

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లు వారసత్వ రాజకీయాల్లో మునిగితేలుతున్నాయని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి రాంమాధవ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రధాని మోదీ నాలుగేళ్ల పాలన పూర్తయిన సందర్భంగా హైదరాబాద్‌లో మే 26న ఏర్పాటు చేసిన మేధావుల సమావేశంలో రాంమాధవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ కాంగ్రెస్‌తో పాటు ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలపై విమర్శలు గుప్పించారు. హైదరాబాద్‌లో ఎక్కడ చూసినా తెలంగాణ ప్రభుత్వ హోర్డింగులపై ముఖ్యమంత్రికి అటూ ఇటూ కొత్త మొహాల ఫోటోలే భారీ సైజులో కనిపిస్తున్నాయని, ముప్పై, నలభై ఏళ్లుగా రాజకీయాల్లో ఉంటున్న ఆ పార్టీ మహామహుల ఫోటోలు చిన్నగా కనిపిస్తున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. ఏ రాజకీయాల నుంచి దేశాన్ని బయటకు తీసుకు రావాలని ప్రధాని నరేంద్ర మోదీ కష్టపడుతున్నారో, అవే తప్పుడు, అవినీతి, కుల, వంశపారంపర్య పాలనను తెలంగాణలో ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం జరుగుతోందని దుయ్యబట్టారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో తిష్టవేసిన అలాంటి శక్తులే ఫ్రంట్లుగా ఏకమై అభివృద్ధి కేంద్రంగా సాగుతున్న మోదీ విధానాలను అడ్డుకొనే ప్రయత్నం చేస్తున్నాయని దుయ్యబట్టారు. మోదీ నాలుగేళ్ల పారదర్శక, బాధ్యతాయుత, జవాబుదారీ, అవినీతి రహిత పాలనను ఢీకొట్టలేకే కొత్తగా ఫ్రంటులు, టెంటుల పేరిట అనైతిక పొత్తులు పెట్టుకుంటున్నారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ సంస్కృతికి అలవాటుపడ్డ కొన్ని పార్టీలు మోదీ అవలంబిస్తున్న కొత్త రాజకీయ సంస్కృతిలో ఇమడలేక పోతున్నాయని విమర్శించారు. వంశ పారంపర్య రాజకీయాలు, స్వార్థం కోసం సమాజాన్ని ముక్కలు, చెక్కలు చేయడమే కాంగ్రెస్ సంస్కృతని మండిపడ్డారు.

అవినీతిపరులు, కాంగ్రెస్ సంస్కృతికి అలవాటుపడ్డ నాయకులు కూటములు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.




దేశంలో బిజెపియేతర ప్రభుత్వాలు ప్రధాని మోదీ నూతన రాజకీయ సంస్కృతికి మైళ్ల దూరంలో ఉన్నాయని అన్నారు. మోదీని అవినీతి పంకిలంలోకి లాగే శక్తి ప్రపంచంలో పుట్టలేదని, పుట్టబోదని తేల్చిచెప్పారు. ఢిల్లీ నుంచి 96 కిలోమీటర్ల దూరం ఉన్న మీరట్‌కు నలభై నిమిషాలు మాత్రమే సమయం పట్టేలా మోదీ రహదారులను ఏర్పాటు చేస్తే హైదరాబాద్‌లోని బేగంపేట నుంచి ట్యాంక్‌బండ్‌కు రావడానికి తనకు నలభై నిమిషాలు పట్టిందని రాంమాధవ్ టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు. ఒవైసీ సోదరులతో కలిసి పని చేస్తున్న టీఆర్ఎస్ తమను మతతత్వ పార్టీగా నిందించడం అర్థరహితమని వ్యాఖ్యానించారు. అవినీతిపరులపై చర్యలు తీవ్రంకావడంతో విజయ్ మాల్యా, నీరవ్ మోదీ లాంటి వాళ్లు దేశం విడిచి పారిపోయి విదేశాల్లో దాక్కున్నారని పేర్కొన్నారు. అలా పారిపోలేని వాళ్లే రాంచీ జైల్లో ఉండిపోయారని లాలూప్రసాద్ యాదవ్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. దేశంలో 70 శాతం భూభాగం, 60 శాతం జనాభా ఉన్న రాష్ట్రాల్లో బిజెపి అధికారంలో కొనసాగుతోందన్నారు. 2012లో దేశవ్యాప్తంగా 160 మావోయిస్టు ప్రభావిత జిల్లాలు ఉన్నాయని, వాటి సంఖ్యను 20కి తగ్గించిన ఘనత తమ ప్రభుత్వానిదేనని చెప్పారు. కాంగ్రెస్ ముక్త భారత్ లాగే మావోయిజం లేని భారత్‌ను కూడా సాధ్యం చేస్తామని స్పష్టం చేస్తారు. క్షిపణులు ఎగుమతి చేసే స్థాయికి దేశం ఎదుగుతోందని చెప్పారు. ఎఫ్-16, ఎఫ్-18 యుద్ధ విమానాలను తయారు చేసేందుకు భారత్ సిద్ధమవుతోందన్నారు. ఉత్తర, దక్షిణ భారత్ అంటూ వ్యాఖ్యానాలు చేస్తున్న విభజన శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని రాంమాధవ్ హెచ్చరించారు. వేర్పాటువాద శక్తులను దూరం చేసేందుకే దక్షిణాదిన బిజెపి తన ప్రాబల్యాన్ని పెంచుకుంటోందని ప్రకటించారు. భాష, ప్రాంతం పేరిట దేశాన్ని విడదీయటం ఎంతవరకు సమంజసమని నిలదీశారు. మోదీ పాలనలో ఎలాంటి కుంభకోణాలు జరగలేదన్నారు.

ఏపీ, తెలంగాణ రాష్ట్రాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాంమాధవ్ స్పష్టం చేశారు. సీమాంధ్ర... స్కామాంధ్రగా మారనంత వరకే ఆ హామీ వర్తిస్తుందని అన్నారు. కేంద్రం ఏపీకి ఇచ్చిన హామీల్లో 85 శాతం ఇప్పటికే పూర్తి చేశామని చెప్పారు. తిరుపతి వెంకటేశ్వరస్వామికి సైతం కులాన్ని అంటగట్టారని, అవినీతి గర్భగుడిని తాకిందని ఎద్దేవా చేశారు. తమతో బంధం తెంచుకున్న ఏపీ సీఎం చంద్రబాబుపై రాంమాధవ్ ఆసక్తికర వ్యాఖ్యచేశారు. "పడవ నుంచి ఆయన (చంద్రబాబు) సముద్రంలో దూకారు. ఈదుతారో, మునుగుతారో, ఏదో ఒకటి ఆయనకు తప్పదు" అని వ్యాఖ్యానించారు.

ప్రపంచంలోనే నరేంద్రమోదీ మేటి ప్రధానిగా మన్ననలు పొందారని ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. ప్రధానిగా మోదీ తీసుకున్న నిర్ణయాలు, చేపట్టిన ప్రజారంజక



ప్రపంచాన్ని జయించాలంటే శక్తిమంతమైన ఆయుధం చదువొక్కటే. - నెల్సన్ మండేలా

కార్యక్రమాలు మోదీకి దేశవ్యాప్తంగానే కాక ప్రపంచవ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులను తెచ్చి పెట్టాయని తెలిపారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాల అమలుతో కోట్ల మంది నిరుపేదల జీవితాల్లో వెలుగు రేఖలు నింపిన ఘనత ప్రధాని మోదీకే దక్కుతుందని, మోదీ పరిపాలన తీరు, అమలు చేస్తున్న పథకాలతో దేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థకంటే మెరుగ్గా తయారవుతుందని అన్నారు.

కేంద్రంలో మోదీ అవినీతి రహిత పాలన, పారదర్శక పాలన, కుటుంబ రహిత పాలన అందిస్తుంటే.. రాష్ట్రంలో కేసీఆర్ మాత్రం నియంతృత్వ పాలనతో, కుటుంబ పాలన కొనసాగిస్తున్నారని దుయ్యబట్టారు. మోదీ చేస్తున్న అభివృద్ధి, తీసుకుంటున్న నిర్ణయాలు చూసి ఓర్వలేకనే.. ఎక్కడ తమకు రాజకీయ భవిష్యత్ ఉండదోనన్న భయంతోనే నిన్నమొన్నటి వరకు దుమ్మెత్తిపోసుకున్న పార్టీలు ఇవాళ కొత్తగా ఫ్రంట్ అంటూ ఏకమయ్యాయని ఎద్దేవా చేశారు. మోదీ దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళుతుంటే.. కొందరు సిద్ధాంతాలు పక్కనపెట్టి ప్రధానికి వ్యతిరేకంగా గ్రూపులు కడుతూ... రాజకీయాలు చేయడం విడ్డూరంగా ఉందని విమర్శించారు.

రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం తీరు, కేంద్రంలో మోదీ అవినీతి రహిత పరిపాలనపై ప్రజలు, మేధావులు, విద్యావేత్తలు ఆలోచించాలని డాక్టర్ లక్ష్మన్ కోరారు. తెలంగాణలో ఇక ముందున్నవన్నీ బిజెపి రోజులేనని, 2019 ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో బిజెపి శాసనసభ పక్షనేత జి.కిషన్‌రెడ్డి, శాసనమండలి పక్షనేత ఎన్.రామచందర్‌రావు, ఎమ్మెల్యేలు చింతల రాంచంద్రారెడ్డి, ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే బద్దం బాల్‌రెడ్డి, కాకతీయ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ వైకుంఠం, మాజీ డీజీపీ దినేశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


**–జనసందేశ్ ప్రతినిధి**

# ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు



ఉప్పల్‌లో


మహబూబ్‌నగర్ జిల్లాలో


మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో


అల్వాల్‌లో



Technology is your identity
to be a global citizen!

Estd : 2004 Counselling Code : **VBIT**

**VIGNANA BHARATHI**
Institute of Technology™

(Approved by AICTE and permanently affiliated to J.N.T.U.H.)

(V) Aushapur, (M) Ghatkesar, R.R.Dist - 501 301. Ph : 08415-200419
E-mail : principal@vbithyd.ac.in Website : www.vbithyd.ac.in

Accredited by
NBA NATIONAL BOARD of ACCREDITATION
NAAC NATIONAL ASSESSMENT AND ACCREDITATION COUNCIL

Good jobs go to the fittest. Keeping in line with this, the highly qualified, well-trained and vastly experienced faculty supplements the prescribed curriculum with various value-added job oriented courses. VBIT has an MOU with SAP for providing training in the cutting-edge technologies.

## Teaching, Research or Placements... Quality is the Hallmark of VBIT.

### B.Tech
- ECE
- CSE
- EEE
- MECH
- Civil
- IT

### M.Tech
- Communication Systems
- Computer Science & Engineering
- Electrical Power Systems
- Power Electronics & Electrical Drives
- Embedded Systems
- CAD / CAM

- MBA

**Contact for Admissions :**
**Ph: 99123 62220, 99893 53766**

### OUR SPECIAL FEATURES:
- Sprawling Campus
- Excellent Infrastructure
- State-of-the-art Library
- Faculty Members with Good Research Experience
- Student-Centric Functional Units
- Value-Added Training Programmes (GRE, TOEFL, GATE etc.)
- Toppers in Sports (University and National Level)
- JNTUH Recognised Ph.D. Center with Full-Time JRF Scholars
- Several Completed and Ongoing Projects Funded by ISRO, DST & CAWSES
- Internationally Reputed IEEE Student Branch
- Remarkable Pass Percentage among the JNTUH Affiliated Colleges
- Excellent Placement Record
- Huge Fleet of Transportation Covering every Nook & Corner of the Twin Cities

**Placement Partners**
HCL TALENTCARE, IIFL, MOLD-TEK Technologies Limited, SYNTEL, SUTHERLAND GLOBAL SERVICES, ANU, SONATA, Infosys, Mphasis, ORACLE, GE, morningbreeze, SILICON Business Solutions, subex, Capgemini, Cognizant, IBM, Dark Horse, Mindtree, GENPACT, SureIT, FORTUNE GROUP, S&P CAPITAL IQ






అనుభవాలతో పండిన ముఖబింబం పవిత్రమైన స్థలంలోని ప్రమిదలా వెలుగుతుంది. – బైరన్